ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
29-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 118, పేజీలు : 10+4 వెల : 6.50

కేంద్రమంత్రి షెకావత్‌తో సిఎం జగన్ భేటీ


టిడిపికి పూర్వ వైభవం ఖాయం: బాలకృష్ణ

2లో


ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో నాగలిపట్టిన చంద్రబాబు, సభకు హాజరైన అశేష అభిమానులు

## వచ్చే పాతికేళ్లు అమృతకాలం
## పార్లమెంటు చరిత్రలో
# నవశకం

● కొత్త ప్రజాసామ్య సౌధం జాతికి అంకితం ● రాజదండాన్ని స్పీకర్ ఆసనంవద్ద ప్రతిష్ఠించిన ప్రధాని మోడీ ● కొత్త పార్లమెంటు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ భారతావనికి దోహదం: పిఎం


కొత్త పార్లమెంటులోకి రాజదండాన్ని తీసుకొస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటుభవనం నవీనభారతావని ఆకాంక్షలకు అనుగునంగా పూర్తిచేసుకుందని, ప్రతి భారతీయుడు ఈభవనం ప్రారంభోత్సవంతో గర్వంగా భావిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధానిమోడీ ఆదివారం కొత్త పార్ల మెంటు భవనం ప్రారంభించిన రాజదండాన్ని లోక్‌సభ స్పీకర్ ఆసనం పక్కనే ప్రతిష్టింప చేసారు. అనంతరం కొత్తపార్లమెంటు భవనంలో హాజరయిన ప్రముఖులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కొత్తపార్లమెంటుభవనం ముందు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ప్రారంభించి అధికారికంగా భవనాన్ని ప్రారంబించినట్లుప్రకటించారు. భారత్ ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాకుండాప్రజాస్వామ్యానికి తల్లివంటిదని ఆయన అన్నారు. కొత్త భవనం ఆత్మనిర్భర్‌భారత్‌కు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కొత్తభవనంలో తీసుకున్న నిర్ణయాలు ఇపుడు భవిష్యత్ భారతావని అభివృద్ధికి దోహదంచేస్తాయన్నారు. భారత్ అభివృద్ధి ఇకపై ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. నెమలితరహాలో రూపొందించిన పార్లమెంటు లోక్‌సభ హాలులో హాజరయిన ప్రముఖులనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో దేశం కొన్ని అడ్డంకులు ఎదుర్కొందని, ఈరోజువాటన్నింటినీ అధిగమించి ముందుకు పోతున్నామన్నారు. దేశంలోని 140 కోట్ల ఆకాంక్షలకు ప్రతీకగా కొత్త పార్లమెంటు ≫7




కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం
రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు ప్రభంజనం
భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టో: చంద్రబాబు
ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

## రాజకీయ రౌడీలు
# ఖబడ్దార్

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** రాజకీయ రౌడీలు ఖబడ్దార్...మీ ఆటలు సాగవు... కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది అంటూ తెలుగుదేశం పార్టీ మహా నాడు పండుగ, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమర శంఖం పూరించారు. తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్టీఆర్ తనయుడు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా సుమారు 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత ఉన్నా లెక్కచేయకుండా సాయంత్రం హోరుగాలి వర్షంలో సైతం పట్టి ంచుకో కుండా తెలుగుజాతి గర్వపడే విధంగా యుగ పురుషుని శత జయంతి ≫2

## రాష్ట్ర విభజన సమస్యలను
# వెంటనే పరిష్కరించండి

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ
రూ. 10 వేల కోట్లపైగా నిధుల విడుదలపై ధన్యవాదాలు తెలిపిన సిఎం


ఆదివారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ దృశ్యం

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన సమస్యలను తక్షణం పరిష్కరించాలని, కేంద్రం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లుకుపైగా రెవెన్యూలోటు నిధులను విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి తిరిగి బయలుదేరడానికి ముందు ఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రం తరుపున సత్కరించారు.జ్ఞాపికను అందించారు. అమిత్‌షాతో భేటీ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సిఎం జగన్ కీలకంగా ప్రస్తావించారు. సౌత్‌జోనల్ కమిటీ సమావేశంలో భాగంగా ప్రస్తావించిన విభజన ≫2


ఈ ఉదయం నింగికి దూసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

## జిఎస్ఎల్‌వి ఎఫ్12 ప్రయోగం నేడే
### విజయవంతంగా కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్‌వి రాకెట్‌ను గురితప్పకుండా ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఉదయం 10.42 గంటలకు జిఎస్ఎల్‌వి ఎఫ్12 పేరుతో నిర్మితమైన రాకెట్‌ను శాస్త్రవేత్తలు ప్రయోగించనున్నారు. ≫6


ఆదివారం కొత్త పార్లమెంటు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్. చిత్రంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు

# కొత్త పార్లమెంటులో జగన్
## ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం

**విజయవాడ,మే28, ప్రభాతవార్త ప్రతినిధి:**భారత దేశ చరిత్రలో నూతన పార్లమెంటు భవన నిర్మాణం సువర్ణాక్షర లిఖితమవుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ఈ అద్భుత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో సంతోష దాయకమన్నారు. నూతనంగా నిర్మించిన పార్ల మెంటు భవనాన్ని ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించి,జాతికి అంకిత మిచ్చారు. ఎంపీలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల కలిసి ఆయన నూతన పార్లమెంటు భవనానికి చేరుకున్నారు.వివిధ మతాల పెద్దలు సిఎం జగన్‌ను ఈ సందర్భంలో కలుసుకుని ఆశ్శీస్సులు అందించారు. పార్లమెంటు భవనం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆహ్వానితులకు కేటాయించిన సీట్లో కూర్చు న్నారు. ప్రధాని పార్లమెంటు భవనాన్ని ప్రారంభించి,జాతికి అంకితమిస్తూ ప్రసంగిస్తున్న సందర్భం ఉద్విగ్నతకు గురిచేసిందని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ భవన ప్రారంభానికి ముందు సీఎం జగన్ నూతన పార్లమెంటు భవన నిర్మాణాన్ని రికార్డు కాలంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ అభినందనలు తెలిపారు.పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్య దేవాలయం, అది మన దేశం యొక్క ఆత్మను ప్రతి బింబిస్తుందన్నారు.

నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తితో ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి విచ్చేసినట్లు ప్రకటించారు.మన దేశీయ పరిజ్ఞానంతో 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నూతపపార్లమెంటు నిర్మాణం ≫7

## పెట్రోలు ట్యాంకులో పడి
# ముగ్గురు మృతి
### రిస్క్ టీమ్ ప్రయత్నించినా దక్కని ఫలితం

**రాయచోటి, మే 28ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం జాతీయ రహదారిలో ఉన్న బషీర్ ఖాన్ పెట్రోల్ పంపులో పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు పడి మృతి చెందారు. హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేయడానికి కడప నుంచి ముగ్గురిని ఇక్కడికి పంపడం జరిగింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి కిందికి దిగి క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంక్‌లో పడిపోవడం జరిగింది. అనంతరం అతన్ని కాపాడే క్రమంలో మిగతా ఇద్దరు పడిపోయారు. అగ్నిమాపక దళం, పోలీసులు శ్రమించి ఒకరిని పైకి లాటి హుటాహుటిన ఆస్పత్రికి పంపడం జరిగింది.అతను కూడా ఆస ్పత్రిలో చికిత్స పందుతూ మృతి చెందడం జరిగింది. రెస్క్యూ టీమ్, పోలీసులు శ్రమించి మిగతా ఇద్దరిని బయటకు తీసినా వారు కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై బషీర్ ఖాన్ పెట్రోల్ బంక్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## రామవరం వద్ద రోడ్డు ప్రమాదం
### ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

**విజయనగరం, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని కరకవలస పప్పుల మిల్లు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకవరపు గ్రీష్మ (10), దుర్గాసి నాగరాజు (45), లోకవరపు సత్యారావు (40) మృతి చెందిన సంఘటన చోటుచేసు ≫2

# కృష్ణపై మూడు ఆనకట్టలు
### నది నీరు సముద్రంలో కలిసిపోకుండా ఒడిసి పట్టేందుకే ఈ చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,మే28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఆ దిశలో కార్యచరణను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దిశలో నిర్దిష్ట వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రతిపాదిత సాగునీటి పథకాలన్నింటిని సకాలంలోపూర్తిచేయాలని ఆదేశించారు. ఉత్తరాంధ్ర,రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలంచేసేదిశలో సాగునీటి పథకాలను ప్రకటించామన్నారు.సాగునీటి పథకాలు సత్వరం నిర్మాణం పూర్తి చేసుకునే దిశలో చర్యలుండాలన్నారు. సాగు నీటి ప్రయోజనాలను అనుసరించి కొత్త చేపట్టిన ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకోవాలన్నారు. కృష్ణా నదిపై 1,323 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 12 కి.మీ.ల దిగువన 2.70 టిఎంసిల సామర్థ్యంతో బ్యారేజీని నిర్మించనున్నామన్నారు. బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన సర్వే, ఇన్వెస్టిగేషన్ పనులు, భూసేకరణ కోసం రూ.102.17 కోట్లను ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది.

సముద్రంలో కలుస్తున్న కృష్ణా వరద జలాలను ఒడిసి పట్టేందుకు ప్రకాశం బ్యారేజి ఎగువన.. పులిచింతలకు దిగువన పది టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రూపొందించాలని జలవనరుల శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ప్రకాశం బ్యారేజికి దిగువన చోడవరం - రామచంద్రాపురం మధ్య రూ.1,215 కోట్లతో, బండి కొల్లంక - రావి అనంత వరం మధ్య రూ.1,350 కోట్లతో బ్యారేజీల నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కృష్ణా నదిపై 1,373 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 62 కి.మీ దిగువన 3.25 టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించనున్నారు. సర్వే, ఇన్వెస్టిగేషన్ తదితర పనులు, భూసేకరణ కోసం రూ.102.20 కోట్లను ఇప్పటికే సర్కార్ మంజూరు చేసింది. కృష్ణానదిపై మూడు బ్యారేజీల నిర్మాణం అంతర్గత జలరవాణా, ఉపరితల రవాణాలకు ఊతం ఇస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి ఎగువన, ≫6




ఆదివారం మహానాడు సభలో మేనిఫెస్టో అంశాలు విడుదల చేస్తున్న చంద్రబాబు. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్ తదితరులు

# రాజకీయ రౌడీలు ఖబడ్దార్

≫ వేడుకలకు లక్షలాదిగా తరలి రావడం రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు, యుగపురుషుడు శత జయంతి వేడుకల ప్రభంజనమని చంద్రబాబు అన్నారు. నాడు క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని చెప్పుకునే వారని, నేడు ఎన్టీఆర్ పుట్టక ముందు.. ఎన్టీఆర్ పుట్టిన తర్వాత అని చెప్పుకునే విధంగా సినీ జీవితంలో ఆయన చేసిన నటన వేషాలు ఎవరికీ సాధ్యం కాకుండా ఉన్నాయని, అదేవిధంగా తక్కువ కాలంలో రాజకీయంలో చరిత్ర సృష్టించారని నేడు గల్లి నుండి ప్రపంచ దేశాలలో సుమారు వందకు పైగా దేశాలలో ఆయన శత జయంతి వేడుకలు నిర్వహించారంటే ఏ విధంగా గుర్తింపు తెచ్చుకున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, యువతకు సముచిత స్థానం కల్పిస్తూ పాలన చేయడం జరుగుతుందన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆర్థికంగా, రాజకీయంగా మానసికంగా ఇబ్బంది పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీని దెబ్బ తీద్దామనుకున్న వాళ్ల కాలగర్భంలో కలిసి పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాజకీయ రౌడీలు ఖబడ్దార్ మీరు నాలుగేళ్లలో దోచుకున్న దాచుకున్న సొమ్మును తప్పనిసరిగా కట్టిస్తాను.. మీరు ఎక్కడ దాక్కున్నా ఊరుకునేది సహించేది లేదు అంటూ చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని పరోక్షంగా హెచ్చరించారు. ఎంతో పండుగ వాతావరణంలో మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు పండుగ నిర్వహించుకుంటూ ఉంటే అడ్డంకులు తగులుకుంటూ ఇబ్బందులు పెడతారా ఇటువంటి తప్పుడు రాజకీయాలు పనికిమాలిన రాజకీయాలు చూస్తూ ఊరుకునేది లేదంటూ సైకిల్ స్పీడుతో తొక్కించుకుపోతాం అంటూ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరిని ఆదుకునేది కాపాడేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ముద్దులకు డబ్బులకు మరోసారి మోసపోయి తప్పు చేయవద్దు అంటూ చంద్రబాబు సూచించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళలకు ఆడబిడ్డ నిధి 18 నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆడబిడ్డ అకౌంట్లో 1500 రూపాయలు చెల్లిస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి పిల్లవాడికి ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నా స్థానిక సంస్థలలో పోటీచేసే అర్హత కల్పిస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఆడపిల్లలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. యువగళం పేరుతో యువతకు ఐదేళ్లలో 25లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం రాని పక్షంలో ప్రతినెల రూ.3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బతికే విధంగా చేస్తామని అన్నదాతకు ఏడాదికి రూ.20వేల రూపాయలు అందజేస్తామన్నారు. ఇంటింటికి మంచి నీరు పథకం పేరుతో కుళాయి కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. పూర్..రిచ్.. పథకం ద్వారా పేదవారిని ధనికులు చేయడమే సంకల్పంతో పని చేస్తామన్నారు.

2029కి రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలోనే అగ్రగామిగా చేయాలనుకునే సంకల్పంతో నాడు పాలన చేస్తుంటే మీరు ముద్దులకు మోసపోయి ఒక్కసారి అంటూ అవకాశం కల్పించి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా చేశారన్నారు. నమ్మకంతో సమర్థమైన పాలన అందిస్తామని.. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని రూపకల్పన చేసి ఆర్థిక అసమానతలను తొలగిస్తామని.. కురుక్షేత్ర యుద్ధం మొదలైందంటూ చంద్రబాబు సమర శంఖం పూరించారు. దీంతో సభా ప్రాంగణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లేచి నిలుచుని కరతాళ ధ్వనులతో బాణా సంచాల మధ్య తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY / ROSA DEAR SILVER SUNDAY — DrawDate on:28/05/23

| DAY - SINGAM SERIES Dr No:188 | DAY - KUIL SERIES Dr No:188 | DAY - ROSA SERIES Dr No:188 | DAY - DEAR SERIES Dr No:188 |
|---|---|---|---|
| 1st Prize Rs.100000/- 561362 | 1st Prize Rs.100000/- 489248 | 1st Prize Rs.100000/- 998183 | 1st Prize Rs.100000/- 639627 |
| 2nd Prize Rs.7000/- 31081 | 2nd Prize Rs.7000/- 80631 | 2nd Prize Rs.7000/- 89906 | 2nd Prize Rs.7000/- 93979 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02632 23176 25141 28936 34522 | 09398 19852 21607 55415 59759 | 09463 24409 41150 44307 46541 | 05108 30425 31229 36814 37999 |
| 52319 61635 80629 86389 93449 | 60098 65544 76430 78222 97281 | 50913 58116 58517 60674 74755 | 46009 68787 83846 88182 98720 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0118 0617 0784 1874 3548 5181 5440 | 0057 0379 1824 1902 2893 5591 6806 | 0038 0434 2878 3646 4851 7441 8231 | 3612 4446 5134 5524 5905 6115 7775 |
| 6355 8354 8870 | 7583 7596 9499 | 8387 9059 9814 | 8483 9080 9594 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0028 1458 1572 2919 2944 2984 4600 | 0346 1347 1970 2506 6881 6944 7423 | 0874 0930 1804 2952 5135 5529 5597 | 0074 0819 1300 2948 4518 8735 9096 |
| 6785 7612 9257 | 7911 8856 9342 | 6039 6656 9534 | 9368 9426 9936 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0315 1576 2551 3748 4917 7239 8857 | 0014 1606 3431 4765 6302 7602 8698 | 0125 1631 2695 4547 6275 7967 9160 | 0066 1825 2753 4106 5987 7554 9115 |
| 0424 1580 2578 3910 4951 7357 8886 | 0055 1756 3487 4839 6463 7615 8749 | 0140 1639 3053 4806 6300 8174 9181 | 0231 1886 2772 4322 6025 7853 9222 |
| 0493 1732 2741 3965 5033 7488 8937 | 0251 1781 3495 4877 6578 7620 8894 | 0307 1707 3363 4952 6351 8259 9185 | 0241 1962 2815 4355 6038 8006 9223 |
| 0524 1757 2841 4034 5454 7626 8995 | 0264 1836 3592 5073 6679 7630 9079 | 0444 1782 3416 5081 6424 8437 9348 | 0471 1998 2879 4783 6148 8091 9333 |
| 0577 1768 2893 4070 5537 7959 9052 | 0439 2160 3709 5084 6704 7793 9133 | 0600 1794 3444 5131 6436 8478 9391 | 0522 1999 2981 4961 6268 8113 9442 |
| 0584 1845 2929 4206 5763 8055 9055 | 0444 2376 3721 5132 6865 8014 9177 | 0862 1940 3469 5153 6524 8557 9443 | 0595 2059 3031 4980 6380 8199 9514 |
| 0655 1883 3007 4340 5935 8195 9363 | 0669 2422 4049 5376 7005 8088 9244 | 0872 1950 3560 5198 6653 8574 9460 | 0924 2067 3079 5002 6907 8452 9536 |
| 0812 1921 3271 4351 5990 8421 9375 | 0702 2598 4097 5479 7016 8097 9539 | 1060 2036 3583 5242 6765 8631 9613 | 1108 2097 3086 5074 6993 8456 9565 |
| 0994 2052 3293 4368 6021 8439 9829 | 0756 2617 4238 5690 7123 8137 9775 | 1119 2153 3848 5461 6826 8771 9712 | 1260 2156 3221 5137 7052 8517 9797 |
| 1015 2064 3319 4436 6196 8443 9960 | 0913 2722 4262 5699 7205 8149 9876 | 1137 2256 3854 5558 6857 8789 9796 | 1331 2364 3404 5172 7083 8613 9941 |
| 1044 2159 3431 4446 6334 8497 | 0939 2732 4278 5812 7262 8192 | 1214 2286 3901 5665 6872 8826 | 1333 2443 3424 5268 7120 8667 |
| 1229 2190 3448 4500 6476 8578 | 1164 3254 4291 5934 7360 8237 | 1351 2335 3905 5707 7147 8898 | 1554 2467 3539 5432 7164 8793 |
| 1288 2368 3497 4549 7009 8720 | 1289 3307 4328 6083 7462 8567 | 1395 2581 3968 5840 7185 8923 | 1646 2483 3680 5466 7333 8806 |
| 1328 2432 3505 4574 7075 8765 | 1440 3378 4606 6126 7549 8659 | 1480 2611 4202 5968 7280 9040 | 1712 2564 3714 5479 7464 8825 |
| 1516 2460 3533 4621 7235 8787 | 1498 3418 4693 6147 7553 8682 | 1615 2636 4523 5986 7701 9042 | 1737 2748 3905 5543 7544 8958 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY / NALLANERAM MANI EFFORT SUNDAY — DrawDate on:28/05/23

| DAY - THANGAM SERIES Dr No:188 | DAY - VAIRAM SERIES Dr No:47 | DAY - NALLANERAM SERIES Dr No:188 | DAY - MANI SERIES Dr No:47 |
|---|---|---|---|
| 1st Prize Rs.100000/- 233954 | 1st Prize Rs.50000/- 512489 | 1st Prize Rs.50000/- 717547 | 1st Prize Rs.50000/- 943723 |
| 2nd Prize Rs.7000/- 12303 | 2nd Prize Rs.7000/- 03255 | 2nd Prize Rs.7000/- 81895 | 2nd Prize Rs.7000/- 59682 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03349 16684 21110 22623 24841 | 11229 15392 17283 31430 35544 | 05007 10501 13815 22864 51411 | 24566 28301 33604 39366 40870 |
| 61195 66437 69245 69458 95398 | 36275 44900 70710 87530 97765 | 53378 64488 66968 78516 85468 | 47569 52694 67730 67883 93255 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1135 3901 4350 4594 5456 6403 6652 | 0490 0656 0942 2944 4124 5990 8240 | 0437 0997 1914 4524 5127 5217 5687 | 0387 1350 1374 2810 2916 4549 4727 |
| 9234 9803 9897 | 8989 9488 9752 | 7023 7893 8979 | 5377 6565 7206 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0220 0902 3634 4222 4494 6268 6714 | 0020 1182 1546 1910 2806 8060 8476 | 0312 1762 2666 4367 4474 4595 4739 | 0090 0436 2579 3334 3409 3537 4642 |
| 7115 8425 9618 | 9509 9619 9872 | 7674 8758 9983 | 5732 7414 7537 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1420 2877 4593 6433 7852 8835 | 0117 1794 3923 5531 6623 7776 9310 | 0003 1775 3511 5050 6672 8065 9190 | 0188 1885 2971 4544 6315 7571 8908 |
| 0062 1436 2939 4730 6439 7882 9001 | 0209 2007 3945 5702 6648 8065 9576 | 0282 2029 3516 5149 6777 8149 9298 | 0373 1920 3034 4579 6360 7579 8919 |
| 0070 1642 3011 4762 6658 7996 9148 | 0212 2106 3954 5765 6668 8098 9625 | 0564 2176 3620 5165 7081 8182 9422 | 0388 1987 3049 4745 6568 7628 9161 |
| 0094 1684 3264 4914 6845 8020 9167 | 0476 2329 3989 5856 6850 8211 9665 | 0689 2257 3912 5581 7094 8259 9430 | 0491 2061 3143 4897 6575 7646 9170 |
| 0132 1819 3432 5135 6920 8062 9370 | 0765 2454 4098 5970 6931 8285 9712 | 0809 2365 3934 5664 7110 8469 9535 | 0665 2102 3224 4900 6586 7678 9217 |
| 0806 1822 3546 5380 6966 8121 9390 | 0831 2699 4222 6003 6969 8308 9726 | 1024 2404 4182 5724 7160 8487 9538 | 0804 2178 3240 4902 6602 7704 9504 |
| 0868 1918 3597 5469 7137 8213 9542 | 0849 2739 4257 6011 6977 8417 9784 | 1177 2538 4211 5860 7321 8524 9564 | 1119 2208 3306 4923 6619 7940 9518 |
| 0869 2004 3700 5541 7166 8219 9609 | 1151 2753 4466 6039 7247 8468 9809 | 1216 2604 4385 5949 7338 8535 9636 | 1213 2297 3624 5013 6698 8009 9532 |
| 0897 2069 3831 5762 7290 8351 9694 | 1197 2763 4628 6161 7250 8578 9879 | 1368 2736 4429 6260 7401 8645 9853 | 1229 2323 3732 5187 6849 8400 9562 |
| 1027 2092 3878 6078 7314 8368 9938 | 1205 3025 4754 6277 7270 8673 9903 | 1415 2771 4479 6420 7600 8748 9989 | 1247 2470 3784 5194 6865 8496 9736 |
| 1079 2169 3955 6080 7462 8414 | 1275 3107 4781 6278 7469 8896 | 1481 2810 4533 6434 7664 8801 | 1356 2548 3982 5437 7062 8498 |
| 1121 2355 4060 6169 7476 8442 | 1410 3134 4930 6357 7513 8943 | 1496 2950 4586 6614 7848 8827 | 1589 2682 4143 5569 7136 8504 |
| 1321 2363 4359 6217 7630 8468 | 1499 3438 5026 6429 7540 9089 | 1506 3164 4740 6621 7897 8844 | 1639 2775 4144 5616 7194 8775 |
| 1347 2632 4475 6240 7637 8650 | 1643 3694 5293 6480 7561 9093 | 1588 3240 4931 6660 7981 8861 | 1654 2931 4514 5914 7390 8799 |
| 1409 2833 4553 6281 7657 8780 | 1747 3886 5363 6486 7643 9161 | 1615 3351 4987 6662 7993 9128 | 1663 2948 4528 6040 7505 8809 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY / SWARNALAXMI LION RUBY SUNDAY — DrawDate on:28/05/23

| DAY - KUMARAN SERIES Dr No:188 | DAY - VISHNU SERIES Dr No:188 | SWARNALAXMI SERIES Dr No:188 | DAY - LION SERIES Dr No:47 |
|---|---|---|---|
| 1st Prize Rs.50000/- 553370 | 1st Prize Rs.50000/- 138681 | 1st Prize Rs.50000/- 672128 | 1st Prize Rs.50000/- 214854 |
| 2nd Prize Rs.7000/- 38902 | 2nd Prize Rs.7000/- 52321 | 2nd Prize Rs.7000/- 83436 | 2nd Prize Rs.7000/- 47353 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09042 26158 26799 34771 38017 | 11859 12937 22514 23401 36022 | 15226 26105 26644 37378 48965 | 14478 25745 36497 47934 58110 |
| 45500 48554 68201 83513 97867 | 49740 84903 88293 94251 99035 | 59430 61424 72841 83721 94393 | 58682 69612 71872 82418 93401 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0852 1245 4047 5127 5331 5379 5768 | 3197 4319 4343 5528 5616 6238 6786 | 2798 3638 3955 6424 7248 7758 7948 | 0318 1289 1549 2697 3033 4701 7183 |
| 6782 7958 9715 | 7099 8921 9711 | 8087 9144 9914 | 7507 7843 8548 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0407 0835 2315 3162 3441 3974 5901 | 0501 2807 3214 4008 4712 5091 5248 | 0694 0819 0847 1878 5982 6185 6320 | 0526 2843 4290 5136 5480 5822 5905 |
| 8180 8776 9135 | 5546 8503 8924 | 6698 7706 8371 | 6350 9252 9379 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1705 3308 4720 5771 7192 8980 | 0045 1393 3131 5003 5920 7438 9222 | 0018 1125 3036 4271 5379 6585 8694 | 0085 2137 3532 5139 6001 7811 9161 |
| 0178 1708 3320 4948 5866 7260 9102 | 0080 1443 3170 5066 5932 7489 9390 | 0162 1396 3253 4272 5438 6956 8836 | 0258 2146 3656 5150 6078 7911 9351 |
| 0290 1761 3410 5073 5884 7294 9150 | 0347 1452 3266 5086 5981 7563 9447 | 0243 1582 3524 4516 5446 6974 8969 | 0739 2305 3810 5162 6492 8010 9373 |
| 0403 1816 3424 5084 6022 7319 9195 | 0400 1477 3364 5253 6115 7571 9533 | 0295 2129 3584 4527 5647 6994 9042 | 0741 2376 3872 5164 6578 8099 9382 |
| 0520 2171 3496 5102 6128 7388 9262 | 0497 1669 3438 5356 6265 7685 9630 | 0312 2187 3614 4812 5783 7052 9213 | 0853 2679 4086 5237 6695 8124 9465 |
| 0541 2231 3673 5230 6233 7424 9294 | 0770 2316 3453 5406 6291 7690 9650 | 0402 2194 3631 4833 5999 7066 9512 | 0912 2769 4227 5240 6856 8366 9798 |
| 0759 2286 3701 5318 6290 7456 9408 | 0854 2399 3748 5541 6448 7826 9695 | 0483 2246 3775 4841 6011 7194 9631 | 1195 2841 4229 5314 7073 8382 9802 |
| 0761 2411 3769 5319 6296 7534 9433 | 0903 2424 4110 5544 6851 8136 9765 | 0497 2310 3853 4852 6178 7249 9652 | 1283 2933 4234 5461 7086 8407 9807 |
| 0782 2463 3853 5342 6404 7726 9465 | 0922 2549 4140 5558 6894 8186 9773 | 0576 2429 3890 5129 6260 7694 9732 | 1339 3012 4473 5482 7092 8511 9890 |
| 0851 2472 3916 5449 6435 7814 9709 | 0966 2603 4324 5631 7093 8387 9931 | 0657 2492 3911 5130 6284 7792 9781 | 1473 3036 4477 5572 7185 8653 9961 |
| 0875 2501 3938 5534 6446 7950 | 1028 2633 4447 5639 7187 8478 | 0722 2688 3931 5158 6418 7993 | 1649 3074 4616 5717 7535 8732 |
| 0978 2881 4018 5604 6662 8569 | 1125 2849 4451 5641 7258 8758 | 0751 2761 4084 5212 6426 8042 | 1760 3216 4849 5730 7581 8752 |
| 1151 2912 4071 5632 7086 8654 | 1279 2872 4701 5677 7322 8765 | 0776 2896 4131 5287 6427 8140 | 1857 3303 4885 5765 7621 9003 |
| 1193 3149 4345 5741 7095 8660 | 1305 3025 4777 5838 7323 8774 | 0843 2941 4179 5338 6465 8414 | 1952 3433 4985 5808 7773 9034 |
| 1257 3230 4366 5770 7105 8700 | 1367 3094 4781 5918 7404 9098 | 1038 3006 4205 5345 6472 8563 | 2087 3444 5039 5892 7783 9112 |

# సైకో పాలనను సాగనంపుదాం

## కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరినీ వదిలేది లేదు: మహానాడు సభలో నారా లోకేష్



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** గడిచిన నాలుగేళ్లుగా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న రాష్ట్రంలో సైకో పాలనను సాగనంపుదామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. చంద్రన్న అభివృద్ధి, సంక్షేమం చేస్తే.. జగన్ అవినీతి చేస్తున్నాడని, చంద్రన్న నిలబెడితే జగన్ పగలగొడుతున్నాడని, చంద్రన్న హీరో అయితే జగన్ జీరో అని లోకేష్ పేర్కొన్నారు. ప్రతి పక్షంలోఉండగా పార్టీ జెండా పట్టుకుని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పనిచేస్తున్న పసుపు సైన్యం కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటానని లోకేష్ ప్రకటించారు.కార్యకర్తలను వేధింపులకు గురిచేసిన వాళ్ళు అమెరికా నుంచి అమలాపురంలో ఎక్కడ ఉన్నా సరే, వదిలేది లేదని ఆయన అన్నారు. తన పాదయాత్రను అడ్డు కోవడానికి రాజారెడ్డి రాజ్యాంగం ద్వారా జీఓ తెచ్చారని ఆయన విమర్శించారు. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అని చెప్పానని, ఎవరూ అడ్డుకోలేక పోయారని లోకేష్ గుర్తు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు. "ప్లూటు జింక ముందు ఊదు... సింహం ముందు కాదు... ఎన్ని అడ్డంకులు కల్పించినా తగ్గేదేలా" యాత్ర సాగిస్తున్నానని లోకేష్ అన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు కష్టాలు, కన్నీళ్లు తెలుసుకుంటున్నానని అన్నారు. జగన్ పాలనలో అన్ని ధరలు పెంచేసి, చెత్తమీద కూడా పన్ను వేశారని ఆయన పేర్కొంటూ రేపొద్దున మనం పీల్చే గాలిమీద కూడా పన్ను వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. పేదలను దోచుకుంటున్న జగన్ సైకో ..ఈ సైకో పాలన పోయి, 2024లో చంద్రన్న పాలన వసు_ందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ కుంది. గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం విజయ నగరం నుంచి గంట్యాడ వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొనడటంతో గ్రీష్మ, దుర్గాసి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు అందించిన సమాచారం మేరకు 108 వాహనంలో లోకవరపు సత్యారావు, సూరమ్మలను చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో విశాఖ కెజి హెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లోకవరపు సత్యరావు మృతి చెందాడు. కేసు నమోదుచేసి పంచనామా అనం తరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వసాది గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ముగ్గురు మృతి

≫ **ప్రాణాన్ని లెక్కచేయకుండా మృతదేహాలను బయటకు తీసిన మీసాల ఆనంద్ :**

పెట్రోల్ ట్యాంక్‌లో మరణించిన మృతదేహాలను సంబేపల్లి మండల దుద్యాల గ్రామం కొండ కింద హరిజనవాడకు చెందిన మీసాల ఆనంద్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పెట్రోల్ ట్యాంకర్‌లోకి దిగి శవాలను బయటికి తెచ్చారు. లోపలికి వెళ్లిన ఆనంద్ ఊపిరాడినప్పుడు బయటకు వచ్చి ఆక్సిజన్ పెట్టుకొని మళ్లీ ట్యాంకర్లోకిదిగి సాహస వీరుడుగా ప్రజల మన్ననలు పొందారు.

# టిడిపికి పూర్వవైభవం ఖాయం

## మహానాడు సభలో బాలకృష్ణ



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** అన్ని వర్గాల ప్రజలను అవస్థలపాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు ఎన్టీ ఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహానుభావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. మళ్లీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించుకుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాలకృష్ణ చెబుతూ అందుకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్రమంత్రి షేకావత్‌తో సిఎం జగన్ భేటీ



కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయింపు అంశంపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ షేకావత్‌తో ఏపీ సీఎం జగన్ బేటీ అయ్యారు.గత మూడు రోజులుగా సీఎం జగన్ ఢిల్లీ పర్యటనల్లో ఉన్నారు.కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తొలిరోజు బేటీ అయ్యారు.నిన్న నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.నేడు పార్లమెంటు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు,అంతకు ముందు ఆయన కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తి కావడానికి సహకరించాలని అభ్యర్ధిచారు.సాంకేతిక నిపుణుల సలహాలు,సూచనల అనంతరం ధయాఫ్రంవాల్‌దెబ్బతిన్న చోట్ల పునర్‌నిర్మాణం చేసుకుంటూ పనులు చేపట్టామన్నారు.ఇందుకు నిధులు కేటాయించడంతో పాటు, ప్రాజెక్ట్ అత్యంత వేగవంతంగా నిర్మించడానికి రూ.10వేలకోట్లు నిధులు కేటాయించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.ఇందుకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు..మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తిచేసారు.

# వెంటనే పరిష్కరించండి

≫ సమస్యలు, వాటి పరిష్కారం ప్రక్రియపై అమిత్‌షా, సిఎం జగన్ నడుమ చర్చ జరిగింది. రాష్ట్ర విభజన జరిగి 9 ఏళ్లు పూర్తయిన ఇప్పటికి ఆస్తుల పంపకం సహా విభజన సమస్యలన్నీ కుడా పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని తక్షణమే పరిష్కరించాలని సిఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.రాష్ట్ర భవిష్యత్తును ఉజ్వలంగా మార్చగల వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో వివిధ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు కుంటుపడకుండా గట్టిగా అమలు చేశామని సిఎం జగన్ అమిత్‌షాకు తెలిపారు. ఆర్థికంగా సంక్షోభ సమయలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు తన శక్తిమేరా ప్రయత్నం చేసింది. ఎన్ని అడ్డంకులు ఉన్నా, ఎన్ని ఇబ్బందులున్నా తన వంతు కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎం జగన్ అమిత్‌షాకు వివరించారు.పోలీసు వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పరిస్థితులపై సిఎం జగన్ అమిత్‌షా వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. రాష్ట్రంలో చోటు చేసుకున్న ఆయా సంఘటన సందర్భంలో పోలీసు చురుగ్గా వ్యవహరించిందని తెలిపారు.మరింత పటిష్ఠంగా స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు వీలుగా దిశ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి కోరారు.నూతన విద్యాసంవత్సరం నుంచి విద్యావిధానంలో పూర్తి స్థాయి మార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.దీని వలన పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యార్థుల్లో సామాజిక విజ్ఞాన అవగాహన కలుగుతుందని వివరించారు.ఆరు కేటగిరిల్లో ఈ విద్యా విధానం ఉంటుందని తెలిపారు,ఉన్నత విద్యా వ్యవస్థలోను మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఉద్యోగ,ఉపాధి కల్పన దృష్టిలోఉందని తెలిపారు.పోలవంం ప్రాజెక్ట్‌తో సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సహకరించాలని అమిత్‌షాకు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.బాలికలు,మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యాచారాల నియంత్రణకు నిర్దేశించిన దిశ యాక్ట్ చట్టబద్ధతకు సహకరించాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్ధిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంలో కేంద్రం నిర్దిష్ట ఆదేశాలను ఇచ్చినా తెలంగాణ స్పందించలేదన్నారు.కేంద్రం ఈ విషయాన్ని పరిష్కరించాలన్నారు. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి.అని సీఎం జగన్‌కు అమిత్‌షాకు వివరించారు.ఇదే సమావేశంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపైన సీఎం జగన్‌ను అమిత్‌షాను ఆరా తీసారు.తాము చాలా స్పష్టంగా ప్రభుత్వం పరంగా పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని సీఎం వైఎస్ జగన్ అమిత్‌షాకు వివరించారంటునా న్నరు.తాము ఎన్నికల్లోకి చేసిన పనులు చేప్పే ప్రజల్లోకి వెళ్తామన్నారు.రాజకీయ సైద్ధాంతికంశాలు ఎలా ఉన్న తాము కేంద్రంతో మైత్రిబంధంతో ఉంటామని సీఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం.సీఎం జగన్ చేసిన అనేక వినతులకు సంబంధించి అమిత్‌షా సానుకూలరీతిలోనే స్పందించారంటున్నారు.సీఎం జగన్ రేపు ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఏపీ తిరిగి వస్తారన్నది ఇప్పటి సమాచారం.

## వారం - వర్జ్యం

**29-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
నవమి ఉ.08-34; ఉత్తర రా.01-53
వర్జ్యం ఉ.07-38 ల 09-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** చర్చలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు అధికారుల వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సంతోషంగా గడుస్తుంది. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. అనుకోని సంఘటనలు జరిగే అవకాశం.

**మకరం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** వృథా ఖర్చులు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు యథాతథం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## సింహవాహనంపై అనంత తేజోమూర్తి దర్శనం

**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని శ్రీగోవిందరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో ఆదివారం ఉదయం గోవింద రాజులు ఎంతో పరాక్రమవంతమైన సింహాన్ని వాహనంగా చేసుకుని భక్తులకు దర్శనమిచ్చారు. మృగాల్లో రారాజు సింహం, గాంభీర్యానికి చిహ్నం సింహం. యోగశాస్త్రంలో సింహం వాహన శక్తికి, శీఘ్రగమ నానికి ఆదర్శం. ఉదయం స్వామివారి వాహన సేవ ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవింద నామస్మరణలతో కర్పూర నీరాజనం పట్టారు. గజ రాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చర ణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత సినీనటుడు స్వర్గీయ ఎన్టీరామారావు శతజయంతివేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలో వైభ వంగా నిర్వహించారు. తెలుగుయువత నాయకులు, టిడిపి పార్టీ నేతలు కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలతో, పూలమా లలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఇక్కడ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకు న్నారు. శతజయంతి ఉత్సవాల్లో మహానాడులో భాగంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించు కోవడం సంతోషకరమని టిడిపి రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ తెలిపారు.



## భోగ శ్రీనివాసునికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో ఆనందనిలయంలోని సన్నిధిలో కొలువైన భోగశ్రీనివాసమూర్తికి ఆదివారం ఉదయం వేదో క్తంగా ప్రత్యేక సహస్రకలశాభిషేకం నిర్వహించారు. పల్లవరాణి సామవై కౌతుకమూర్తి మనవాళ పెరుమాళ్ (భోగశ్రీనివాసమూర్తి)ను ప్రతిష్ఠించిన రోజు పురస్కరించుకుని ఆలయంలోపల అర్చకులు గరుడాళ్వార్ సన్నిధిలో జరిపించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాసమూర్తి, విశ్వక్సేనులవారిని వేంచేపుచేసి, వేంకటేశ్వరుని మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో భోగ శ్రీనివాసమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సేనులవారిని ఉంచారు. అనంతరం శ్రీవారి మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాస మూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూల మూర్తికి నిర్వహించినట్లవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చక స్వాములు ప్రత్యేక సహస్రకలశాభిషేకం వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పార్‌పత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్



ఆదివారం రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు, బాలకృష్ణ తదితరులు

### ఘనంగా శతజయంతి ఉత్సవాలు

### ఎన్టీఆర్‌కి చంద్రబాబు, బాలయ్య నివాళి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ సిఎం నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను రాజ మహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇద్దరు సంయుక్తంగా ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో టిడిపి శ్రేణులు ఉత్సాహంతో జై చంద్రబాబు, జై బాలయ్య, జైజై బాలయ్య అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురు షుడు నందమూరి తారక రామారావు అని కొని యాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కులం, మతం, ప్రాంతం బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. నేడు ఆ మహనీయుని శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, చిక్కాల రామచంద్రరావులు ఎన్‌టిఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రుద్రరాజు పద్మ రాజు, మత్సేటి శివ సత్యప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, ఆళ్ల ఆనందరావు, మజ్జి పద్మ, సూరపనేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**జేబుదొంగలు హల్‌చల్...**

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్క రించుకుని రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరు కావడంతో టిడిపి శ్రేణులు, బాలయ్య అభిమానులు పోటాపోటీగా తమ నేతలను కలవా లని, సెల్ఫీలు దిగాలని ప్రయత్నించడంతో రద్దీ పెరిగింది. ఇదే అదునుగా చూసిన జేబు దొంగలు పలువురు జేబులకు పనిచెప్పారు. అదేవిధంగా ఒక పాత్రికేయుని చేతికి ఉన్న బ్రాస్ లెట్ కాజేశారు. దీంతో తమ నేతలతో సెల్ఫీలు ఎలా ఉన్నా తమ జేబులు గుల్లయ్యాయని లబోదిబోమంటూ వాపోయారు.

## భోళాశంకరుని దర్శనం కోసం జనం తహతహ!



### రెప్పపాటు దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయా నికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఓ వైపు వారాంతపు రద్దీ మరో వైపు గురుగ్రహం రాశిమారిన సందర్భంగా గురుదక్షిణామూర్తిపూజల కోసం తమిళనాడు,కర్నాటకల నుంచి తండోపతండాలుగా కదలి వచ్చారు.ఆదివారం 30వేలకుపైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఐదువేలకు పైగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారని దేవస్థానం ప్రకటించింది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీ లించుకున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగు తుంది. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**శుక బ్రహ్మాశ్రమం వరకు బారులు తీరిన కార్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆలయం నుంచిసుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

## ఎన్టీఆర్‌కు నమ్మకం ద్రోహం చేసిన వారే పొగుడుతున్నారు



### ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ ఛైర్మన్, నటుడు పోసాని

**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ పేరు ఉచ్చరించడానికి అర్హత లేని నమ్మద్రోహులు ఆయనను పొడుగుతుంటే ఆశ్చర్యం కలుగుతుందని ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ ఛైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ స్మారక లలిత కళా పురస్కారాన్ని ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు నందమూరి లక్ష్మీ పార్వతి, దేవినేని అవినాష్‌లు పోసానికి అంద జేసారు. ఈ సందర్భంగా పోసాని అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబుపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. ఎన్టీఆర్ లక్ష్మీ పార్వ తిని తనకు తాను ఇష్టపడి,కుటుంబ సభ్యులతో వివరించి చేసుకున్నారన్నారు. వారు ఆస్తుల ఎక్కడ లక్ష్మీపార్వతికి దక్కుతాయోనని భయపడి, ఎన్టీ ఆర్‌తో ఆమె పెళ్లిని వ్యతిరేకించారన్నారు. లక్ష్మీ పార్వతి ఎన్టీఆర్ ఆస్తులకు ఆశపడలేదన్నారు. లక్ష్మీ పార్వతిని సాకుగా చూపి, ఎన్టీఆర్ కుటుంబ సభ్యు లను నమ్మించి ఆయనను చంద్రబాబు దారుణంగా దెబ్బతీసాడన్నారు.మహనీయుడు ఎన్టీఆర్ గురించి తెలియని వారుండరన్నారు. లక్ష్మీపార్వతి ఏటా ఎన్టీఆర్‌పేరిట అవార్డులు ఇస్తుందన్నారు.ఈ అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందన్నారు.

చంద్రబాబు పరోక్షంగా చంపేసిన మహనీయుడు ఎన్టీరామారావు అన్నారు. వైఎస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ మాట్లా డుతూ జాతి గర్వించదగిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన తెలుగువారి పౌరషం విశ్వవ్యా ప్తంగా చూపించారన్నారు. ఆడపడుచులకు ఆస్తి హక్కు, పేదలకు సంక్షేమం అందించిన మహనేత అన్నారు. ఎన్టీఆర్ మద్యనిషేధం తీసుకుని వస్తే, ఆయనను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తిరిగి అమలులోకి తెచ్చార న్నారు. కిలో బియ్యం రూ.రెండు ధరను రూ.అయి దుకు పెంచారన్నారు.తిరిగి దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.రెండు పథకం అమలులోకి వచ్చిందన్నారు.ఇప్పుడు సిఎం జగన్ రూపాయికే కిలో బియ్యం సక్రమంగా అందరికి అందిస్తున్నారన్నారు.

మాజీ మంత్రులు పేర్నినాని,వెల్లంపల్లి శ్రీనివాస్, చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఆయన అభి మానులు ఘనంగా నిర్వహించారు. అన్నదానాలు, అవసరతలో ఉన్నవారికి ఆర్థిక చేయూత, రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

టిడిపి రాజమం డ్రి మహానాడులోను, విజయవాడ సమీపంలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలోను ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరి గాయి. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో పలు చోట్లు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించారు. విశాఖ, శ్రీకాకుళం, గుంటూరు,ప్రకాశం,పల్నాడు,ఎన్టీఆర్,ఏలూరు.పశ్చి మగోదావరి తదితర జిల్లాల్లో టిడిపి ఆధ్వర్యం లోను, పలుచోట్ల వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలోను ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరిగాయి.

## 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



### 16 మంది అరెస్టు

**మైదుకూరు, రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త :** కడప జిల్లాలోని మైదుకూరు, అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు ప్రాంతంలో 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని 16మందిని టాస్క్ పోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు పర్యవేక్షణలో రెండు టీమ్‌లు శని వారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు మాట్లాడుతూ ఆర్.ఐ. చిరంజీవికి చెందిన ఆర్‌ఎస్‌ఐ నరేష్ బృందం కడప సబ్ కంట్రోల్ నుంచి సిఎల్ బావి బేస్ క్యాంపు చేరుకుని అగ్నిగుండాల మీదుగా తిప్పిరెడ్డిపల్లి చేరుకున్నారని తెలిపారు. అక్కడ నుంచి జోరగొడ్లు ప్రాంతానికి ఉదయం 6 గంటల సమయానికి చేరుకొగా కొందరు ఎర్ర చందనం దుంగలను మోసుకొని వస్తూ కనిపిం చారు. వారిని చుట్టుముట్టి 14 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 17 ఎర్రచందనం దుంగలు, ఒక లగేజీ ఆటో, రెండు మోటారు సైకిళ్లు, 13 పిడిలేని ఇనుప గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో అనంతపురం జిల్లా కదిరికి చెందిన మేకల నాగ మల్లప్ప నాయుడు (47), కడప జిల్లా ఖాజీపేటకు చెందిన ఇడగొట్టు నగేస్ (54), మైదుకూరుకు చెందిన ఇడగొట్టు నాగేశ్వర రావు (32), ఇడగొట్టు శ్రీనివాసులు (57), బ్రహ్మం గారి మఠానికిచెందిన దేవల్ల సుబ్బరాయుడు (39), చాపాడుకు చెందిన తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య (34) శ్రీపతి ప్రీదిపాల్ (21), రామరాజశేఖర్ (34), శ్రీరామ జాస్వా (25), ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన మామిళ్ల నాగేంద్ర (25), ఇల్లూరు వినోద్ (20), కడప టౌన్‌కు చెందిన మల్లెలబోయిన వెంకటేశు (46), అనంతపురం జిల్లా కుంట మండ లానికి చెందిన దండి సూరి (32), సత్యసాయి జిల్లా గాలంపేటకు చెందిన మొలకల శేషాద్రి (37) ఉన్నారు.

అదే విధంగా ఆర్.ఐ. సురేష్ కుమార్ రెడ్డి టీమ్‌కు చెందిన లింగాధ్ సానిపాయి బేస్ క్యాంపు నుంచి పొంతరేవల మీదుగా కూంబింగ్ చేస్తుండగా, అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజిలోని తుమ్మలబైలు చేరుకొని చిప్పగొందిదోన వద్దకు రాగా, అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకొని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, కొందరు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరి నుంచి 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళ నాడు తిరువన్నామలై జిల్లా జమునా మత్తూరుకు చెందిన శివరాజ (30), శివమణి (45)గా గుర్తించారు. మొత్తం 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని డిఎస్పీలు తెలిపారు. ఈ కేసులను బాలకృష్ణ, సి.ఐ., మోహన్ నాయక్ ఎస్.ఐ.లు దర్యాప్తు చేస్తున్నారు.



## 31 నుంచి కురుక్షేత్రలో వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి అనుబంధంగా హర్యానా రాష్ట్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కురుక్షేత్రలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 31నుండి ప్రారంభమవుతాయి. జూన్ 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సిద్ధమయ్యారు. బ్రహ్మోత్సవాలకు 30వతేదీ మంగళవారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ నిర్వహి స్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఉదయం 8గంటల నుంచి 9వరకు,రాత్రి 7.30గంటల నుండి 8.30గంటల వరకు జరుగుతాయి. జూన్ 4వతేదీ సాయంత్రం 5గంటల నుంచి 7వరకు స్వామివారి కల్యాణోత్సవం, చివరగా జూన్ 9వతేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. 31వతేదీ సాయంత్రం ధ్వజారోహణం,రాత్రి పెద్దశేషవాహన సేవ, జూన్ 1వతేదీ గురువారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, జూన్ 2వతేదీ శుక్రవారం ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 3వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 4న ఉదయం మోహినీఅవతారం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడవాహనం, 5వతేదీ ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవా హనం, 6వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, జూన్ 7వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 8వతేదీఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది.

## పురుగుల మందు సేవించి భార్య మృతి

### ఆ విషాదం భరించలేక రైలు కింద పడి భర్త ఆత్మహత్య

**దేవనకొండ,మే 28,ప్రభాతవార్త:** కడుపునొప్పి తాళలేక వివాహిత మహిళ పురుగుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందింది. భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త కర్నూలు సమీపంలోని దూపాడు రైల్వేస్టేషన్ దగ్గర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. దేవనకొండ మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన బోయ మునలి రాముడు కుమారుడైన రంగనాయ కులు పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన లతతో గత 18నెలల క్రితం వివాహమైంది. అయితే శనివారం కడుపునొప్పి తాళలేక లత(22) పురుగుల మందు సేవించింది. విషయం తెలుసు కున్న భర్త,కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతిచెందింది.

భార్య మృతిని జీర్ణించుకోలేని మృతురాలి భర్త రంగనాయకులు(28) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతులకి 10నెలల పసిబాలుడు ఉన్నాడు. పసితనంలో ఏమీ తెలియని ఆ చిన్నారి తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాథ అయ్యాడు. ఇరువురు మృతితో కుటుంబ సభ్యులలో విషాద చాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాల సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

## నందమూరి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు జూ. ఎన్టీఆర్

### - రాంగోపాల్ వర్మ



**విజయవాడ,మే28,ప్రభాతవార్త ప్రతినిధి:** నందమూరి తారక రామారావు పట్ల ఆయన కుటుంబ సభ్యుల్లో నిజమైన గౌరవం ఉన్న వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యానించారు. ఆయన విజయవాడలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సభలో మాట్లాడుతూ రామరావుగారి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు కాబట్టే జూ. ఎన్టీఆర్‌మీద గౌరవంతో ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన శత జయంతి సభకు హాజరు కాలేదన్నారు.ఎన్టీఆర్‌ను చంపిన వారే ఇప్పుడు రక్తం తుడుచుకుని వచ్చి,అభిషేకాలు చేస్తుంటే అంతకన్నా పెద్ద జోక్ మరొకటి లేదన్నారు.మీకు ఒక సీరియస్ జోక్ చెబుతాను,ఎవ్వరు నవ్వలేని జోక్ ఇప్పుడు రాజమండ్రిలో జరుగుతుందన్నారు. ఇది ఎంత పెద్ద జోక్ అంటే స్వర్గంలో ఉన్న ఎన్టీ రామారావు నవ్వాలో, ఏడవాలో తెలియనిదన్నారు. అల్లుడైన వ్యక్తి ఎన్టీఆర్‌ను దారుణంగా టార్చర్ చేసి, ఏడిపించి చంపారన్నారు. మళ్లీ ఇప్పుడు ఆయనే దండలు వేయడం జోక్ అని ఆరోపించారు. ఎన్టీఆర్ చివరి రోజుల్లో లక్ష్మీపార్వతి ఆయనకు సేవలు చేసారన్నారు.ఆమెను ఎన్టీఆర్ ఇష్టపడి పెళ్లి చేసుకున్నారన్నారు. ఇది ఆయన బహిరంగంగానే ప్రకటించి,జనం మధ్య చేసుకున్న పెళ్లి అన్నారు. ఎన్టీఆర్, లక్ష్మీపార్వతి మాయలో పడ్డారని చాలా మంది అంటున్నారు.అంటే ఆయనకు అవగాహన లేదా? అలాంటప్పుడు ఆయనకు ఎందుకు దండలు వేస్తున్నారని ప్రశ్నించారు.

లక్ష్మీపార్వతిని పలు వేధింపులకు చంద్రబాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు గురిచేసారన్నారు. రజనీకాంత్ కుడా చంద్రబాబు పక్కన కూర్చుని ఆయనను పొడిగారన్నారు. ఆ రకంగా ఆయనకుడా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నట్లేనన్నారు. ఎన్టీ ఆర్‌ను అడ్డుపెట్టుకుని చంద్రబాబు జనం మధ్యకు వెళ్లాలనుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ జాతి గర్వించ దగిన మహానటుడన్నారు.

## ఎన్టీఆర్‌కు వారసులు వారు కాదు..

### - నందమూరి లక్ష్మీ పార్వతి



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రక్త సంబంధాన్ని మరిచి ఎన్టీఆర్ అధికారాన్ని బలవం తంగా లాక్కొన్న వారెవ్వరు ఆయనకు వారసులు కాలేరని ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భార్య నందమూరి లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు చేసారు.దేవినేని నెహ్రై,ఎన్టీ విజ్ఞాన్ ట్రస్టు నిర్వహించిన శతజయంతి ఉత్సవ సభలో ఆమె మాట్లాడుతూ సొంత మనుషులే వెన్నుపోటు పోవడంతో ఎన్టీఆర్ మానసిక క్షోభకు గురయ్యార న్నారు.వారు ఎన్టీఆర్ వారసులు కారన్నారు.లోకేష్ అసలే కాదన్నారు.ఎన్టీఆర్‌కు తుది వరకు అండగా నిలిచింది దేవినేని నెహ్రూ అన్నారు.ఆయనే ఎన్టీ ఆర్‌కు వారసుడున్నారు.ఒక సామాజిక వివక్ష నుంచి కాపాడి నా గౌరవాన్ని,వ్యక్తిత్వాన్ని నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. ఒక దశలో ఆమెను చంద్ర బాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చులకన చేసి తీరును గుర్తుకు తెచ్చుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన వాస్తవ జీవితాన్ని చూపించిన చలనచిత్ర దర్శకుడు ఆర్జీవీకి ఆమె సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.తనకు అన్యాయం జరిగి నప్పుడు మీడియా తనను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో నా గొంతు విన్పించకుండా మీడియా అడ్డుకుంది.జగన్ వల్ల నా గొంతు అనేక మంది వింటున్నారన్నారు.ఈ శతాబ్ది ఎన్టీఆర్‌దన్నారు.

వార్త

మార్పు లేకుండా ఉండడం ప్రకృతికి, జీవితానికి విరుద్ధం.

-ఆల్డస్ హక్స్లీ

# సంక్షోభం అంచున బైడెన్ పయనం!

ప్రపంచదేశాలకు దిశా నిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. రుణభారం పెరుగుతోంది. వ్యయం పెరగడంతో అవసరమైన ప్రభుత్వ వ్యయాలకు నిధులు నిండుకుండటంతో అమెరికా ఇపుడు రుణ పరపతిని పెంచుకునే స్థితికి చేరింది. అమెరికా ఆర్థికశాఖ వివరాల ప్రకారం చూస్తే ఈ వారంలోనే నగదు నిల్వలు 38.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2017నుంచి చూస్తే అత్యంత తక్కువగా ఉన్నట్లు లెక్క. అంతకు ముందు రోజు 49.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే ఈనెల 12వ తేదీతో ముగిసిన వారంలో చూస్తే 140 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ట్రెజరీ ఖాతా ఇప్పటికీ విపరీతమైన ఒత్తిడిలో కొనసాగుతోంది. 31.4 లక్షలకోట్ల రుణపరపతి సీలింగ్‌ను పెంచుకోని పక్షంలో ఆర్థిక సంక్షోభం, మాంద్యం దిశగా వెళ్లిపోతుందని ఆర్థిక మంత్రి మాజీ ఫెడ్‌రిజర్వు ఛైర్‌పర్సన్ జాన్నెట్ ఎల్లెన్ హెచ్చరించారు కూడా. ఇప్పటికీ ఈ రుణపరపతి సీలింగ్‌ను పెంచుకునేందుకు సెనేట్‌లో ఆమోదం పొందినప్పటికీ ప్రతినిధుల సభలోనే చిక్కులు వచ్చిపడుతున్నాయి. వ్యయంలో కోత విధించాలని, ఇతర దేశాలకు ఆర్థికసాయంలో మరింతగా ఆచితూచి వ్యవహరించాలని, అలా ఎందుకు చేయడం లేదని ప్రతినిధుల సభలోని రిపబ్లికన్లు వాదిస్తూ వస్తున్నారు. రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ఈ అస్త్రం తమకు ఉపకరిస్తుందన్న లక్ష్యంతో రిపబ్లికన్లు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేసేందుకు మద్దతు ఇవ్వడాన్ని కావాలనే తాత్సారంచేస్తున్నారు. రుణపరపతి పరిధులు ఎప్పుడో దాటిపోవడంతో ఇపుడు ఆర్థిక మంత్రి తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించక తప్పదు. 67 బిలియన్ డాలర్ల ప్రత్యేక తక్షణావసర వ్యయం కింద చేపట్టేందుకు ఆర్థికమంత్రికి విచక్షణాధికారాలున్నాయి. రిపబ్లికన్లు మరీ మొండిపట్టుతో కొనసాగితే ఇపుడు అదే చర్యలకు ఉపక్రమించేందుకు డెమొక్రాట్ల ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేవిధానం నిరంతరం కొనసాగడం కష్టమని రుణపరపతి సీలింగ్ పరిమితిని పొడిగింపు జూన్‌లోపే పరిష్కరించుకోని పక్షంలో ఆర్థిక మాంద్యంలోకి వెళ్లకతప్పదని అమెరికా ఆర్థికమంత్రి చేస్తున్న హెచ్చరికలు ఇపుడు బైడెన్ ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. నెలాఖరులోపు బైడెన్ ప్రభుత్వం రిపబ్లికన్లతో ఒక డీల్‌కు వచ్చి పరిష్కరించుకోని పక్షంలో అమెరికా రేటింగ్స్‌పరంగా కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే ట్రెజరీ బాండ్ల రాబడులు ఆరుశాతం కంటే దిగువకు పడిపోయాయి. విక్రయించుకోడానికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపిస్తే ఆర్థికశాఖ ఈ చెల్లింపుల్లో బకాయిదారుగా నిలిచిపోక తప్పదు. రిపబ్లికన్ల వైపునుంచే ఎన్నికైన స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ నిర్ణయాలపైనే ఇపుడు డెమొక్రాట్ల భవిష్యత్తు ఆధారపడింది. డీల్ కుదిరేందుకు సానుకూల వాతావరణం కనిపిస్తోందని ఇప్పటికే స్పీకర్ ప్రకటించినా ఇంతవరకూ ఎటూతేలలేదు. జనవరి మధ్యస్తంనాటికి అమెరికా ఫెడ్ ప్రభుత్వం రుణ పరపతి 31 లక్షలకోట్ల డాలర్లకంటే అధిగమించి వెళ్లింది. పరిమి తులు పొడిగించకుండా ఇక ముందుకు వెళ్లడానికి అవకాశమే లేకుండాపోయింది. జూన్ 15 నాటికి ట్రెజరీ శాఖ నిధులు 100 బిలియన్ డాలర్ల కొరతతో ఉంది. పన్ను రాబడులు ప్రభుత్వ వ్యయం కంటే అత్యంత తక్కువ మొత్తంలో ఉన్నాయి. దీనివల్లనే ఇపుడు బైడెన్ ప్రభుత్వం అత్యవసరంగా రుణసీలింగ్‌ను పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రానున్న అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లు ఈ అస్త్రాన్ని ప్రయోగించి విస్తృత ప్రచారం చేసుకోడానికే అన్నట్లు ఇప్పటికీ సీలింగ్‌ను పొడిగించే అంశంపై ఎటూ తేల్చకుండా నాన్చుతున్నారు. ఇపుడున్న పరిస్థితులు అధిగమించాలంటే ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ప్లాటినమ్ కాయిన్ జారీ చేయాల్సిన అవసరం ఉందని, 1997 నాటి కరెన్సీ చట్టంప్రకారం ఏకారణం అయినా చూపించి ఎంత పెద్ద విలువతో అయినా ప్లాటినమ్ కాయిన్ ముద్రించుకోడానికి ఆర్థికమంత్రికి అధికారం ఉంది. ఇపుడు ఈ విచక్షణాధికారాలతోనే బైడెన్ భవిష్యత్తులో గండం నుంచి గట్టెక్కాలని చూస్తున్నారు. అంతే కాని రిపబ్లికన్లకు తలొగ్గితే భవిష్యత్తులో డెమొక్రాట్లు ప్రజల్లోకి వెళ్లడమే కష్టం అవుతుందన్న భావన కూడా ఆపార్టీ ఎంపిల్లో నెలకొని ఉంది. ఇపుడు రాజకీయాలను పక్కనపెడితే అమెరికాకు అత్యవసర బిల్లుల చెల్లింపుల కోసం అయినాసరే నిధులు అవశ్యకత ఎంతో ఉంది. గతంలో 2011లో బరాక్ ఒబామా హయాంలో కూడా ఈ ట్రిలియన్ డాలర్ నాణెం ముద్రణ అంశం చర్చకు వచ్చింది. అయితే ఆచరణకు రాలేదు. ఇపుడు ఈ ట్రిలియన్ డాలర్ నాణెం అంశం పక్కనెడితే జూన్ 1లోపు రిపబ్లికన్లతో డీల్‌కు రాకపోతే బైడెన్ సర్కారుకు చెల్లింపులు చేయలేనంతగా ఆర్థిక సంక్షోభం ఎదురవుతుంది. ఫలితంగా దేశానికి వచ్చే పెట్టుబడులు తగ్గుతాయి. అంతర్జాతీయ రేటింగ్ తగ్గుతుంది. విదేశీ చెల్లింపులు సైతం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. బైడెన్ సర్కారు మీనమేషాలకు పోకుండా, భేషజాలను పక్కన పెట్టి ముందు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేయించుకోకుంటే అమెరికా ఆర్థిక భవిష్యత్తు అంధకారమే అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. గత ప్రభుత్వాల్లో కూడా ఇదేపరిస్థితి వచ్చింది. ఒబామా హయాంలో అయితే అమెరికా షట్‌డౌన్‌కు గురయింది. అత్యవసర చెల్లింపులు మినహా మరే ఇతర చెల్లింపులు చేసే పరిస్థితి లేదు. క్రమేపీ ఆరోజు గండాన్ని ఒబామా గట్టెక్కగలిగారు. అక్కడినుంచి ట్రంప్ సర్కారులో కూడా ఆర్థిక మూలాలు కొంతవరకూ దెబ్బతిన్నాయి. అదే పరిస్థితి ఇపుడు బైడెన్ సర్కారు సైతం ఎదుర్కొంటున్నది. సత్వరమే పరిష్కారం లభించని పక్షంలో అమెరికా ఆర్థికమాంద్యంవైపుదూసుకు పోగలదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవటం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

## ప్రజావాక్కు

### బలహీనస్థితిలో న్యాయవ్యవస్థ!

జార్ఖండ్ రాష్ట్ర హైకోర్టు భవనాన్ని ప్రారంభిస్తూ న్యాయస్థానాల తీర్పులు అమలు కావడం లేదని భారత రాష్ట్రపతి ఆవేదన వెలిబుచ్చారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాద సూచిక! మనరాష్ట్రంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులు ఇప్పటికే నాలుగువేల పైచిలుకు ఉన్నాయి. అసలు తీర్పులు రావడానికే చాలా కాలం పడుతుంది. ఇక వచ్చిన తీర్పులు కూడా అమలు కావడం లేదు. మరల తీర్పు అమలుకు బాధితులు కోర్టులనే ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విపరిణామం పాలకులకు న్యాయవ్యవస్థ పట్లఏమాత్రం గౌరవం లేకపోవడమే! తీర్పులకు వక్రభాష్యాలుచెప్పడం, జడ్జీలకు ఉద్దేశాలుఆపాదించడం, చట్టసభల్లో తీర్పులపై వెలికివ్యాఖ్యలు చేయడంచూస్తున్నాం. మరో బాధాకరమైన అంశం. ఈ వికృతాలపై ఏ మేధావీ నోరు విప్పడు. చట్టాలపై గౌరవం లేని వారికి అధికారం ఇస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయి. అంతిమంగా ప్రజల్లోనే మార్పు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ సినిమా రంగానికి చెందిన వారే కానీ దేశనాయకుడు కూడా. ఆయన స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనలేదు. ఆయన దేశానికి సేవ చేసింది కూడా చాలా తక్కువ. అయితే తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎంతోకృషి చేశారు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కి పేరుప్రఖ్యాతులను గుర్తింపును తీసుకొచ్చారు. నేషనల్ ఫ్రంట్‌తో జాతీయరాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ కారణాలతో ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వవచ్చునా! సినిమా రంగానికి చెందిన వారికి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారం ఇవ్వరని తెలిసికూడా ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టడం ఎందుకు? ఇంతకన్నా దాదా సాహెబ్ ఫాల్కే రఘుపతి వెంకయ్య వంటి అవార్డుల కోసం ప్రయత్నాలు చేయడం సముచితంగా ఉంటుంది.

-మిథునం, హైదరాబాద్

### పటిష్ట కార్యాచరణ అవసరం

విద్యారంగంలో అభ్యసనా సంక్షోభం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని పాలకులు గుర్తించాలి. చిన్నారుల విద్యాప్రమాణాల పెంపుదలకు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణను తక్షణం పట్టాలెక్కించాలి. పాఠశాల విద్యావ్యవస్థను గాడిన పెడితేనే ఈ బృహత్‌కార్యం సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన బోధన సిబ్బందిని, మౌలిక వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నియంత్రించాలని నిరంతరం ప్రభుత్వం కృషిచేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు ప్లాస్టిక్‌వాడకం పెరిగిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని అధికారులు వ్యాపార వర్గాల్లో నిత్యం అవగాహన కల్పిస్తున్నా వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. దీంతో రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్నది. రోడ్లపై ప్రజలు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పారేస్తుండడంతో మినీడంపింగ్ యార్డులా మారుతున్నది. వాటిని మూగజీవాలు చిందరవందర చేస్తూ రోడ్లపైకి ఈడ్చుకువస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. ఎక్కడపడితే అక్కడప్లాస్టిక్ కవర్లు పారవేయడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. అంతేగాకుండా పర్యావరణానికి ఇబ్బంది కలుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులునిఘా పెట్టి, ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలనిపలువురుకోరుతున్నారు. ప్రభుత్వపరంగాప్లాస్టిక్ ప్రత్యామ్నాయవస్తువులకు పెట్టుబడులు పెంచి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి. చేనేతరంగానికిఊతంఇస్తే ప్లాస్టిక్‌వాడకం తగ్గించవచ్చు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### నిండా మునిగిన రైతులు!

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. మే మాసం ముగుస్తున్నా రైతుభరోసాఊసేలేదు. గతమార్చి, ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతులను పరామర్శించింది లేదు. అనుకున్నది లేదు. ఇంత వరకు పంట నష్టం అంచనాలు పూర్తి చేయని దౌర్భాగ్యస్థితి. మరోవైపు వివిధ పథకాలకు తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వకుండా రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అడిగితే పోలీసులుజులుం. ఎదురు కేసులు! రైతులను ఇలా ఏడిపిస్తున్న పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### వైద్యసదుపాయాలు కల్పించాలి

మన తెలంగాణ రాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాన్-షెడ్యూల్డ్ ఆదివాసీలకు దిక్కెవరు?

*5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం. ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనే తరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్- షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరుల పాలనలో మగ్గుతున్నారు.*

**గుమ్మడి లక్ష్మీనారాయణ**

వజ్రోత్సవ భారతావనిలో సమస్త ప్రజానీకం అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతుంటే రాజ్యాంగ రక్షణలు ఉండి అమలుకు నోచుకోని ఆదివాసీలు మరోపక్క అటవీ ఫలసాయంపై నిర్బంధాన్ని ఎదుర్కొంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. స్వాతంత్ర్య ఫలాలకు సుదూరంలో 5వ షెడ్యూల్డు హోదా పొందని ఆదివాసీ గూడెలు ఉమ్మడి రాష్ట్రంలో 805 దాకా ఉన్నాయి. అసలు వీరి జీవనానికి భరోసా ఏది? వీరికి కనీస హక్కులేమిటి? వీరిపై పాలకుల వైఖరేమిటి? ప్రజాస్వామిక పాలనలో వీరికి ఏపాటి న్యాయం జరుగుతోంది? అనేవి సమాధానం లేని ప్రశ్నలు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 6.6 శాతం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే తెగలు 30. మైదాన ప్రాంతాలలో నివసించే తెగలు 5 కలిపి మొత్తంగా 35 ఉన్నాయి. గిరిజనులలో 70 శాతం మంది షెడ్యూల్డ్‌ఏరియా ప్రాంతంలో నివసిస్తుండగా, మరో 30శాతం మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతం 31,485 చ.కి.మీ. పరిధిలోని ఆదిలాబాద్, విజయనగరం, వరంగల్, ఖమ్మం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ (9) జిల్లాలోని 107 మండలాల్లో విస్తరించి ఉన్నది. వాటిలో 46 మండలాల్లో పూర్తిగాను, 61 మండలాల్లో పాక్షికంగానూ ఆదివాసీలు నివసిస్తున్నారు. ఇందులో 5,948 గ్రామాలు రాష్ట్రపతి గెజిట్‌లో గుర్తించబడినవి. ఇంకా నాన్ -షెడ్యూల్డు గ్రామాలుగా మిగిలినవి 805. వీటికి షెడ్యూల్డ్ గుర్తింపు లేదు. 1950 రాజ్యాంగ గెజిట్లో షెడ్యూల్డు గ్రామాలను గుర్తించే ప్రభుత్వ అధికారులు దట్టమైన అటవీ ప్రాంతాలలోకి వెళ్లేమార్గం లేక గుర్తించలేదు. అది ఒక కారణమైతే సాంకేతిక లోపంగా భావించిన ప్రభుత్వం 1980దశకంలో అప్పటి ప్రభుత్వ గిరిజన జిల్లాల్లో సర్వే చేయించింది. ఈ 805 గ్రామాలను 5వ షెడ్యూల్డులో చేర్చమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫైలు పంపించినప్పటికీ ఆమోదం పొందలేదు. ఇలా 72 ఏళ్ల నిరీక్షణలో రాష్ట్రంలో 78.24 శాతం గ్రామాలకు నేటికీ కరెంటు సౌకర్యం లేదు. 68.8 శాతం గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యలోను, ఉన్నత విద్యలోను వెనుబడి ఉన్నారు. షెడ్యూల్డు ఏరియా విద్యార్థుల అక్షరాస్యత శాతం పురుషులది 17 శాతం, మహిళలది 8.68 శాతంగా ఉంది. నేటికీ 90శాతం గిరిజనులు కనీస వసతి సౌకర్యాలు లేక జీవిస్తున్నారు. 49 శాతం గిరిజనులు పౌష్టికాహార లోపంతో జీవిస్తున్నారు. 65 శాతం గిరిజనులు దారిద్ర్యపు రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఆదివాసీ మహిళలలో ప్రతి వెయ్యి మందికి 80 మంది ప్రసవ సమయంలో బిడ్డతోసహా తల్లి కూడా మృత్యువాతపడుతున్నారు. రాష్ట్రంలో ప్రసవ సమయంలో చనిపోయే మహిళల సగటు 3.65 శాతంగా ఉంది. శిశుమరణాల రేటు రాష్ట్రంలో 53 శాతంగా ఉండగా, ఒక్క ఆదిలాబాద్ ఏజెన్సీలలోనే 63శాతంగా ఉంది. రాష్ట్రంలో 90శాతం మంది ఆదివాసీ గిరిజనులు రక్తహీనతతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో 9జిల్లాల్లో ఆదివాసీల అభివృద్ధికై సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు పనిచేస్తున్నా నేటికీ నాన్-షెడ్యూల్డు గూడెలకు ఐటిడిఏల నుండి ఆర్థిక ఫలాలు అందక సతమతమవుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో దేశంలోని ఆదివాసీ సామాజిక పరిస్థితిని మెరుగుపరచుటకు ప్రత్యేక పరిపాలన విధానాన్ని ఏర్పాటుచేశారు. రాజ్యాంగ నిర్మాణంలో గిరిజనుల కోసం నిర్దేశించిన 5వ షెడ్యూల్డ్‌లో ప్రత్యేక విధివిధానాలు, షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలన విధానం రాజ్యాంగంలో షెడ్యూల్డు కింద పేర్కొనబడిన రాజ్యాంగ అధికరణం244 వివరిస్తుంది. గిరిజన సంక్షేమ, అభివృద్ధి విషయాలపై సలహాలు ఇచ్చేందుకు గిరిజన శాసన సభ్యులతో కూడిన సలహా మండలి



ఏర్పాటు జరుగుతుంది. పార్లమెంటు లేదా శాసనసభ్యులు చేసే చట్టాలు ఏజెన్సీ ప్రాంతాలలో అమలు చేసే విషయంలో రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఉంటుంది. గవర్నర్ ఆమోదించిన నిబంధనలు రాష్ట్రపతి ఆమోదంపై అమలులోకి వస్తాయి. గవర్నరును సంప్రదించిన తరువాత ఏ ప్రాంతాన్ని అయినా షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించవచ్చు. అలా ప్రకటించకపోవడం వలన సుమారుగా రెండు లక్షల మంది ఆదివాసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ అభివృద్ధి ఫలాలను పొందలేకపోతున్నారు. 1939 సంవత్సరాల ముందు షెడ్యూల్డు ప్రాంత ఆదివాసీ గిరిజనులు ఎలాంటి పరిస్థితుల్లో ఉండే వారో స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లకు కూడా నాన్-షెడ్యూల్డు ఆదివాసీలు అదే స్థితిలో ఉన్నారు. నాన్ షెడ్యూల్డు ఆదివాసీ గిరిజనులకు స్వాతంత్ర్యం ఇంకా రాలేదేమో? వారికి రాజ్యాంగం ఇంకా అమలు కావలసిఉంది. షెడ్యూల్డు ఏరియాలలో గత 31 సంవత్సరాలుగా 805 గ్రామాలలో రెండు లక్షల మంది ఆదివాసీలు తమ హక్కుల గురించి పాలకుల దృష్టికి తెచ్చినా ఫలించడం లేదు. 2005లో ప్రభుత్వం నియమించిన కొనేరు రంగారావు కమిటీ సూచనలు (74) ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.నెం 1049సైతం నాన్-షెడ్యూల్డు గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో కలపాలనే చూపుతున్నాయి. ఇన్నాళ్లుగా 5వ షెడ్యూల్డు సాధన కమిటి, వామపక్ష ఇతర రాజకీయ పార్టీలు, సంస్థలు ఒత్తిడి తేగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మేల్కొంది. 2001 జనాభా వివరాలు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం ఫైలును తిరిగి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖకు పంపింది. ఈలోగా ఎన్నోసార్లు మంత్రి మండలి సమావేశాలు జరిగాయి. కానీ ఆ ప్రతిపాదన మాత్రం కేబినెట్ మంత్రి మండలి ఆమోదానికి పెట్టడం లేదు. ఎందుకంటే 5వ షెడ్యూల్డులోని నాన్-షెడ్యూల్డు గూడెంలలో అపారమైన ఖనిజ సంపద, బొగ్గు నిక్షేపాలు, అల్యూమినియం బాక్సైట్, సున్నపురాయి గ్రానైట్స్, ఇసుక మొదలగు ఖనిజ సంపదతో నిండి ఉన్నాయి. అందువలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదివాసీ గూడెలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించినట్లయితే 5వ షెడ్యూల్డు ఏరియాలోని ఆదివాసులకు సర్వహక్కులు ఉంటాయి. కనుక అక్కడి ఖనిజ సంపదను వెలికి తీయాలంటే పెసా చట్టం ప్రకారం ఆదివాసీలతో గ్రామసభ నిర్వహించి ఆ సభల తీర్మానం పొందిన తరువాతనే ఖనిజాలను వెలికి తీసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఈ రాజ్యం నాన్ షెడ్యూల్డు ప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించడం లేదని అనుకోవచ్చు. ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడవలసిన ఈ రాజ్యం ఆదివాసీల మనుగడను పూర్తిగా అంతం చేసే విధంగా వ్యవహరిస్తుంది. అంటే ఆదివాసీ ప్రజానీకం ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాదా? వారిపట్ల ఈ రాజ్యాంగానికి ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? 5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం. ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనేతరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్-షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరులపాలనలోమగ్గుతున్నారు. వీరు ప్రత్యేకమైన సంస్కృతి, ఆచార, సంప్రదాయాలు, జీవన విధానం కలిగి ఉంటారు. స్థానికేతరుల పాలనలోదోపిడికీ గురవుతున్నారు. కేవలం అటవీ ఫలసాయం, పరస్పర వస్తుమార్పిడితో సహజీవనం సాగించే ఆదివాసీలు నేటికీ నాన్-షెడ్యూల్డు ఏరియాలలోఉండడం సవరించిన చట్టాలవల్ల అటవీ అధికారుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఆదివాసీలు షెడ్యూల్డు ఏరియా హక్కులకు నోచుకొనేది ఎప్పుడు? కనీసం ప్రజాసమస్యలపై పోరాడేప్రజాసంఘాలు, మానవ హక్కుల, పౌరహక్కుల సంఘాలు, ప్రధాన ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దీనిని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. షెడ్యూల్డు హోదా కోసం నాన్ షెడ్యూల్డు ఏరియా గ్రామాల ఆదివాసీలు సంఘటితమై మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కాకపోతే ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమే! ●

# మానవత్వాన్ని మంటగలుపుతున్న మూఢనమ్మకాలు!

**పూసాల సత్యనారాయణ**

మూఢనమ్మకాల వలన మానవీయ విలువలు మానవత్వం మంట కలుస్తున్నాయి. ఇది అక్షరాలా నిజం. దయ్యాలు, భూతాలు క్షుద్రపూజలు అతీతశక్తుల గురించి టీవీ సిరియల్స్, ఇతర వినోద కార్యక్రమాల్లో ప్రసారం చేయడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అబద్దాలని నిజమని ప్రచారం చేయడం కూడా సాంఘిక నేరమే అవుతుంది. చదువు అజ్ఞాన అంధకారాన్ని తరిమి కొడుతుందా లేదాదగ్గరకు చేస్తుందా తెలుస్తూనే ఉంది. పండితులు, మేధావులు పట్టాలు పుచ్చుకున్న వారు, పిహెచ్‌డి చేసిన ఉద్దండులు కూడా గుడ్డిగా నమ్మడం వారి అజా నానికి అద్దంపడుతుంది. అసలే భారత దేశం మూఢనమ్మకాలకు పుట్టినిల్లు. దానికితోడు బాబాలు, మఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మికవేత్తలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అశాస్త్రీయమైనవి, సనాతన సంప్రదాయం పేరిట ప్రవచనాలు చేసి ప్రజలను పక్కదారులు పట్టిస్తున్నారు. విజ్ఞాన స్పృహ లేని పాలకులు వారికే ఎర్రతివాచీలు పరచి స్వాగతం పలికి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారు. దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మూఢనమ్మకాలు మనిషిని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి అంటే మనమే దాన్ని పెంచి పోషించి తలపై పెట్టుకొని ఊరేగుతున్నాం. 'నీ ఆలోచన రూపమే నీవు' అన్న పరమార్థం తెలియక తాను కూర్చున్న కొమ్మనే గొడ్డలితో నరుకుతున్నాడు. ఇది మూర్ఖత్వం కాకుండా మరేమీ అవుతుంది. రుజువుగాని అతీతశక్తుల కొరకు ఆరాటపడి అసలే చిన్నదైన అమూల్య జీవితాలను మరింత చిన్నదిగా చేసుకొంటున్నారు. ఆకును నలిపినప్పుడే అసలు వాసన బయటపడుతుంది. విషయాన్ని హేతువాదం అన్న పాదరసంతో కడిగితే అసలు రంగు తెలుస్తుంది. ప్రశ్నించే తత్వంలేని మనిషి వాస్తవాన్ని తెలుసుకోలేడు. ఈ సూత్రం ఆధారంగానే నికోలస్ కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని రూపొందించాడు. దానిని రుజువు చేసింది గెలీలియో భౌతిక శాస్త్రవేత్త. ప్రశ్నించే తత్వంతోనే సర్‌ఐజాక న్యూటన్ ఖగోళ శాస్త్రవేత్త గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వరహస్యాలు ఛేదించారు. విజయ సంకేతం ఎగురవేశారు. ముందు తరానికి వెలుగుబాట చూపారు. వైజ్ఞానిక స్పృహతో వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రసారమాధ్యమాలు సమాజంలో ఉన్న కుళ్లను ఎండగట్టాలి. కానీ వాటిని బలోపేతం చేయడం సరైనది కాదు. సినీ, టివి రచయితలకు ప్రజలకు మంచి సందేశం ఇచ్చే ఇతివృత్తం దొరకడం లేదా? క్షుద్రపూజలు, చేతబడులు, పిశాచాలు తప్ప. వీటి విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఏమి ప్రయోజనం లేదు. మతాలు, సంస్కృతి సంప్రదాయాల ముసుగులోప్రాణాలు కోల్పోతున్నారు. ఒక చోట కోయదొర చెప్పాడని భార్య ఆరోగ్యం కోసం పసికందును నరబలి ఇచ్చాడో భర్త. మరోచోట మంత్రాలు, బాణామతి నెపంతో స్త్రీని నగ్నంగా ఊరేగించి చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపారు. ఇది మనిషి చేసే పనేనా? మానవత్వం ఉందా? ఎంత ఘోరం, పౌరహక్కులకు భంగం కలుగుతుంది. హేతుబద్ధమైన నమ్మకం వలన సదాచారాలు పుడుతాయి. అర్థంలేని ఆచారాల వలన సతీసహగమనం బాణామతి, అంటరానితనంపుట్టింది. పాతుకొనిపోయిన మూఢనమ్మకాలను రూపుమాపుటకు నడుం బిగించిన వారిలో కందుకూరి వీరేశలింగం, ఈశ్వరచంద్ర, విద్యాసాగర్, డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే, రాజా రామ్మోహన్ రాయ్, మొదలైన సంఘసంస్కర్తలు ఉన్నారు. బ్రిటిష్ వారితో పోరాటం చేసి చట్టాలు తీసుకొచ్చారు. వారి జీవితాలను త్యాగం చేసి సమాజంలో మార్పును తీసుకొచ్చారు. నేటి విద్యావంతులు వాటిని పట్టుకొని వేళ్లాడుతున్నారు. ఆలోచనా విధానం మారాలి. మానవీయ విలువలు కాపాడాలి. ప్రసార మాధ్యమాలు, వ్యాపార కేంద్రాలుగా మారవద్దు. రాజకీయాలకు అతీతంగా శాస్త్రీయ దృక్పథంతో నిజాయితీగా పనిచేసినప్పుడే సమాజంలో పెనవేసుకొనిపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్లతో పెకిలించవచ్చు. అందరు నిర్మాతలు, రచయితలు ఆ దిశగా అడుగులువేయాలి. ●

# వివాదాలలో చిక్కుతున్న విశ్వవిద్యాలయాలు

**జి.వి.ఆర్**

సమాజానికి దిక్సూచిగా నిలవాల్సిన తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వర్సిటీల ఉపకులపతులు (వీసీ) ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కొందరు ప్రభుత్వ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ వర్సిటీ వ్యవహారం ముదిరి రోడ్డున పడి, ఉపకులపతి, కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఢీ అంటే ఢీ అంటున్నారు. ఒకరు నియమించిన రిజిస్ట్రార్‌ని మరొకరు తొలగించి కొత్త వారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తుండటంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణ వర్సిటీలో అనధికార పదోన్నతులు, అక్రమ నియామకాలు, నిధుల దుర్వినియోగం తదితర అంశాల్లో వీసీపై విజిలెన్స్, ఏసిబికి ఫిర్యాదు చేయాలని విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశంలో తీర్మానించడం గమనార్హం. దీంతోపాటు పలు ఇతర వర్సిటీల్లోనూ పాలన గాడి తప్పింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రస్తుత ఉపకులపతులు అందరూ పలువురు ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం అలసత్వం, అసమర్థత, అనుభవం లేకపోవడం. రాష్ట్ర యూనివర్సిటీల నేటి ఉపకులపతులు 2021 సంవత్సర మధ్యకాలంలో పదవీ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు యూనివర్సిటీల ప్రధాన సమస్యలైన అధ్యాపకుల కొరత, నిధులలేమి, అంతర్జాతీయ, జాతీయస్థాయిల్లో యూనివర్సిటీ గుర్తింపుకి కావలసిన పనితనం, విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాలను మెరుగుపరచడం లాంటి ప్రధాన సమస్యలను వదిలేసి ఇష్టం వచ్చినట్లు అక్రమ నియామకాలు, పదోన్నతులు, కక్ష్య సాధింపులు, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం లాంటి అంశాల వల్ల ప్రస్తుత ఉపకులపతులు అసమర్థంగా ఉంటూ ప్రధాన సమస్యలను ఫోకస్ చేయకుండా, యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలనే భావనను కోల్పోతున్నట్లు తెలుస్తున్నది. విశ్వవిద్యాలయాల వీసీలపై తరచూ ఆరోపణలు వస్తుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. వారి నియామకాల సమయంలో ఉదాసీనంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని విద్యావేత్తలు, విద్యార్థి నాయకుల అభిప్రాయం. ఉపకులపతుల నియామకం కోసం 2021లో జరిగిన సెర్చ్ కమిటీల సమావేశాల సమయంలోనే పలువురి పేర్లపై ఆరోపణలు వచ్చాయి. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో మూడేళ్లపాటు ఓ ఆచార్యుడి గైడ్ షిప్ విశ్వవిద్యాలయం రద్దు చేసింది. ఆ విషయం సర్కారు దృష్టికి వెళ్లినా ఆయన్ను ఒక వర్సిటీకి ఉపకులపతిగా నియమించారు. ఇప్పుడు ఆయనే ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మరికొందరు రాజకీయ నాయకుల సిఫార్సుతో వీసీలుగా నియమితులయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ప్రొఫెసర్‌గా పదేళ్ల అనుభవం లేని వారిని, గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, నిబంధనల ప్రకారం ఎక్కువ వయస్సు ఉన్నవారికి, మొదటి దఫాలో పెద్దగా పనిచేయకున్నా మళ్లీ రెండోసారి ఇవ్వడం లాంటి అంశాలే వారి నియామక ప్రక్రియ ఎలా జరిగిందో అర్థమవుతుంది. రాష్ట్రంలో రెండో అతిపెద్దదయిన కాకతీయ విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆచార్యుడుని రిజిస్ట్రార్ కొనసాగిస్తుండడం విమర్శలకు తావిచ్చింది. ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పొడిగిస్తూ సర్కారు జీవో ఇవ్వడం విడ్డూరం. ఇంతకుముందు ఎప్పుడూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్రాంత ఆచార్యుడిని రిజిస్ట్రార్‌గా నియమించిన దాఖలాలు లేవు. కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకుల మీద కక్ష్యసాధింపు చర్యలు జరుగుతున్నాయని స్వయంగా అధ్యాపకుల సంఘం వినతులు ఇవ్వడం విచారకరం. తమ అనుమతి లేకుండా ఏ ఒక్క ఉద్యోగినీ నియమించరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, కొద్ది రోజుల క్రితం జెన్టీయూహెచ్‌లో పొరుగు సేవలకింద పలువురిని నియమించడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు కళాశాలలు స్వయం ప్రతిపత్తి దిశగా అభివృద్ధి చెందాలని యూజీసీ చెబుతుండగా, ఈ వర్సిటీలో ఓ విభాగానికి అటానమస్ హోదా రద్దు చేసి ఇంజినీరింగ్ కళాశాలలో విలీనం చేయాలన్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. వర్సిటీ పరిధిలో డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లను పదవీకాలం ముగియకముందే మారుస్తూ ఉన్నారన్న రిజిస్ట్రార్ పదవీకాలాన్ని తరచూ పొడిగిస్తుండడం గమనార్హం. వర్సిటీలో పలు నిర్ణయాల అమలులో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. బాసర ఆర్జీయూకేటీలో భోజనం బాగుండటం లేదని, మెస్ గుత్తేదారును మార్చాలని తొమ్మిది నెలల క్రితం విద్యార్థులు ఆందోళన చేశారు. వారం రోజుల్లో కాంట్రాక్టు రద్దుచేస్తామని అప్పట్లో వీసీ ప్రకటించారు. తర్వాత ఐటిమంత్రి సైతం ఆరా తీశారు. అయినా ఇప్పటికీ పాత కాంట్రాక్టర్లే కొనసాగుతున్నారు. ఇటీవలి వరకు డైరెక్టరు రూ.5 లక్షల వరకు చెక్ పవర్ ఉండేది. కొన్ని రోజుల క్రితం దాన్ని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ఫీజును రూ.2,500 నుంచి ఏకంగా ఇప్పుడు రూ.25వేలు పెంచడం విమర్శలకు తావిచ్చింది. పరిశోధన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఫెలోషిప్‌లు ఇవ్వడానికిబదులు, పేద విద్యార్థులు పరిశోధనకు దూరం చేసేలా అధిక ఫీజులు పెంచడం సరికాదని విద్యార్థుల అభిప్రాయం. శాతవాహన వర్సిటీ ఉపకులపతి రాగానే 12-బి స్టేటస్ తీసుకురావడంలో కృషి చేసినా అక్కడ కూడా క్రీడా విభాగంలో ఒక అధ్యాపకుని ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం జరిగిందని, ఆయనను తొలగించాలని విద్యార్థి సంఘాలు ఆయనను తొలగించాలని విన్నవించినా ప్రయోజనం లేదు. ఆయన పదవీ విరమణ పొందినా ఇప్పటికీ ఆయన పెత్తనమే నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనివర్సిటీలను అభివృద్ధి చేయమని పలు వివాదాలు ఉన్నప్పటికీ వారి పనితనంతో యూనివర్సిటీలు అభివృద్ధి చేస్తారని ప్రభుత్వం నియమిస్తే ఇష్టం వచ్చినట్లు ఉపకులపతులు ప్రవర్తిస్తున్న తీరు విద్యార్థులకు, అధ్యాపకులకు నచ్చటం లేదు. వారి గుణాత్మక నిర్ణయాలు, పరిపాలన అనుభవం, మాత్రమే యూనివర్సిటీకి దోహదపడతాయి. రెండు సంవత్సరాలు పూర్తి అయిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలను ఉపకులపతులు కృషి చేయట్లేదు. కొత్త కోర్సుల ప్రస్తావన లేదు. ఉన్న కొన్ని కోర్సుల నిర్వహణ కూడా సరిగా లేదు. సకాలంలో పిహెచ్‌డి ప్రవేశాలు కూడా చేయట్లేదు. పిజి.పిహెచ్‌డి శాస్త్రీయ బద్ధంగా లేకుండా, ఫీజులను అధికంగా పెంచారు. ఇలా చాలా వివాదాల్లో ప్రస్తుత ఉపకులపతులు సమయాన్ని వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ఉపకులపతులు అందరు యూనివర్సిటీల అభివృద్ధికై, అంతర్జాతీయ గుర్తింపులకై, విద్యార్థులు ఉపాధి, నైపుణ్యాల పెంపుకై కృషి చేయాలి. కనీసం మిగిలిన యేడాది పదవీకాలంలో అయినా వర్సిటీలలో వివాదాలకు తావులేకుండా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ఢిల్లీలో రెజ్లర్ల నిరసనపై పోలీసుల అణిచివేత

## మహాప్రదర్శన నిర్వహిస్తున్న రెజ్లర్లను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీస్, ఘాజీపూర్ సరిహద్దు వద్ద రైతునేతల అడ్డగింత





**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనానికి రెండు కిలో మీటర్లలోపే 35 రోజులుగా నిరవధిక నిరసన చేస్తున్న మహిళా రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. కొత్త పార్లమెంటుభవనం ప్రారంభోత్సవ సందర్భంలోనే టాప్ రెజ్లర్లు వినేష్ పోగట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పూనియా వంటివారు పార్లమెంటు భవనం వైపునకు ప్రదర్శన నిర్వహించేందుకు ముందుకు రావడంతో పోలీసులు వారిని నిబంధనలు ఉల్లంఘించారని అడ్డుకున్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ గేమ్స్ మెడల్ విజేతలు ఛాంపియన్లను సైతం పోలీసులు పట్టుకుని లాక్కుంటూ వెళ్లి బస్సుల్లో కుక్కారు. అథ్లెట్లు అందరూ కలిసి మహిళా సమ్మాన్ మహాపంచాయత్ నిర్వహించేందుకు నిర్ణయించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ అధికార బిజెపి ఎంపి కూడా అయిన సింగ్‌పై మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నాడని, అనేకమంది మహిళా అథ్లెట్లు ఇతని దాష్టీకాలకు బలయ్యారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలపైనే దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు కూడా నిర్వహించి బ్రిజ్‌భూషణ్‌ను ముందు అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది.

జంతర్‌మంతర్‌వద్ద ఢిల్లీపోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంచేసారు. నిరసన తెలుపుతున్న ప్రాంతంలో మహాపంచాయత్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నారన్న సమాచారంతో మరింతగా భద్రతపెంచారు. అయితే రెజ్లర్లు మాత్రం తమ నిరసనప్రదర్శనను కొనసాగించేందుకు ముందుకు రావడంతోపోలీసులకు రెజ్లర్లకు మధ్య వాగ్వాదంపెరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. వినేష్ ఫోగట్, సంగీతాఫోగట్‌లు భద్రతా బారికేడ్లను దాటుకుని ముందుకు వచ్చే ప్రయత్నంచేసారు. మొత్తం అందరినీ బస్సుల్లోకి ఎక్కించి అక్కడినుంచి తరలించామని, పరిస్థితి ప్రశాంతంగానే ఉందని ఢిల్లీ శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ పేర్కొన్నారు. అథ్లెట్లను అందరినీ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను అదుపులోకి తీసుకున్నామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణ తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గతనెల 23వ తేదీనుంచి రెజ్లర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నప్పటినుంచి పోలీస్ అధికారులు ఆ నిరసన ప్రాంతాన్ని క్లియర్‌చేయాలని శతవిధాలా ప్రయత్నించారు. పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 20 ప్రతిపక్ష పార్టీలనాయకులు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు.

పోలీసుల అణిచివేత చర్యలు, దమననీతి వంటివి తమ నిరసనను అడ్డుకోలేవని, తమ నిరసన మరింతగా కొనసాగిస్తామని ప్రకటించారు. ఇదిలా ఉంటే ఘాజీ పూర్ సరిహద్దు వద్ద రెజ్లర్ల మహాపంచాయత్‌కు మద్దతుగా వస్తున్న కిసాన్‌నేత రాకేష్ తికాయత్ మరికొందరిని అడ్డుకున్నారు.

వారందరినీ ఢిల్లీకి వచ్చేందుకు అనుమతించలేదు. రెజ్లర్ల నిరసనను బలవంతంగా అణిచివేత చర్యలకు పాల్పడుతున్న పోలీస్ చర్యలపై సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్‌ఏచూరి, ఎఐసిసిప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, ఇతర విపక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 400, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,49,89,744

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 400 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,744కిచేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,908మంది కోలుకోగా 4972 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,864కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,152కి చేరగా, 80,20,262మంది వరకు కోలుకున్నారు. 1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,864కి చేరింది. అందులో 68,31,994మంది కోలుకున్నారు. 71,927మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,88,265కి చేరింది. అందులో 40,47,779మందికోలుకున్నారు. 40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,475కి చేరింది. అందులో 35,72,315మంది కోలుకున్నారు. 38,079 మంది మరణించారు.

## మూడేళ్ల పరిమితితో రాహుల్‌కు పాస్‌పోర్టు జారీ

### నేడు అమెరికా పయనం

**న్యూఢిల్లీ, మే 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి స్థానిక కోర్టు నిరభ్యంతర ధ్రువపత్రం జారీచేసిన రెండు రోజుల తర్వాత ఆదివారం కొత్త ఆర్డినరీ పాస్‌పోర్టు అందుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టు జారీ చేస్తున్నట్లు పాస్‌పోర్టు కార్యాలయం ఆదివారం ఉదయం హామీ ఇచ్చింది. మధ్యాహ్నంలోల్లా రాహుల్ పాస్‌పోర్టు అందుకున్నారని కార్యాలయం అధికారులు తెలిపారు. మూడు నగరాలపర్యటన నిమిత్తం అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకు సోమవారం సాయంత్రం వెళ్లడానికి రాహుల్‌గాంధీ సిద్ధమయ్యారు. తాను ఎంపీగా కొనసాగినప్పుడు తనకు జారీ చేసిన పాత దౌత్య పాస్‌పోర్టును రాహుల్‌గాంధీ సరెండర్ చేసిన తర్వాత సాధారణ పాస్‌పోర్టు కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు. మోడీ ఇంటిపేరుకు సంబంధించి రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దాఖలైన పరువునష్టం కేసులో గుజరాత్‌కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించి రెండేళ్ల శిక్ష విధించ తదనంతరం ఆయన ఎంపీగా అనర్హులైన విషయం తెలిసిందే. శాన్‌ఫ్రాన్సిస్కో పర్యటనలో భాగంగా ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలోని విద్యార్థులతో రాహుల్‌గాంధీ సంభాషిస్తారు. అలాగే అక్కడ నిర్వహించే మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. వాషింగ్టన్ డీసీలోని మేధావులు, చట్టసభ్యులతో రాహుల్‌గాంధీ సమావేశాలు నిర్వహిస్తారు. అమెరికాలో వారం రోజులపాటు సాగే పర్యటనలో భాగంగా భారతీయ అమెరికన్‌లనుద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించే అవకాశం ఉంది. అలాగే చట్టసభ్యులతో, మేధావులతో, వాల్‌స్ట్రీట్ అధికారులతో, యూనివర్సిటీ విద్యార్థులతో భేటీ కానున్నారు. వచ్చే నెల న్యూయార్క్‌లో భారీ బహిరంగసభలో పాల్గొనడంతో రాహుల్‌గాంధీ పర్యటన ముగియనున్నది. న్యూయార్క్‌లోని జేవిట్స్ సెంటర్‌లో ఈ భారీ బహిరంగసభ జరగనున్నది. రాహుల్‌గాంధీకి పదేళ్లకు బదులు మూడేళ్ల కాలానికి సాధారణ పాస్‌పోర్టు జారీకి సంబంధించి శుక్రవారం ఢిల్లీలోని కోర్టు నిరభ్యంతర సర్టిఫికెట్ మంజూరు చేసింది. పాస్‌పోర్టుకాలపరిమితిపై బిజెపి నేత సుబ్రమణియన్‌స్వామి లేవనెత్తిన అభ్యంతరం దృష్ట్యా రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టు పదేళ్లకు బదులుగా మూడేళ్లకే ఇచ్చారు. నేషనల్ హెరాల్డ్ కేసు పెండింగ్‌లో ఉన్నందున, దీనికి సంబంధించి రాహుల్‌గాంధీ కోర్టుకుక్రమం తప్పకుండా స్వయంగాగానీ, ఆయన న్యాయవాది కాని హాజరుకావాల్సి ఉన్నదని, కేసు విచారణకు ఆటంకం కాని, ఆలస్యం కాని కాకూడదని కోర్టు పేర్కొంది. కాగా, ఈ కేసులో సుబ్రమణియన్‌స్వామి ఫిర్యాదుదారుడు కాగా రాహుల్‌గాంధీ నిందితుడు. మామూలుగానైతే సాధారణ పాస్‌పోర్టు పెద్దవాళ్లకు పదిసంవత్సరాల కాలపరిమితికి జారీ చేస్తారు. రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఖాళీ అయినట్లు గత మార్చి 24న ప్రకటించారు. రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసు దాఖలై ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష పడటంతో లోక్‌సభ సభ్యత్వానికి ఆయన అనర్హుడైన సంగతి విదితమే. కాగా, తను పాస్‌పోర్టు నిమిత్తం నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ మంగళవారం రాహుల్‌గాంధీ కోర్టును ఆశ్రయించారు.



## ప్రపంచదేశాల్లో 76.69 కోట్లకు చేరిన వైరస్ రోగులు

### 69.36 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 28:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకూ 76.69 కోట్లమందికికరోనాసోకి వారిలో 69.36 లక్షలమంది చనిపోయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు చెపుతున్నాయి. ఇప్పటివరకూ చూస్తే 1335కోట్ల 52 లక్షల 64 వేల 024 డోసులు టీకాలు వేసినట్లు సంస్థ వెల్లడించింది. కాగా కొత్తగా 2,65,656 కేసులు వెలుగులోకి వచ్చాయి. యూరోప్ దేశాల్లో 27,64 కోట్లకేసులు వెలుగులోకిరాగా పశ్చి పసిఫిక్ దేశాల్లో 20.37 కోట్లకేసులు నమోదు అయ్యాయి. ఉత్తర,దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 19.27 కోట్లవరకూ కేసులు వెలుగులోకి రాగా ఆగ్నేయాసియా దేశాల్లో 6.12కోట్లకేసులు నమోదయ్యాయి. తూర్పుమధ్యధరా ప్రాంత దేశాల్లో ఇప్పటివరకూ 2న33,74,172 కేసులునమోదయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. ఇక ఆఫ్రికా దేశాల్లో మొత్తం 95,30,267 కేసులు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇవన్నీ కూడా ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ కేంద్రాలనుంచి సేకరించిన గణాంకాలే. ఇక అమెరికా పరంగాచూస్తే ఇప్పటివరకూ 10.34కోట్లకేసులు వెలుగులోకి వచ్చాయి. అదే చైనాలోఅయితే ఆదేశం చూపిస్తున్న లెక్కలప్రకారం 9.92 కోట్లకేసులున్నట్లు తేలింది. భారత్‌లో 4,50 కోట్లకేసులు వెలుగులోకి రాగా మరణాలు 5,31,843వరకూ నమోదయ్యాయి. అలాగే ఫ్రాన్స్‌లో 3.90కోట్ల కేసులు, జర్మనీలో అయితే 3.84కోట్లకుపైగా నమోదయినట్లు వెల్లడించింది. ఇక బ్రెజిల్‌లో కూడా3.75కోట్ల కేసులు వెలుగులోకివచ్చాయి. జపాన్‌లో 3.38కోట్లు, కొరియాలో 3.15కోట్లు, ఇటలీలు 2.58కోట్లు, బ్రిటన్‌లో 2.46 కోట్లు, రష్యా సమాఖ్యలో 2.29కోట్లు, తుర్కియేలో 1.70 కోట్లవరకూ కేసులు నమోదయినట్లు వెల్లడించింది.

## ఆడపిల్ల పుట్టిందని ఏనుగుపై ఊరేగింపు

### ఆకుటుంబంలో సంతోషాల సంబరం



**కొల్హాపూర్, మే 28:** తమ కుటుంబంలో 35 సంవత్సరాల తర్వాత ఆడపిల్ల పుట్టిందని, లక్ష్మీదేవితో సమానమని చెపుతూ ఆ కుటుంబంమొత్తం అంగరంగ వైభవంగా వేడుకలునిర్వహించింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌జిల్లా పచ్‌గావ్‌లోనివసించే గిరీష్‌పాటిల్‌కు ఐదునెలల క్రితం కూతురుపుట్టగా ఆయన సంతోషంతో పట్టలేకపోయారు. ముద్దుగా ఆమెకు ఐరా అని పేరుపెట్టుకున్నాడు. 35ఏళ్లుగా తమ కుటుంబంలో ఆడసంతానమే లేదని, అటువంటిది ఇపుడు బాలిక జన్మించడంతో తన బిడ్డను ఇంటికి ఆహ్వానించేందుకు ఘనంగా ఏర్పాట్లుచేసాడు. అంతేకాకుండా ఏనుగు అంబారీపై ఊరేగింపుగా ఇంటికి తీసుకువచ్చాడు. డప్పు వాయిద్యాలమధ్య తన బిడ్డను అందరికీ చూపిస్తూ ఘనంగా గిరీష్‌పాటిల్ తీసు కువచ్చాడు. ఎంతోకాలంగా ఆడపిల్ల కోసం తమ వంశం ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. ఇంతకాలం తర్వాత తమకు ఆడపిల్ల పుట్టడం ఎంతో సంతోషం కలిగించిం దన్నారు. ఆడపిల్ల పుట్టిందంటే ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో వివక్ష కొనసాగుతూనే ఉంది. ఆడబిడ్డ కడుపులో ఉందని తెలియగానే బలవంతంగా అబార్షన్లు చేయిస్తున్న వారు కూడా లేకపోలేదు. అలాంటి తరుణంలో తన ఇంటికి వారసురాలిగా వచ్చిన బాలికను భారీ ఊరేగింపుతో ఇంటికి తీసుకు వచ్చిన వైనం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## 12న పాట్నాలో ప్రతిపక్షాల ఐక్య సమావేశం



**న్యూఢిల్లీ, మే 28:** ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో సమావేశం అయి 2024 సార్వత్రిక ఎన్నికలకుగాను ఒక నిర్దిష్టమైన వ్యూహం రూపొందించేందుకు నిర్ణయించాయి. సుమారు 18కిపైగా భావసారూప్యత కలిగిన ప్రతిపక్షాలు ఈ మహాసభకు హాజరవుతారని అంచనా. అయితే ఇది కేవలం సన్నాహక సమావేశం మాత్రమేనని, తర్వాత ప్రధాన కూటమి సమావేశం జరుగుతుందని ఒక పార్టీ నేత తెలిపారు. మొత్తం 20 మందిప్రతిపక్ష పార్టీలు సమైక్యంగా కొత్తపార్లమెంటుభవనం ప్రారంభోత్సవాన్ని బ్యాయ్ కాట్‌చేసాయి. పార్టీలన్నీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా ప్రారంభోత్సవంజరిపించలేదని, దేశ ప్రథమ మహిళచేతులమీదుగానే ప్రజాస్వామ్య వ్యవస్థకు కేంంద్రం అయిన పార్లమెంటు ప్రారంభోత్సవం జరిపించాల్సి ఉండగా మోడీ ప్రారంభోత్సవం చేయడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. రాష్ట్రపతి ఒక్కరే ప్రభుత్వం, విపక్షాలు, ప్రతి దేశ పౌరుని రూపంలో ఆమె నిలుస్తారని భారత ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతి ఉంటారని గుర్తుచేసారు. ఆమె చేత పార్లమెంటు భవనం ప్రారంభిస్తే ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపితం అయ్యేదని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రధాన ప్రతిపక్షాలన్నింటితోనే భేటీ అయి విపక్ష ఐక్యతకు కృషిచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాట్నాలోనే తొలుత సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నితీష్ ఖర్గేతోపాటు రాహుల్ గాంధీని కూడా ఢిల్లీలో కలుసుకున్నారు. మమతా బెనర్జీ, అరవింద్‌కేజ్రీవాల్, సమాజ్‌వాదిపార్టీలు కాంగ్రెస్‌పార్టీ పట్ల కొంతమేర విముఖంగా ఉంటే మమతా బెనర్జీ ఎవరికివారు సొంత వ్యూహంతో వెళ్లేందుకు అంగీకరించారు. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ కూడా బిజెపిని 2024లో కట్టడిచేసేందుకు సమైక్యంగా ముందుకు కదలాలని నిర్ణయించారు. రాష్ట్రాల్లో తమ పార్టీలను గెలిపించుకోవడం, ఆపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 200కిపైగా స్థానాలు సాధించేటట్లు కృషిచేయడం వంటి అజెండాతో ముందుకువస్తున్నారు.

## మణిపూర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

### 40మంది హతమయినట్లు సిఎం వెల్లడి

**ఇంఫాల్, మే 28:** మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండలో పారామిలిటరీ దళాలకు మిలిటెంట్లకు మధ్య పోరాటం ఉధృతం అయింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గడచిన ఎనిమిది గంటల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ 40 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదులు ఎం16, ఎకె47 తుపాకులు, స్నిపర్ తుపాకులతో పౌరులపైకి విజృంభిస్తున్నారని, అనేకగ్రామాల్లోకి ప్రవేశించి ఇళ్లను తగుల బెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను ఉపేక్షించదని కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్మీ, ఇతర పారామిలిటరీ సాయంతో అణిచివేస్తామన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారాన్ని బట్టి 40 మంది ఉగ్రవాదులు హతమయినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. నిరాయుధులైన పౌరులపై మిలిటెంట్లు కాల్పులు జరుపుతున్నారని సింగ్ అన్నారు. కేంద్రం సాయంతో నడుస్తున్న మణిపూర్‌ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేసే కుట్రలోభాగంగానే ఉగ్రవాదులు ఈఘాతుకాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే అల్లర్లలో ఆం దోళనకారులు ఏకకాలంలో ఐదు ప్రాంతాల్లో విధ్వంసాన్ని సృష్టించినట్లు అధికా రులు వెల్లడించారు. సెక్మాయి, సుగ్ను, కుంబి, ఫాయేంగ్; సెరోవు ప్రాంతాల్లో తుపాకులమోత మోగుతున్నదన్నారు. వీధుల్లో గుర్తుతెలీని శవాలు పడి ఉన్నాయి. సెక్మాయిలో తుపాకులపోరు ముగిసిందని ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు పారా మిలిటరీ దళాలుప్రకటించాయి. ఫేయెంగ్‌ప్రాంతంనుంచి తీవ్రంగా గాయపడిన బాధితులు పది మంది తమ కేంద్రానికి వచ్చినట్లు రిమ్స్ డాక్టర్లు తెలిపారు. ఇంఫాల్ లోయ సరిహద్దుల్లో గడచిన రెండురోజులుగా మిలిటెంట్లు హద్దుమీరుతున్నారని అన్నారు. శాంతిచర్చలను ప్రారంభించేందుకు కేంద్ర సహాయ మంత్రి నిత్యానందరాయ్ మణిపూర్‌లో బసచేసిన సమయంలోనే ఈదాడులు విధ్వంసం జరిగాయి. మరోపక్క కేంద్రహోంమంత్రి అమిత్‌షా తాను మణిపూర్‌లోనే బసచేసి శాంతిస్థాపనకు కృషిచేస్తానని, ఇరుపక్షాలతో చర్చలు జరుపుతానని ప్రకటించారు. ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే కూడా మణిపూర్‌కు వెళ్లారు. రెండురోజులపాటు అక్కడే ఉండి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. మైయితీలు, కుకీ గిరిజన జాతులమధ్యనే ఈ ఉధృత పోరాటం జరుగుతోంది. మైతీలు తమను ఎస్‌టిల్లోనే చేర్చాలని సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. ఈనెల 3వ తేదీనుంచి నిర్వహిస్తున్న నిరవధిక ఆందోళనలో ఇప్పటివరకూ 70 మంది చనిపోయారు. గడచిన 25 రోజులుగా మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసారు.





## సినీ,రాజకీయరంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర

### సామాజిక సమానత్వం కోసం పరితపించిన సావర్కర్: మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 28:** ప్రధానిమోడీ నెలవారీగా నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. రాజకీయాల్లో, సినీపరిశ్రమలో అద్భుతమైన ప్రతిభతో చెరగని ముద్రవేసారని కొనియాడారు. మరోవైపు వీరసావర్కర్ సేవలగురించి కూడా మోడీ ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా సామాజిక సమానత్వంకోసం సావర్కర్‌చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. యువ సంగమం పేరుతో విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమంపై మోడీ మాట్లాడారు. ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి అని రెండు తెలుగు రాష్ట్రాల్లోను పలుప్రాంతాల్లో ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నారని చెపుతూ ప్రధాని మోడీ తన 101వ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ ప్రత్యేకతలను ప్రస్తావించారు. బహుముఖ ప్రజ్ఞతో తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా నిలవడమే కాకుండా కోట్లాదిప్రజల హృదయాలను కూడా గెలుచుకున్నారని చెప్పారు. తన నటన ఆధారంగా అనేక చారిత్రక పాత్రలకు జీవం పోసారు. భగవాన్‌శ్రీకృష్ణుడు, శ్రీరాముడు లాంటి అనేకపాత్రలలో ఎన్టీఆర్ నటనని ప్రజలు ఎంతగానో ఇష్టపడ్డారన్నారు. ప్రజలు ఇప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటారని వివరించారు. ఎన్టీఆర్ సినీరంగంతోపాటు రాజకీయాల్లోను తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని మోడీ ప్రశంసించారు. ప్రజల నుంచి ప్రేమ ఆశీర్వాదాలుపొందారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షల ప్రజల హృదయాలను ఏలిన ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నట్లు మోడీ తెలిపారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం వచ్చే 25 ఏళ్లు చాలా కీలకమని మోడీ చెప్పారు. మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ చూసేందుకు ప్రపంచదేశాల్లో ప్రజలు ఆసక్తి చూపించారని, న్యూజిలాండ్‌లో వందేళ్ల వృద్ధురాలు తన ఫోటోను ఆశీర్వదించారని గుర్తు చేసారు. ప్రజలనుంచి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా వచ్చిన అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో కొత్త వస్తుప్రదర్శన శాలలు, స్మారక చిహ్నాలనునిర్మించామని స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పోరాటాలను వివరించే పది కొత్తప్రదర్శన శాలలు ఏర్పాటుచేయనున్నట్లుమోడీ తెలిపారు. గురుగ్రామ్‌లో ఉన్న మ్యూజియంలో కెమేరాలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇండియన్ మెమరీ ప్రాజెక్టు 2010లో స్థాపించారని గుర్తుచేసారు. ఇది ఒక రకమైన ఆన్‌లైన్ మ్యూజియంగా ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు మ్యూజియంల గురించి మోడీ ప్రస్తావించారు. కొత్తపార్లమెంటు ప్రారంభోత్సవం వేళ ఇటు మన్‌కీబాత్ ప్రసారం కూడా ప్రత్యేక ఆసక్తిని నింపింది.

## జూన్ 10 తర్వాతే తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు

### 4 రోజుల పాటు ఆలస్యం కానున్న విస్తరణ

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు జూన్ 10వ తేదీ తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. ఈ తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించగానే రుతుపవనాలు పూర్తిగా విస్తరించడానికి మరో మూడు, నాలుగు రోజులు పట్టనున్నాయి. ఈ లెక్కన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు వ్యాపించి పూర్తి స్థాయిలో వర్షాలు పడేందుకుగాను జూన్ 13వ తేదీ వరకూ సమయం పట్టే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అప్పటి వరకూ ఎండల తీవ్రత ఉంటుందని స్పష్టం చేస్తోంది. కాగా సాధారణంగా ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 1వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు తీరాన్ని తాకనున్నాయి. అయితే ఈ సారి కాస్త ఆలస్యంగా జూన్ 4వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే ఈ సారి నైరుతి రుతుపవనాలు 4 రోజుల పాటు ఆలస్యం కానున్నాయి. కేరళ నుండి ముందుగా గోవా వైపు విస్తరిస్తూ తదుపరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రుతుపవనాలు రానున్నాయి. అందుకు ఒక వారం పడుతోంది. ఈ లెక్కన జూన్ 10వ తేదీ తదుపరే తెలుగు రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాల ఆగమనం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



## ఉక్రెయిన్ రాజధానిపై రష్యా డ్రోన్ దాడులు

**క్కీవ్,మే 28:** ఏడాదిన్నరకాలంగా ఉక్రెయిన్‌పై దండయాత్ర నిర్వహిస్తున్న రష్యా ఇపుడు తాజాగా రష్యారాజధానిపై డ్రోన్లతో దాడులునిర్వహిస్తోంది. ఆదివారం ఉక్రెయిన్ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో రష్యా ఏకంగా రాజధానిపైనే డ్రోన్లతో దాడులు, వైమానిక దాడులునిర్వహిస్తోంది. ఈనెలలోనే 14వ పర్యాయం క్కీవ్‌పై దాడులకు ఉపక్రమించింది. వైమానిక రక్షణ వ్యవస్థలతో ఈ విరివిగా దాడులు జరిపింది. సుమారు 40 డ్రోన్లు క్కీవ్ రాజధానినగరంపై ప్రయోగించినట్లు సమాచారం. ఒక వ్యక్తి ఈ దాడుల్లో చనిపోయాడని కూడా ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. 1541 ఏళ్లక్రితం అధికారికంగా ఈ దేశం ఆవిర్భావ దినోత్సవాన్ని జుపుకుంటున్న ఆదివారం రోజే రష్యా ఈ దాడులకు ఉపక్రమించడంపై ఉక్రెయిన్ తీవ్రనిరసన ప్రకటించింది. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వీధుల్లో ర్యాలీలు, జాతరలు, ప్రత్యేక వస్తుప్రదర్శనలు ఏర్పాటుచేసారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఆదేశ వైమానిక దళాలు అతిపెద్దడ్రోన్ దాడులను నిర్వహించినట్లు క్కీయవ్ మిలిటరీ ప్రతినిధి సెర్హీ పాప్‌ఖో వెల్లడించారు. ఇరాన్‌తయారీ షహీద్‌డ్రోన్లను ఈ దాడుల్లోప్రయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మానవ రహిత డ్రోన్‌దాడులతో మన శతృవు మనల్ని పలకరించి అభినందిస్తోందని పాప్కో టెలిగ్రామ్ ఛానల్‌లోమాట్లాడుతూ విమిర్శంచారు. అనేక మార్గాల్లో ఈదాడులు నిర్వహించారని, వైమానికరంగపరంగా పూర్తిస్థాయిలో హెచ్చరికలు జారీచేసామని రష్యా వైమానిక డ్రోన్ దాడులు ఐదు గంటలపాటు కొనసాగాయని చెప్పారు. మేయర్ విటాలి క్లిట్చికో మాట్లాడుతూ 41 ఏళ్ల మిలిటరీ పాలన కేంద్రంలో పనిచేస్తున్న ఒకరు చనిపోయారని, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయినట్లు తెలిపారు. క్కీవ్‌ప్రాంతంలోని అనేక జిల్లాలు రాత్రివేళల్లో జరుగుతున్న ఈ దాడులతో తీవ్ర ఇబ్బందులు పాలయ్యాయని, మూడు మిలియన్ల జనాభాకు మించి ఉన్న జిల్లాలపైనే శతృవు దాడులుచేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ శకలాలు పడటంవల్ల తొమ్మిది అంతస్తుల భవనంనుంచి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని క్కీవ్ మిలిటరీ అధికారులు వెల్లడించారు.

## మరికొన్ని రైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని రైలు సర్వీసుల గడువును పొడిగించింది. హైదరాబాద్ నుంచి రక్సాల్ వెళ్లే నెంబర్07051 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 03, 10, 17, 24 తేదీల్లో ప్రతి శనివారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరుతుంది. రక్సాల్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07052 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్‌రైలు జూన్ 06,13,20,27 తేదీల్లో ప్రతి మంగళ వారాల్లోను, సికింద్రాబాద్‌నుంచి దాణాపూర్ వెళ్లే నెంబర్ 07419 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 03,10,17,24 తేదీల్లో ప్రతి శనివారాల్లోనూ, దాణాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07420 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 05,12, 19, 26తేదీల్లో ప్రతి సోమవారాల్లో నిర్ణీత సమయంలో బయల్దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

## రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా

### గంటకు 131 బిలియన్ కిలో వాట్ వినియోగం

### పెరిగిన ఉష్ణోగ్రతలతో రాష్ట్రాల్లో డిమాండ్

### గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డేటా వెల్లడి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అదే స్థాయిలో రాష్ట్రాల్లో విద్యుత్‌కు డిమాండ్‌ఏర్పడింది. దీంతో పవర్ పవర్ ఎక్స్ఛేంజ్‌లో రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్ మేరకు దేశ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం విద్యుత్ సరఫరా గంటకు దాదాపు 131 బిలియన్ కిలో వాట్ చొప్పున సరఫరా చేసినట్లు గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా యొక్క డేటా వెల్లడించింది. దీనికి సంబంధించిన నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుండి వచ్చిన వివరాలను క్రోడీకరించిన మీదట ఈ విషయాలు వెలుగు చూశాయి. విద్యుత్ ప్రసార నెట్ వర్క్ దాదాపుగా రికార్డు స్థాయిలో విద్యుత్‌ను సరఫరా చేసింది. అయితే రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్‌ను అధికమించేందుకు కొంత గ్యాస్ ఆధారిత ఉత్పత్తి ఉపయోగపడిందని తెలిపింది. కానీ దేశంలోని చాలా ప్రాంతాలు ముందస్తుగా ఉష్ణోగ్రతలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు గత సంవత్సరం ఇదే సమయంతో పోల్చితే గంటకు మొత్తం 2.3 బిలియన్ కిలో వాట్ కంటే -1.8 శాతం ఎక్కువ తగ్గిందని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ డేటా పేర్కొంది. ముఖ్యంగా జన సాంద్రత ఎక్కువగా ఉన్న ఉత్తర మైదానంలో, న్యూఢిల్లీలోని తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సగటున 28.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఇది ఏడాది క్రితం ఇదే సమయానికి 33 సెల్సియస్‌తో పోలిస్తే గరిష్ట విద్యుత్ లోడ్ తగ్గినట్లయింది. కాగా అదే సమయంలో పెరిగిన డిమాండ్ మేరకు అదనపు ఉత్పత్తి సౌర క్షేత్రాలు, బొగ్గు ఆధారిత జనరేటర్ల (థర్మల్ పవర్ స్టేషన్లు) ద్వారా విద్యుత్ అందించినట్లు తెలియచేసింది. ఈ పెరుగుదలలు జల విద్యుత్ జనరేటర్లు, గ్యాస్ ఫైర్డ్ యూనిట్ల నుండి తగ్గిన ఉత్పత్తిలో కొంత భాగాన్ని భర్తీ చేయడంలో సహాయ పడినట్లు స్పష్టం చేసింది. గత సంవత్సరంతో పోలిస్తే గ్యాస్ ఫైర్ జనరేషన్ కూడా కొద్దిగా తగ్గింది. మార్చి నెలతో పోలిస్తే గంటకు 0.5 బిలియన్ కిలో వాట్ కంటే ఎక్కువ పెరిగిందని వెల్లడించింది. కానీ తక్కువ సగటు ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ గత సంవత్సరంతో పోలిస్తే గరిష్ట డిమాండన 4.2 శాతం పెరుగుదల నమోదైంది. మరోపక్క బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు 13 రోజుల వినియోగానికి సమానమైన నిల్వలను కలిగి ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి కంటే 8రోజులు పెరగడం విశేషం. ఇందుకు అనుగుణంగా దేశీయ బొగ్గు ఉత్పతనఇత 2023 మొదటి నాలుగు నెలల్లో 35 మిలియన్ టన్నులు చొప్పున 10 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. రైల్, రోడ్డుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పంపించే బొగ్గు రవాణా 5 శాతం పెరుగుదలతో 12 మిలియన్ టన్నులకు పెరిగింది.

# టిడిపిలో నారా లోకేష్ ప్రకటన ప్రకంపనలు

## చేతులెత్తిన వారికే టికెట్లు అని నేను చెప్పలేదు , పలువురు నేతల్లో నిరాశ



జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విస్తరింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల రుణం తీర్చుకునేందుకు ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, పేదరిక నిర్మూలనకు అంకితమైన మహానాయకుడు, బడుగువర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా శ్రమించిన యుగపురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంటూ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతోపాటు పలువురు పార్టీ నాయకులు శ్లాఘించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో దేశంపార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 100వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి భారీ ర్యాలీతో పురవీధుల్లో పచ్చజెండాలతో ఊరేగుతూ మున్సిపల్ కూడలిలోని ఎన్టీఆర్ కాంశ్య విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ పేదలు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, పేదరికాన్ని రూపుమాపేందుకు, బడుగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి అద్వితీయమన్నారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వారికి ఆస్తిహక్కుతోపాటు రాజకీయ రిజర్వేషన్లు కూడా అమలుచేసిన గొప్ప సంస్కర్త ఎన్టీఆర్ అంటూ శ్లాఘించారు. నేడు రాష్ట్రంలో నెలకున్న విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు లాంటి నాయకత్వంలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, నేటి ప్రభుత్వం అప్పులుచేసి గొప్పలు చెప్పుకుంటూ, నిరంకుశంగా, నియంతలా ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు నమోదుచేస్తూ ప్రజాస్వామ్యవ్యవస్థను దిగజారుస్తున్నదని దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేక విధానాలతో కొనసాగుతున్న ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చే వరకు కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాగా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు శ్రీరాం సాయిప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, కందేటి గీతారాణి, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కొత్తమసు రామారావు, గట్టిడి దుర్గాప్రసాదు, గుంట్ల కృష్ణారావు, రాటకొండ విశ్వేశ్వరరావు, షేక్ అన్వర్, షేక్ అస్లాం, ఎం సురేష్, గుంజ ఏడుకొండలు, మారేపల్లి కౌరి, కలకట అనిల్‌కుమార్, గొంగూర నాగేశ్వరరావు, షేక్ అక్బర్, షేక్ జాఫర్, ముత్తు, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు తదితర అభిమానులు పాల్గొన్నారు.

**అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటన అనంతపురంజిల్లా తెలుగుదేశం పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. నారా లోకేష్ కొందరిని నిరాశ పర్చగా, కొందరిని సంతోషంలో ముంచెత్తుతోంది. ప్రస్తుతం రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం నారా లోకేష్ విలేకర్ల సమావేశంలో రాయలసీమ జిల్లాలో యువగళం పాదయాత్ర సక్సెస్ గురించి వివరించే ప్రయత్నం చేశారు. రాయలసీమ జిల్లాల్లో యువగళం పాదయాత్ర ముగిసిన తర్వాత టీడీపీ అధికారంలోకి వస్తే రాయలసీమకు తెలుగుదేశం పార్టీ ఏం చేయాలన్నది రోడ్ మ్యాప్ ప్రకటిస్తామని నారా లోకేష్ ప్రకటించారు. ఇది బాగానే ఉంది. ఇదే సమయంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ యువగళం పాదయాత్ర సమయంలో కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు, ఇతర టీడీపీ నాయకులను అభినందిస్తూ యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ కొందరు నేతలు చేతులెత్తి కార్యకర్తలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల చేతిని నారా లోకేష్ పైకెత్తి ప్రశంసించిన విషయం అప్పట్లో పత్రికల్లో ఫోటోలు వచ్చాయి. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వచ్చే ఎన్నికల్లో వారికే టికెట్లని అందరూ అనుకున్నారు. చేతులు పైకెత్తిన టీడీపీ ఇన్‌చార్జ్‌లకు టికెట్లు దక్కుతాయని, అభిమానులు, అనుచరులు సంతోష పడ్డారు. అయితే నారా లోకేష్ తాజా ప్రకటనతో అలాంటి నాయకులకు నిరాశ కలిగింది. ఇంకా టికెట్లు ఆశిస్తూ తమ చేతులు పైకెత్తిన వారు, వారి అనుచరులు నారా లోకేష్ ప్రకటనతో తెగ సంతోష పడుతున్నారు. అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు పలువురు టీడీపీ నాయకులను చేతులెత్తి నారా లోకేష్ ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి లాంటి కొందరు నాయకుల చేతులెత్తి యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ ప్రజలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. ఈ విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ, ఉమ్మడి అనంతపురంజిల్లాలోనూ, ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల చేతులు ఎత్తి నారా లోకేష్ కార్యకర్తలను ఉత్సాహ పరిచిన విషం తెలిసిందే. ఇదే సమయంలో పెనుకొండ టీడీపీ ఇన్‌చార్జ్ బికె. పార్థసారధి లాంటి కొందరు నాయకుల చేతులను యువగళం పాదయాత్ర సభల్లో నారాలోకేష్ ఎత్తక పోవడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండలో టిడిపి టికెట్టు కోసం బికె.పార్థసారధితోపాటు సవితమ్మ ప్రయత్నిస్తున్నందునే అక్కడ నారా లోకేష్ ఎవరి చేతులు ఎత్తలేదని అప్పట్లో ప్రచారంసాగింది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌తోపాటు మరికొందరు టికెట్టు ఆశిస్తున్నప్పటికీ కొందరి నేతల చేతులను నారా లోకేష్ ఎత్తడం ద్వావారి వారికే టికెట్టు దక్కుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆశించారు. అయితే తాజాగా నారా లోకేష్ ప్రకటనతో ఆ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నారాలోకేష్ పర్యటన అనంతపురం జిల్లాలో పూర్తి అయిన తర్వాత కొందరు టీడీపీ ముఖ్య నాయకులు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకి ఫిర్యాదు చేయడం వల్లే టిడిపి అధి నేత చంద్రబాబునాయుడు ఆగ్రహానికి గురై యువగళం పాదయాత్ర సభల్లో ఎవరి చేతులు ఎత్తవద్దని, ఎవరికి టికెట్టు ఖరారు చేయవద్దని చివరల్లో అన్ని



ఆలోచించి పార్టీ కోసం కష్టపడిన వారికి, గెలుపు గుర్రాలకు టికెట్లు ఇస్తామని టిడిపి అధినేత చెప్పడం వల్లే నారా లోకేష్ ఈ ప్రకటన చేశారని ప్రచారం సాగుతోంది.



హాజ్ యాత్రకు వెళ్తున్న 13 మంది ముస్లింలతో ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నిరకాల ఆటుపోట్లు ఎదురైనా వాటిని ఎదురొడ్డుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను కోరారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఆదివారం కలుసుకున్న ఇంటింటికి రేషన్ సరులకు అందజేస్తున్న 64 వాహనాల సిబ్బంది సిఎం జగన్మోహనరెడ్డి, ప్రభుత్వవిప్ ఉదయభానులకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో ముచ్చటించిన అనంతరం ఉదయభాను విలేకరులతో మాట్లాడుతూ ఐరిష్ విధానం ద్వారా రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని, నియోజకవర్గంలో 64 వాహనాల ద్వారా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ కొనసాగుతుందని అన్నారు. వేలిముద్రలు పడక ఇబ్బందులు పడుతున్న వారికోసం ఐరిష్ విధానాన్ని కూడా అమలుచేస్తున్నామని, అందుకు అవసరమైన ఐరిష్ పరికరాలను కూడా సిబ్బందికి అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీఓ రవీంద్రబాబు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంఆర్ఓ నాగరాజు, పిడిఎస్ డిటి మానస తదితరులు పాల్గొన్నారు. అలాగే హాజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా ఒక్కొక్కరికి రూ.80వేల సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్నారన్నారు. మొత్తంగా రూ.14.15 కోట్లు నిధులు విడుదలచేసి ముస్లిం పక్షపాతిగా సిఎం నిలిచారన్నారు. హాజ్ యాత్రకు హైదరాబాద్, బెంగ్లూర్ వెళ్ళాల్సిన పనిలేకుండా గన్నవరం విమానాశ్రమం నుండి మక్కా వెళ్ళేందుకు కేంద్రప్రభుత్వంతో అనేక సార్లు చర్చలు జరిపి ఇక్కడి నుండి ప్రయాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. నెహ్రూచౌక్ జామియా మసీదు కమిటి ఆధ్వర్యంలో దాదాపు 210 మంది ముస్లిం విద్యార్థులకు ఉచితంగా ఉర్దూ సమ్మర్ క్లాసులు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన రిహాన్, పాహిద్, సాజితా, సన, రుక్షాలను అభినందించి వారికి ఉదయభాను జ్ఞాపికలను బహూకరించారు.

# సంక్షేమానికి పెద్దపీట: మంత్రి ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం,మే28,ప్రభాతవార్త:** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు.ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి పంచాయతీ లోని అల్లిపాలెం చెంచు గూడెంలో చెంచులకు ఇళ్ళపట్టాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి గడపకు వెళ్లి 4 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్దిగురించి ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టీడీపీ అధినేత నారాచంద్రబాబునాయుడు,ఆయన తనయుడు లోకేష్‌లతోపాటు జనసేనాని అని చెప్పుకుంటున్న బాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని,వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్దపు రాతలు రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు.రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకు



ఇళ్ల స్థలాల పంపిణీ కారక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

న్నారని ఆయన విమర్శించారు..అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు.రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు. చెంచుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపై మూడు ఆనకట్టలు

≫దిగువన బ్యారేజీలను నిర్మించడం వల్ల పులిచింతల నుంచి హంసలదీవి వరకు నదిలో నీరు నిల్వ ఉంటుందని.. ఇది జలరవాణాకు ఊతమిస్తుందన్నారు. పారిశ్రామీకరణ దిశలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యాన్ని అధికంగా తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ వెల్లడించారు.రాష్ట్రంలో పరిశ్రమల పరంగా ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అనేక రాయితీలను అందిస్తోందన్నారు.రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు,కీలకంగా రవాణా వ్యవస్థపట్ల ఆకర్షతీతమై అనేక విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు సీఎం జగన్ చెప్పారు.ఆయా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాల్లో 75శాతం స్థానికులకే కల్పించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.విశాలమైప కోస్టల్ తీరం ఉన్న మన రాష్ట్రంలో జలరవాణా వ్యవస్థతో పాటు రోడ్డు రవాణా వ్యవస్థతను,విమానరంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకుకొత్తగా పలు మెగా ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలన సీఎం జగన్ ఇప్పటికే ఆమోదించారు.పరి శ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తోంది,ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో ఇంటలిజెంట్ సెజ్ లిమిటెడ్ (ఫుట్‌వేర్ మ్యానుఫ్యాక్చరింగ్) రెండు దశల్లో రూ.700 కోట్ల పెట్టుబడికి సిద్ధమైన ఆ కంపెనీ ద్వారా 10వేల మందికి ఉపాధి లభించనుంది.రాష్ట్రంలో మెగా ప్రాజెక్టులపై రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) ప్రతిపాదనలు చేసిందన్నారు..విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్‌లె ఎటిసి ఎపి ప్రైవేట్ లిమిటెడ్ (ఆఫ్–హైవే టైర్స్) మొత్తం ర.980 కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఆ సంస్థ ద్వారా మొత్తం 2వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతుందన్నారు..రాయలసీమ ప్రాం తంలో నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగానే పేరూరు డ్యాంకు కృష్ణా జలాలను అందించామన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నేరుగా పేరూరు డ్యాంకు నీరు మళ్లించేలా రూ.264.54 కోట్లతో 53.45 కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు.పేరూరు డ్యాం దిగువన ఉన్న 10వేలఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. డ్యాంకు సమీపం లో ఉన్న రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా మరో 25వేల ఎకరాలు సాగులోకి రానున్నాయన్నారు.. 'హంద్రీనీవా' నుంచి ప్రత్యేక కాలువ ద్వారా పేరూరు డ్యాంకు నీరు తరలించే మార్గంలోనే మరో నాలుగుసాగునీటి రిజర్వాయర్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి నట్లు వివరించారు. ఈ పథకం కెపాసిటీ కుడా పెంచి అదనంగా మరో రెండు రిజర్వాయర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.దీనివలన అదనంగా మరో3.3టీఎంసీల కెపాసిటీని యాడ్ అవుతుందనా న్నరు. ఈ ప్రాజెక్టుకు రూ.830కోట్లుతోనే నిర్మిస్తున్నామన్నారు. హంద్రీనీవా జీడిపలి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 5.40 టీఎంసీల సామర్ధ్యంతో ఎగువపెన్నా జలశయానికి సంబంధించిన ప్రధాన కాల్వ,ముట్టాల, తోపుదుర్తి,దేవరకొండ,సోమరాండ్లపల్లి జల శయాలు నిర్మించడం జరుగుతుందన్నారు. తద్వారా 75వేల ఎకరాలకు సాగునీటితో పాటుగా,పలు ప్రాంతాలకు మంచినీరు అందుతుందనా న్నరు.రూ.803.96కోట్లు వ్యయంతో పనులు చేపట్టే విధంగా గత ప్రభుత్వం హయంలో 2018 జనవరి24న జీవో జారీ చేసినా పనులు కాలేదన్నారు.మన ప్రభుత్వం అదే సొమ్ముతోనే అదనంగా రెండు రిజర్వాయర్లు పెంచి అదనంగా నిల్వ సామర్ధ్యం పెంచుతున్నామన్నారు.ఈ పథకం ద్వారా 90రోజుల్లో అయిదు జలశయాలల్లో 7.216 టీఎంసీల నీరు నింపి బెలుగప్ప,కూడేరు, ఆత్మకూరు, కంబదూరు, కనగాన పల్లి,చెన్నే కొత్తపల్లి,రాప్తాడు, రామగిరి మండలాల్లో 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు ప్రాజెక్టు కోసం 5,171 ఎకరాల భూమి సేకరించాల్సి వుందన్నారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా జీడిపల్లి జలాశయం నుంచి పెన్నా జలాశయం వరకు 53.45కిలోమీటర్లు ప్రధాన కాలువ,అందులో భాగంగా నాలుగు ఎత్తిపోతల పథకాలు 110 కాం క్రీట్ కట్టడాల నిర్మాణం జరుగుతుందన్నారు.కొత్తపల్లి,ఆత్మకూరు,బాలవెంకటాపురం,మద్దల చెరువు వద్ద నాలుగు ఎత్తిపోతల పథకాలు రాబోతున్నాయన్నారు, ప్రస్తుతం ఉన్న 181 టీఎంసీ ఎగువ పెన్నా జలాశయానికి అదనంగా ముట్టాల జలాశయాన్ని 2.024 టీఎంసీలు,తోపుదుర్తి జలాశయాన్ని 0.992 టీఎంసీలు, దేవరకొండ జలశయాన్ని 0.89 టీఎంసీలు, సోమరవాండ్లపల్లి జలాశయాన్ని 1.50 టీఎంసీల సామర్ధ్యంతో నిర్మిస్తున్నారన్నారు. ఎగువ పెన్నా జలశయం ద్వారా 10వేల ఎకరాలు,ముట్టాల జలశయం ద్వార 18,700ఎకరాలు,తోపుదుర్తి జలాశయం ద్వారా 18వేల ఎకరాలు, దేవరకొండ జలశయం ద్వారా 19,500 ఎకరాలకు ప్రయోజనం లభిస్తుందన్నారు. సోమరివాండ్లపల్లిజలశయం ద్వారా 8,800 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.కృష్ణాడెల్టాకు అదనపు సాగునీరు అందించేందుకు వీలుగా ఆయకట్టు పరిధి లోని 13.08 లక్షల ఎకరాలకు తగినరీతిలో నీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు ముఖ్యమంత్రి జగన్‌స్పష్టం చేసారు.మొదట రెండు ఆనకట్టులు నిర్మించాలని భావించినా డెల్టా అవసరాలరీత్యా మరో ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైం దన్నారు. అందుకు వీలుగా మూడు ఆనకట్టలకు సంబంధించిన ప్రణాళికను రూపొం దించినట్లు సీఎం జగన్ తెలిపారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజిపై ఎగువన ఒకటి, దిగువన రెండు బ్యారేజీలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కృష్ణాడెల్టాలో సకాలంలో ఖరీఫ్ పంటల సాగుకు నీరందించేందుకు దివంగత సిఎం వైఎస్సార్ 45.77టిఎంసిల సామర్ధ్యంతో పులిచింతల ప్రాజెక్టును నిర్మించిన సంగతిని గుర్తుపెట్టుకోవాలన్నారు.డెల్టాకు మరింత సమర్ధంగా నీరందించేందుకు ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువన.పులిచింతలకు దిగువన పదిటిఎంసిల సామర్ధ్యంతో మరో బ్యారేజీ నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు 1,235.27 టిఎంసిల కృష్ణాజలాలు సముద్రంలో కలిశాయి.

# ప్రయోగం నేడే

≫ ఈ రాకెట్ ద్వారా భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్ 01ని అంతరిక్షంలోకి జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. 2021 ఆగస్టు 12న జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ వైఫల్యం చెందింది. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలు వివిధ రకాల రాకెట్లను తయారు చేసి శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. అయితే జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను మాత్రం 22 మాసాల అనంతరం ప్రయోగిస్తుండటం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలకు మొదటి నుంచి జిఎస్ఎల్‌వి తరహా రాకెట్లు కొంత ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. 2001లో మొదలైన ఈ సిరీస్ గత 22 ఏళ్లుగా కేవలం 15 రాకెట్లను మాత్రమే తయారు చేశారంటే ఇవి ఎంత క్లిష్టమైనవో ఊహించుకోవచ్చు. దీనికితోడు గత ప్రయోగం సక్సెస్ కాకపోవడంతో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. ప్రత్యేకించి మూడవ దశ అయిన క్రయో ఇంజన్‌ను అత్యంత భద్రంగా తయారు చేశారు. అతి శీతల ఇంధనం కలిగిన ఈ దశ పలుమార్లు శాస్త్రవేత్తలకు తలనొప్పి తెచ్చిపెట్టింది. మూడు దశల నిర్మాణం కలిగిన జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్‌లో మొదటి దశతో పాటు దాన్ని అంటిపెట్టుకున్న నాలుగు స్ట్రాపాన్లు ఘన ఇంధనంతో నిర్మితమయ్యాయి. రెండవ దశలో ద్రవ ఇంధనం కూరుస్తున్నారు.

**నిర్ణీత సమయానికి మొదలైన కౌంట్‌డౌన్**

శ్రీహరికోటలో ఆదివారం ఉదయం సరిగ్గా 7.12 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ అనంతరం రాకెట్ అంతరిక్ష ప్రయాణం చేయనుంది. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ దశలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు అన్ని సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు షార్‌లోనే ఉన్నారు.

**నావిగేషన్ ఉపగ్రహం ఎంతో అవసరం**

మన దేశానికి స్వదేశీ నావిగేషన్ సేవలు అత్యంత అవసరంగా ఉన్నాయి. అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహాల శ్రేణిని ఉపయోగించి వాటి ద్వారా భూ, జల మార్గాలలో వాహనాలు మార్గం చూసుకునే సౌకర్యం ఈ ఉపగ్రహాలకు ఉంది. మనం నిత్యం చెప్పుకునే జిపిఎస్, గూగుల్ వంటి సేవలే ఈ స్వదేశీ నావిగేషన్ సేవలు. మన దేశంతో పాటు చుట్టూ విస్తరించిన ఎటు చూసినా మరో 1500 కిలోమీటర్ల దూరం ఈ నావిక్ పసిగడుతుంది. అందుచేతనే శత్రువుల నుంచి రక్షణకుకూడా నావిక్ ఉపగ్రహాలు ఉపయోగపడతాయని స్పష్టమవుతోంది. పైగా ఈసారి ప్రయోగిస్తున్న 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను అమర్చినందున భూమిమీద వాతావరణం, సముద్రంలోని మత్స్యసంపద ఉనికి వంటివి కూడా పసిగట్టడానికి అవకాశం ఉంటుంది.

**రాకెట్ ప్రయోగం తర్వాత ఏమి జరుగుతుంది?**

సోమవారం ఉదయం 10.42 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ దూసుకెళ్లిన తర్వాత భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు అత్యంత సమర్ధంగా వ్యవహరించాల్సి ఉంది. ఈ రాకెట్ ప్రయోగ సమయాన 51.7 మీటర్ల పొడవు, 420 టన్నుల బరువు కలిగి ఉంటుంది. మొదట నాలుగు స్ట్రాపాన్లు అంటుకుంటాయి. ఎల్ పార్టీలుగా పిలిచే ఈ స్ట్రాపాన్లు ఒక్కొక్కటి 40 టన్నుల ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. వీటికి మధ్యలో ఉన్న ఎస్ 139 మొదటి దశలో ఏకంగా 139 టన్నుల ఘన ఇంధనాన్ని కూర్చి ఉన్నారు. అనంతరం కీలకమైన అతి శీతల ఇంధనం కలిగిన క్రయో దశ మొదలవుతుంది. ఈ దశ ప్రయాణం అత్యంత వేగంగా ఎక్కువ సమయం నడుస్తుంది. రాకెట్ ప్రయోగం తర్వాత 1120 సెకన్ల వ్యవధిలో భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం, 36,528 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో ఉపగ్రహాన్ని రాకెట్ విడిచిపెడుతుంది. అది క్షేమంగా కక్ష్యలో చేరినట్లు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గుర్తిస్తారు. ఆ వెంటనే బెంగళూరు సమీపంలోని హాసన్‌తో పాటు మరి కొన్ని ఇస్రో కేంద్రాలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రిస్తాయి. దేశానికి 12 సంవత్సరాల పాటు అంతరిక్షం నుంచి ఎన్‌వీఎస్ 01 నావిగేషన్ సేవలను అందిస్తుంది. ఇప్పటికే మనం ప్రయోగించిన కొన్ని నావిగేషన్ ఉపగ్రహాలు కాలంతీరిన కారణంగా వాటి స్థానంలో ప్రతి ఆరు నెలలకు ఒక నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించి భర్తీ చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోగం విజయవంతం కావాలని దేశ ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## మొండి రుణాల నిర్వహణలో అత్యుత్తమ బ్యాంక్‌గా బిఒఎం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** మొండి రుణాల నిర్వహణలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) అత్యుత్తమ బ్యాంకుగా నిలిచింది. ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన 2022–23 ఆర్థిక సంవత్సరంలో నికర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.25 శాతానికి తగ్గించడంలో ఇది సాధ్యపడింది.వార్షిక బ్యాంకు డేటా ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే కాకుండా 3 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యాపారం కలిగి ఉన్న అన్నిబ్యాంకుల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. ప్రభుత్వరంగ సంస్థల బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తర్వాత దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 0.89శాతంతో ఉన్నాయి. రుణాల వృద్ధికి సంబంధించి వార్షిక ప్రాతిపదికన 29.49 శాతం వృద్ధితో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 21.28 శాతంతో రెండో స్థానంలోను, 21 శాతం పెరుగుదతో ఇండస్‌ఇండ్ బ్యాంక్ మూడో స్థానంలో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 15.38 శాతం వృద్ధిని సాధించింది. ఇక మొండి రుణాలకు సంబంధించి ప్రైవేటు బ్యాంకుల విషయానికి వస్తే పూణెకు చెందిన హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ నికర నిరర్థక ఆస్తులు 0.27 శాంతో రెండో స్థానంలో, 0.37 శాతంతో కోటక్ మహీంద్రా బ్యాంక్ మూడవ స్థానంలో ఉన్నాయి.

# పదవులిచ్చారు..ఏదీ అధికారం?

### నామమాత్రంగా మారుతున్న ధర్మకర్తల మండళ్లు

### ట్రస్టుబోర్డు సమావేశం ఏర్పాటును అడ్డుకోవాలా?

### ఆలయాధికారుల తీరా! రాజకీయ వత్తిడా?

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** ఆలయాల్లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ,భక్తుల సదుపాయాల కల్పన,అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదన,సుదర్శనం, సత్వర దర్శనం, కీలక నిర్ణయాల కోసం ప్రభుత్వం నామినేట్ చేసే ధర్మకర్తల మండళ్ళకు అధికారాలు కేవలం గంగడోలుగా మారింది. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నియమించిన ధర్మకర్తల మండళ్ళకు అధికారపీఠ మిచ్చి అధికారాలు ఆయా ప్రాంతాల్లోని పాలకులు తమ చెప్పు చేతుల్లో పెట్టుకున్నారనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ ధార్మికత భావాలు కల్గిన వ్యక్తి. అభివృద్ధికి దిశ దెశ ఉన్న నాయకుడు అయితే ఆయన కూడా ధర్మకర్తల మండలి సర్వసభ్య సమావేశానికి నెలన్నర రోజుల క్రితం రాతమూలకంగా ఉత్తరం ఇస్తే పట్టించుకోని అధికారుల తీరు గమనిస్తే ధర్మకర్తల మండళ్ళ పాలన ఇంతేనా? అని ముక్కునవేలేసుకుంటున్నారు. మొదట్లో ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యేవారు.కానీ ఇటీవల కాలంలో సభ్యులు కూడా ఆలయంలో కనబడటం లేదు.కేవలం ఒకరిద్దరు సభ్యులుమాత్రమే విఐపిలు వచ్చే సమయంలో కనబడుతున్నారు.

**మూడేళ్ళ తరువాత పాలకమండలి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడేళ్ళకు ధర్మకర్తల మండలి ని నియమించింది. మొదట ప్రభుత్వం ఏ కారణాల చేతనో స్థానికేతరులకు అవకాశం కల్పించింది. దాంతో వివాదం చోటు చేసుకుంది.దాంతో స్థానిక శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి స్థానికులకు అవకాశం కల్పించాలనే లక్ష్యంతో వివిధ సమీకరణలు,సమీక్షలు జరిపి ఓ ప్రధాన సామాజిక వర్గానికి అవకాశం కల్పించారు.2022 మార్చి 1 శివరాత్రి నాడు నిరాడంబరంగా ప్రమాణ స్వీకారం చేసారు. అంజూరు తారక శ్రీనివాసులును ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఎంపిక చేసి ప్రమాణం చేయించారు.

**పీఠం సరే అధికారాలేక్కడ?:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా శ్రీనివాసులు పీఠంపై కూర్చొన్నారు.చక్కటి చాంబర్‌ను ఏర్పాటు చేసుకున్నారు.ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు నిర్ణయం తీసుకున్నారు.పలు ఆలయాలకు కుంభాభిషేకాలు జరిపించారు.అంతేకాక సేవలకు సంబంధించి అతిధులకు



శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనం దృశ్యం

నచ్చజెప్పి విరాళాల సేకరణలో విజయం సాధించారని చెప్పవచ్చు.అయితే గత కొంత కాలంగా బోర్డు సమావేశాల నిర్వహణలో నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. మొదటి సంవత్సరం అతి కష్టం మీద మహాశివరాత్రి సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి వచ్చింది. మరో సమీక్షకు అధికారులు, ప్రజాప్రతినిధితో నిర్వహించారు.సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిని నియమించిన తరువాత రెండు నెలలకొక మారు సమావేశాలు నిర్వహించుకునే వారు. కానీ ఆ సంప్రదాయం ఈ బోర్డుకు దక్కలేదని చెప్పవచ్చు. ప్రభుత్వం జిఓ ఇచ్చిన బోర్డు ఆదేశాలను అమలు చేయటానికి ఎందుకో అధికారులు సాహసించటం లేదు. దాంతో నిత్యం ఆలయంలో దళారులు,దందా,అవినీతి చోటు చేసుకుందనే విమర్శలు చోటు చేసుకున్నాయి.అంతేకాక బోర్డుకు తెలియకుండానే 15రోజుల కొక మారు నెలకొక మారు అంతర్గత బదిలీలు జరుగుతుంటే పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఇంతకూ ఈ బోర్డుకు స్వయం పతిపత్తి ఉందా? లేదా ఏదైనా అదృశ్యశక్తి అధికారులను నడిపిస్తుందా? అనే చర్చ పట్టణంలో చోటు చేసుకుంది.

**ఏప్రిల్ 15న రాతమూలకంగా ఇచ్చినా . . :**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత చివరి రోజు ధూర్జటి కళాప్రాం గణంలో అభినందన సభ తప్ప ఆలయ పరిపాలనకు సంబం ధించికానీ ప్రసన్నవరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణకు సంబంధించి సమావేశం కానీ, శ్రీరామనవమి నిర్వహణపై అధికారులతో సమీక్షలు జరగకపోవటం గమనించదగ్గ విషయం.ఈ నేపథ్యంలో 'ధర్మకర్తల మండలి సర్వసభ్యస మావేశం' నిర్వహించమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏప్రిల్ 15న ఇఓకు రాతమూ లకంగా విన్నవించారు. 30అంశాలను కూడా పొందుపర చారు. కానీ ఏ కారణాల చేతనో ఇఓ సమావేశం ఏర్పాటు చేయటం లేదు.ఇందులో ఆంతర్యమేమిటి? అనేది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో తీసుకున్న కొన్ని ప్రతిష్టాత్మక నిర్ణయాలు ఇంకా అమలు కాలేదు. ముఖ్యంగా జిల్లాలోని శివాలయాల అభివృద్ధికి ఏటా రూ.2కోట్లు కేటా యించి ప్రతి దేవాలయానికి రూ.5లక్షలతో అభివృద్ధి చేయాలన్న నిర్ణయం శేషప్రశ్నగా మారింది. అంతేకాక బంగారు నాగపడగలతో పూజల నిర్వహణ మరో శేష ప్రశ్న. ఇక గుడిమల్లాం దత్తత తీసుకోవటం ప్రస్తుత సమావేశంలో పొం దుపరచారు.అసలు ఇక బోర్డు సమావేశాలు జరుగుతాయా? లేదా? అనేది శేష ప్రశ్నగానే మిగులు తుందేమో?

# స్పీకర్ ఆసనం వద్ద రాజదండం

**న్యూఢిల్లీ, మే 28:** సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా సుమారు 20వేల కోట్ల వ్యయంతోనిర్మించిన నూతన పార్లమెంటుభవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలకు పాత పార్లమెంటు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పూజలతోప్రారంభోత్సవం మొదలయింది. 7.30 గంటలకు తొలుత గణపతి హోం నిర్వహించారు. అనంతరం తమిళనాడు మఠాధీశులనుంచి స్వీకరించిన చరిత్రాత్మక రాజదండానికి సాష్టాంగ ప్రమాణంచేసారు. స్పీకర్ అధీనంలతో కలిసి పార్లమెంటుభవనంలోకి ప్రవేశించిన నరేంద్రమోడీ లోక్‌సభలో సభాపతి ఆసనం పక్కనే ఆ రాజదం డాన్ని ప్రతిష్టాపన చేసారు. భవన నిర్మాణంలో పాల్గొన్న కార్మికులు, సిబ్బందిని మోడీ ఘనంగా సత్కరించారు. వారికి శాలువలు కప్పి జ్ఞాపికలు అందచేసారు. ఆతర్వాత అక్కడ నిర్వహించిన సర్వ మత ప్రార్ధనల్లోప్రధానిపాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కేంద్రమంత్రులుముఖ్యనేతలుఎంపిలు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12గంటల తర్వాత జా తీయ గీతం ఆలపించడంతో మరో కార్యక్రమం ఉంటుంది. పూజాకార్యక్రమాలు పూర్తయిన త ర్వాత అందరూ లోక్‌సభ,రాజ్యసభ ఛాంబర్లను సందర్శించారు.

## ఈ మాయా'ఫెస్టో'లో ఎవరు పడతారు?

### ట్విట్టర్ వేదికగా ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త:** ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరతమ బేధాలు లేకుండా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకువెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రజల ముందుకు నవరత్న పథకాలు, మేనిఫెస్టోతో వెళ్లడమే కాకుండా వాటిని తూచ తప్పకుండా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారు. అమలు చేయమంటారేమోనని అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో మేనిఫెస్టోనే మాయం చేసిన వారు.. ఇప్పుడు అల్ ఫ్రీ హామీలతో మేనిఫెస్టో ప్రకటించారు. ఈ మాయా'ఫెస్టో'లో ఎవరు పడతారు అని ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి అన్నారు.

# డిఎంహెచ్‌ఒ పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలి

## వైద్య, ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి హరీశ్‌రావుకు వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన డీఎం హెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశాయి. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు వైద్య, ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు ఆదివారం మంత్రి హరీష్ రావును కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం 38 డీఎంహెచ్‌వో పోస్టుల ఏర్పాటు, నూతనంగా 40 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)ను, యూపీహెచ్‌సీలను చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సివిల్ సర్జన్ ప్రమోషన్స్ ఇస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన డీఎంహెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వైద్యులందరికీ సీఏఎస్ క్యాడర్‌తో పాటుగా డీసీఎస్, సీఎ క్యాడర్‌లకు కూడా మంజూరు చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ కెరియర్ అడ్వాన్స్‌మెంట్ కొరకు టైమ్ అండ్ ప్రమోషన్లను కల్పించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ మేనేజ్‌మెంట్ క్యాడర్ను అమలు చేయాలని, డాక్టర్లకు మొబిలిటీ సపోర్ట్‌ను ఇవ్వాలన్నారు. పల్లె దవఖానాలో పనిచేస్తున్న ఎంబీబీఎస్ డాక్టర్లకు రూ. 52,000 వేతనం మంజూరు చేయాలన్నారు. కాంట్రాక్ట్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ కాని వైద్య సిబ్బందికి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో డాక్టర్ల నియామకాల తరహాలో ప్రాధాన్యతా నివ్వాలని మంత్రిని కోరారు. సెకండ్ ఏఎన్ఎంలకు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి రెగ్యులర్ ఎంప్లాయీస్ లాగా ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు?

- కెసిఆర్ పాలనలో రాష్ట్రం శతాబ్ది కాలం వెనకబాటు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఇచ్చారా?
- రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డపై రూ.1.25 లక్షల అప్పు భారం మోపినందుకా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలమ య్యారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.

తెలంగాణ ఏర్పాటు నాటికి రూ.50 వేల కోట్లు ఉన్న అప్పు నేడు రూ.5.50 లక్షల కోట్లకు చేర్చి, పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్పా ఎక్కడ సాగు నీటి సౌకర్యం కల్పించారో చెప్పాలన్నారు. కేవలం జలాశయాలు నింపడం మినహాయించి, ఎక్కడ కూడా డిస్ట్రిబ్యూటరీ చానళ్ల నిర్మాణం చేపట్ట లేదన్నారు. ఇప్పటికీ ఎస్ఆర్ఎస్పీ,శ్రీశైలం,నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టు, కృష్ణ, జలాలతో సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంతో అదనపుసాగు చేస్తున్నారు తప్పా కాళే శ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరం కూడా సాగు కావడం లేదన్నారు. రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథ చేపట్టారని,ఇప్పటికీ 50 శాతం ఇళ్లకు కూడా నీరు అందడం లేదని,ఎక్కడైనా మిషన్ భగీరథ నీరు అందినా తాగేందుకు వినియోగించలేని స్థితిలో ఉన్నాయన్నారు.

గతేడాది అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగమైనా భర్తీ చేశావా అని ప్రశ్నించారు. .2022-23 లో ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు.

**నాలుగేళ్లుగా బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేసింది శూన్యం**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో పాటు, స్వయం ఉపాధి కింద ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సి ఉండగా,నాలుగేళ్లుగా యాక్షన్ ప్లాన్ అమలు నిలిచిపోయింది. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు నా చేతుల్లో లేదు.కేంద్రం చేతుల్లో ఉంది.కేంద్రం సహకరించడం లేదు అని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**రాబోయే కాలంలో ఈ ప్రభుత్వాన్ని మార్చాలి**

తెలంగాణ రాష్ట్రం ఏ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైందో ఆ ఆకాంక్షలు నెరవేర్చే లౌకిక తత్వానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఉద్ఘా టించారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఏ ఏడాది నిధులు ఆ ఏడాదే ఖర్చు చేసేలా,బలహీన వర్గాలు,మైనార్టీల యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఇది మోడీకి పట్టాభిషేకమా?

## ఏదో సింహాసనం అధిష్టిస్తున్నట్లు ఆసంబరమేమిటి?: రాహుల్ ఎద్దేవా

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోడీ తనకు పట్టాభిషేక మహోత్సవంగా భావిస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఏదో సింహాసనం అధిష్టిస్తున్నంతగా మోడీ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటుభవనం అంటేనే ప్రజల వాణి కేంద్రం అని అర్థమన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమష్ తన తాజా ట్వీట్‌లో నియంతవైఖరిని సొంతంచేసుకున్న ప్రధానమంత్రి పార్లమెంటరీ వ్యవస్థ విధానాలనే ద్వేషించే నాయకుడు తానుమాత్రమే ఉండాలని భావిస్తున్నారని, రాజ్యాంగంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతులమీదుగా ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని తానే స్వయంగా ప్రారంభించాలనుకోవడం తన నియంతృత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇక రాహుల్‌తోపాటే అనేక మంది ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా మోడీ వైఖరిని దుయ్యబట్టారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవంపై మోడీ వైఖరిని విమర్శించారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేతలు మాట్లడుతూ కొత్తపార్లమెంటుభశనం మొత్తం ఒక శవపేటికలా రూపొందించారని ఆరోపించారు. దీనిపై బిజెపి తీవ్రంగా ప్రతిఘటిస్తూ 2024లో ప్రజలు ఆపార్టీని పూర్తిగా శవపేటికలోనికే మార్చేసారని దుయ్యబట్టింది. ఈ ట్విట్టర్‌పోస్టుచేసిన వారిని దేశద్రోహంనేరం కింద అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. సమాజ్‌వాదిపార్టీ నేత స్వామిప్రసాద్‌మౌర్య మాట్లాడుతూ కేవలం మతఛాందసవాదంతో ఉన్న బ్రాహ్మణ గురువులను మాత్రమే ఈ రాజదండం ప్రతిష్టాపనకు ఆహ్వానించారని దుయ్యబట్టారు. అధికార బదలీకింద ఈ రాజదండాన్ని చివరి గవర్నర్‌జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ నాటిప్రధానికి ఇచ్చారన్న లిఖితపూర్వక సాక్ష్యం ఏదైనా ఉందా అని పట్టుబట్టారు. సిరాజగోపాలాచారి, జవహర్‌లాల్‌నెహ్రూ, సిరాజగోపాలా చారిలమధ్య జరిగిన అధికారబదలీ రాజదండం ఇవ్వడంద్వారానే జరిగింద నడానికి ఆధారాలు ఏమీలేవన్నారు.

# పార్లమెంటు చరిత్రలో నవశకం

≫భవనం నిలుస్తుందన్నారు. భారత్ చిత్తశుద్ధి, అంకితభావం ఎలాంటిదో ప్రపంచానికి శక్తివంతమైన సందేశం ఇచ్చామని అన్నారు. భారత్ అభివృద్ధితోనే ప్రపంచ ప్రగతి ముడిపడి ఉంటుందన్నారు. రాజదండం అంశాన్ని ప్రస్తావించినమోడీ బ్రిటిషర్లనుంచి అధికారాలను బదలీకి ప్రతీకగా రాజదండం నిలిచిందని, ఇపుడు ఈ పవిత్ర దండానికి సముచిత గౌరవం లభించిందన్నారు. చోళుల పాలనలో రాజదండాన్ని కర్తవ్యబోధన మార్గదర్శిగా భావించేవారని, సేవా మార్గానికి ప్రతీకగాను, జాతీయతాభావానికి చిహ్నంగాను భావించేవారని మోడీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం మనకు స్ఫూర్తినిస్తుందని, మన రాజ్యాంగం మనకు పరిష్కారవేదికగా నిలుస్తుందని,పార్లమెంటు ఈ పరిష్కార వేదికగా నిలుస్తుందని మోడీ అన్నారు.పాతకొత్తల మేలుకలియకకు చిహ్నంగా ఈ కొత్త భవనం కాంప్లెక్స్ నిలుస్తుందన్నారు. పార్లమెంటుభవనంలో నిర్మాణం పరంగా సుమారు 60 వేలమందికి ఉపాధికలిగిందని, కాంప్లెక్స్‌లో నిర్మించిన డిజిటల్ గ్యాలరీని ఆ కార్మికులకే అంకితంచేస్తున్నట్లుప్రకటించారు. 1250 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఈభవనం రెండున్నరేళ్ల రికార్డు వ్యవధిలోనిర్మించడం జరిగిందని మోడీ ప్రకటించారు. పంచాయత్ భవనాలనుంచి పార్లమెంటు కాంప్లెక్స్‌వరకూ మా అంకితభావం చిత్తశుద్ధిలో అదే తీరు ప్రస్ఫుటం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. మనకు రాబోయే 25 ఏళ్లఅమృతకాలమని ఈ కాలంలోనే భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ భవనంలో తీసుకునే ప్రతి నిర్ణయం భారత్ ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మార్గం వేస్తుందని, నిరుపేదలు,దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, దివ్యాంగుల సాధికారతకు మార్గం వేస్తుందని మోడీ అన్నారు. ఈ భవనంలోని ప్రతి గోడ,ప్రతి ఇటు కూడా నిరుపేదల సంక్షేమానికి గుర్తుగా నిలుస్తాయన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.

**ముందుగా గణపతి హోమం:** అంతకుముందు ఉదయం ఏడు గంటలకే ప్రధానిమోడీ సాంప్రదాయ దుస్తుల్లో ఒకటవ నంబరు గేట్‌నుంచి లోపలికి రాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికారు. వేదమంత్రోఛ్చారణలమధ్య కర్ణాటక శృంగేరి మఠం ఆచార్యులు వెంటరాగా ప్రధాని గణపతి హోమం నిర్వహించారు. తమిళనాడులోని వివిధ మఠాధీశులనుంచి ఆశీస్సులుపొందిన తర్వాత రాజదండం వారినుంచి స్వీకరించారు ఆతర్వాతనే రాజదండాన్ని వెంటతీసుకుని ప్రదర్శనగా నాదస్వరం మేళతాళాలతో వేద మంత్రోఛ్చారణల మధ్య కొత్త పార్లమెంటు భవనంలోనికి వెళ్లి స్పీకర్ ఛాంబర్‌కు కుడివైపున ఈ రాజదండాన్ని అమర్చారు. ఈ కొత్తభవనం సాధికారత, కలలకు సాధికారత లభించే దిశగా నిర్మాణం జరిగిందని, ఈ భవనంలో తీసుకున్న నిర్ణయాలన్నీ కూడా భవిష్యత్ భారత్ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న కొందరు కార్మికులు ప్రధానిని శాలువలతో సత్కరించారు. టాటాప్రాజెక్టు ఈ భవనాన్ని నిర్మించింది. పార్లమెంటులో నిర్మాణం అయిన రాజ్యాంగహాలు భారత ప్రజాస్వామ్య వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఎంపిలాంజ్, లైబ్రరీ, వివిధ కమిటీల చాంబర్లు, భోజనశాలలు, విశాలమైన పార్కింగ్ ప్రాంతం అన్నింటినీ కట్టుదిట్టంగానిర్మించారు. ఈ భవనాన్ని 64, 500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. మూడుప్రధాన గేట్లు, జ్ఞానద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్‌లుగా నిర్మించారు.

# కొత్త పార్లమెంటులో జగన్

≫ఓ చారిత్రక అవసరమన్నారు. పార్లమెంటు భవన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్ పలువురు మంత్రులు,అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు.ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం జగన్‌కు ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపినట్లు సమాచారం.ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ఇప్పటికే సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి శాఖ కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌షేకావత్‌లో బేటీ అయ్యారు.పలు అంశాలపై ఆయన వారితో మాట్లాడారు.లభించిన సమాచారం ప్రకారం హోంమంత్రి అమిత్‌షాతో సీఎం జగన్ బేటీ అయ్యే అవకాశాలున్నాయి. తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగానే రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంపీలతో సిఎం జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.పలు అంశాలపై వారి చర్చించారు. పోలవరం విషయంలో కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించి నిధులు రాబట్టాలని సీఎం జగన్ వారికి మార్గదర్శనం చేసారు.రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులను విడుదల చేయించడంలో ఎంపీలు చేసిన కృషి ఉందని సిఎం వారితో వ్యాఖ్యానించి అభినందించారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమానికి వారంతా హాజరయ్యారు.

# ధర రాక ధాన్యాన్ని తగులబెడుతోన్న రైతన్న

## కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకోవాలి

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి విలువ కరువై, చేతులారా ఆ ధాన్యాన్ని తగలబెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీసుకుని వచ్చారంటూ కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకుని, ఉరివేసుకోవాలి కదా అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. మిల్లర్లు 10,12 కిలోల కోతలు పెట్టి దోపిడి చేస్తుంటే, ఈ దొంగ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వడ్లు కొనడం లేదని ఆవేదనతో రైతన్న గుండె చెరువై వడ్లు తగులబెడుతుంటే కనీసం కనికరం కూడా లేదన్నారు. నెల రోజులుగా అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండి ప్రాణాలు పోతుంటే ఈ నియంత సర్కారుకు సోయి రావడం లేదన్నారు.

పక్క రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెట్టి, కిసాన్ సర్కారు అని దిక్కుమాలిన ప్రచారం చేసుకునే కెసిఆర్ దొరకు, మన రాష్ట్రంలో రైతుల కోసం కనీసం సమీక్ష పెట్టే తీరిక కూడా లేదన్నారు. రైతులు రోడ్డెక్కినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా, కెసిఆర్‌కి దున్నపోతు మీద వానపడ్డటే యాసంగిలో 80లోల మెట్రిక్ టన్నులు కొంటామని టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటి వరకు మీరు కొనుగోలు చేసింది 38.50లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు.మీ దిక్కులమాలిన పాలనలో రైతు రుణమాఫీ నుంచి పంట కొనుగోలు చేసే వరకు అన్ని మోసాలే అన్నారు.

**కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు**

కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు అని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదు, తాలిబన్ల పాలన అన్నారు. దొర అరాచకాలకు, ఆగడాలకు అంతే లేదన్నారు. ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు జైల్లో పెట్టి చావబాదడాలు అన్నారు.. పట్టపగలే నడి రోడ్డుపై హత్యలు, శాంతి భద్రతలు అదుపులో లేవన్నారు. రాష్ట్రంలో ప్రజలను బతకనివ్వరు, ప్రతిపక్షాలను ఉండనివ్వన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ విదించాలని, రాష్ట్రపతి పాలన పెట్టాలన్నారు.

# బండి సంజయ్.. నోరు అదుపులో పెట్టుకో!

## చేతనైతే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చెయ్

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆయన నోటిని యాసిడ్‌తో కాకుండా నిప్పులతో కడిగినా బాగుపడదని అన్నారు. బీజేపీ వంటి పార్టీలు సమాజానికి పట్టిన చీడ అయితే దానికి పట్టిన పీడ బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు.

రాజకీయ సంస్కారం లేకుండా సంజయ్ మాట్లా డుతున్నారని కూనంనేని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు రాగానే పూనకం వచ్చినట్టు మాట్లాడటం తగదని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీలు ఓట్లు, సీట్ల కోసం ఏనాడు తహతహలాడదని స్పష్టం చేశారు. సీట్లకు కోసం బీజేపీ లాగా అడ్డమైన పనులకు పాల్పడమని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం ఖమ్మంకు వచ్చి నిరుద్యోగ మార్చ్ చేయడం కాదని.. చేతనైతే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని .. ఇవ్వకుండా విఫలమైనందుకు ఢిల్లీలోని ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద నిరుద్యోగ మార్చ్ చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు, ప్రత్యేకించి ఖమ్మం ప్రజలు బీజేపీకి అధికారమేమోగాని కనీస స్థానాలను కూడా గెలవనివ్వరని అన్నారు.

# సురవరం జీవితం స్ఫూర్తిదాయకం

## సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ప్రముఖ సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం ప్రదానం



సురవరం ప్రతాపరెడ్డి సాహితీ పురస్కారంతో కసిరెడ్డి వెంకటరెడ్డిని సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శివారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, పుష్పలత, చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర తరతరాలకు స్ఫూర్తిదాయకమని, నేటి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన అడుగుజాడల్లో పయనిస్తే మహోన్నత వ్యక్తులుగా మారడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, యువజన సర్వీసులశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జూన్ 2 నుండి 22వరకు వైభవోపేతంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో సురవరం ప్రతాపరెడ్డి నాటకాన్ని ప్రదర్శిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను, ముఖ్యులను కూడా ఆహ్వానిస్తామని, ప్రతీఒక్కరూ విచ్చేసి ఆస్వాదించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి 127వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్, తెలంగాణ సారస్వత పరిషత్తుల అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరవ్వగా విశిష్ట అతిథులుగా ట్రస్ట్, సారస్వత పరిషత్తుల ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కార్యదర్శి సురవరం పుష్పలతరెడ్డి, కోశాధికారి డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు సురవరం విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కపిల్, చరిత్ర పరిశోధకుడు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొని ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ప్రతాపరెడ్డి రాజకీయాల్లో కొనసాగి ఉంటే సమాజంలో పెనుమార్పులు వచ్చేవని, గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టి ఉండేవారని శ్రీనివాస్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. డా. బి.ఆర్.అంబేద్కర్, సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, జ్యోతిబాపూలే వంటి మహనీయులను కొన్నివర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని, వారు అందరి వారని స్పష్టం చేశారు. అనంతరం ప్రతీయేటా ట్రస్ట్ ఎంతో అందిస్తున్న ప్రతిష్టాత్మక సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి సాహిత్య పురస్కారాన్ని ఈ సంవత్సరం ప్రముఖ తెలుగు సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించి బహూకరించారు. పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, లక్షరూపాయల నగదు బహుమతిని అందజేశారు. సభకు జె.చెన్నయ్య స్వాగతం పలుకగా, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సురవరం ప్రతాపరెడ్డి గొప్ప పండితుడని, ఆయన వ్రాసిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు మించిన గ్రంథం మరొకటి లేదని కొనియాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆరు గంటలు ఇంట్లోనే ఉండి రూ.10లక్షలతో ఉడాయించాడు

## వీడిన దోపిడీ గుట్టు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ లోని ఈ నెల 11న చోటు చేసుకున్న దోపిడి కేసులో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-52లో నివసించే వ్యాపారి ఎన్ఎస్ఎన్ రాజు ఇంట్లోకి ఆగంతకుడు ప్రవేశించి గర్భిణి అయిన ఆయన కుమార్తె నవ్య మెడపై కత్తిపెట్టి నగదు దోచుకెళ్లిన సంగతి తెలిసిందే. అర్ధరాత్రి దాటాక ఇంట్లోకి ప్రవేశించి ఆరు గంటలకుపైగా అక్కడే ఉండి మద్యం తాగి, నగదు తీసుకొని జారుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 15రోజులుగా నిందితుడి కోసం వెతుకు న్నారు. సీసీ ఫుటేజీని పరిశీలించడంతోపాటు వేలిముద్రలు సేకరించారు. వేలి ముద్రలు లభ్యం కాకపోవడంతో సాంకేతికత ఆధారంగా నిందితుడు సికిందరాబాద్ ప్రాంతానికి చెందిన మోతీరాం రాజేష్‌యాదవ్‌గా గుర్తించారు. శామీర్‌పేట సమీపం లోని ఒక రిసార్ట్‌లో స్నేహితులకు విందు ఇస్తున్న సమయంలో పోలీసులు పట్టుకు న్నట్లు సమాచారం. నిందితుడు రూ.2.50లక్షలతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. వాహనంతోపాటు కొంత నగదును స్వాధీనం చేస్తున్నట్లు సమాచారం.

**అప్పుల బాధ ఎక్కువై..**

రాజేష్‌యాదవ్‌కు అప్పులబాధ ఎక్కువ కావడంతో దొంగతనం చేసి తీర్చాల నుకున్నాడు. జూబ్లీహిల్స్‌లోని పలు ఇళ్లను పరిశీలించాడు. అన్నింటికి గోడలు ఎత్తుగా ఉండి కాపలాదారులు సైతం ఉండటాన్ని గుర్తించాడు. ఈ క్రమంలో ఎన్ఎస్ఎన్ రాజు ఇంటి గోడలు ఎత్తు తక్కువగా ఉండటంతో లక్ష్యంగా చేసుకున్నాడు. నిచ్చెన సాయంతో లోపలికి ప్రవేశించాడు. రాజు కుమార్తె మెడపై కత్తి పెట్టి నగదు కావాలంటూ డిమాండ్ చేశాడు. ఆభరణాలు ఇచ్చినా తిరస్కరించాడు. తొలుత పాతిక లక్షలు డిమాండ్ చేసి..చివరకు ఇంట్లో ఉన్న రూ.2లక్షలతోపాటు బయటి నుంచి అల్లుడు పంపించిన రూ.8లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలతో ఉడా యించాడు.

**ముందే ప్రణాళిక..**

చోరీ చేయడం తొలిసారి కావడంతో ముందుగా దానిపై అవగాహన పెంచుకు న్నాడు. తన సెల్‌ఫోన్ నుంచి ఫోన్‌చేస్తే తెలుస్తుందని.. నవ్య సెల్‌ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసుకొని షాద్‌నగర్ వెళ్లాడు. అక్కడ షాపింగ్ చేస్తూ సీసీ కెమెరాల్లో చిక్కి.. తాను వేరే ప్రాంతానికి వెళ్లడానికి అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసిన ట్లుగా పోలీసులకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అక్కడి నుంచి మరో క్యాబ్‌లో రాంగోపాల్‌పేట్‌లోని తన నివాసానికి వెళ్లాడు. నిందితుడి కదలికల ఆధా రంగా వేరే రాష్ట్రానికి పారిపోయి ఉంటాడని భావించి అటువైపు దృష్టి సారిం చాడు. ఈ కేసులో దాదాపు 30 మంది పోలీసు అధికారులు నిందితుడిని గుర్తించేందుకు శ్రమించారు.




ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య హిమాగ్నరాజ్ భట్టాచార్య

# మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు

## డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఎ.రహీం,

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 28, ప్రభాతవార్త:** దేశంలో అన్ని రాష్ట్రాల్లో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 'దేశవ్యాప్త జాతాలు' నిర్వహించబోతున్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ రెండు రోజుల పాటు జాతీయకమిటీ సమావేశాలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎ.ఎ.రహీం, హిమాగ్నరాజ్ భట్టాచార్య వివరించారు.

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెసున్ట చేయాలని, మహిళా రజ్లర్ల ఏప్రిల్ 17నుంచి నిరసనలు చేస్తున్నారని, బిజెపి ఎంపిలు బ్రిజ్‌భూషణ్ సింగ్, సందీప్‌సింగ్‌లను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, ఈ రోజు బ్లాక్‌డే అని అన్నారు. పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ రాష్ట్రపతి లేకుండా చేయడం దారుణమని, మూఢత్వాన్ని పెంపొందించే విధంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని అన్నారు. నేడు దేశంలో 30లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచార హక్కుచట్టం ద్వారా అందిన సమాచారం అని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శివర్గసభ్యుడు జెక్ థామస్, అనగంటి వెంకటేశ్, సంజీవ్‌కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు ఇర్ఫాన్ గుల్, కోట రమేశ్, అనీల్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావెద్ తదితరులు పాల్గొన్నారు.

# కీటకాలకు దూరంగా..



పెరట్లో ఎంతో ఆసక్తిగా పెంచుకొన్న. టొమాటో,. వంకాయ మొక్కలకు పూత మొదలైతే చాలు. కాయలెప్పుడు కాస్తాయో అని ఆశగా ఎదురుచూస్తాం. అదే సమయానికి పురుగుపట్టిందంటే చాలు. మనసంతా ఆందోళనతో నిండిపోతుంది. రసాయనాలతో కాకుండా, ఇంట్లోని సేంద్రియ పదార్థాలతోనే ఈ కీటకాలను పోగొట్టొచ్చు. సహజపద్ధతిలో పోషకాలను అందించి కాయలెక్కువగా కాసేలానూ చేయొచ్చు. టొమాటో ఆకులకు కింది భాగాన ఎక్కువగా తామర పురుగు పడుతుంది. దీన్ని వెంటనే దూరం చేయకపతే మొక్క మొత్తం మీద పట్టినట్లు మారుతుంది. ముందుగా టొమాటో ఆకులను కొన్నింటిని తీసుకొని రెండు కప్పులొచ్చేలా చిన్నముక్కలుగా తరగాలి వీటిని రెండు కప్పుల నీటిలో రాత్రంతా నానబెట్టి, వడకట్టి, కప్పు నీటినికలిపి స్ప్రే సీసాలో నింపాలి. దీన్ని పురుగున్న చోటంతా స్ప్రే చేస్తే చాలు. టొమాటో ఆకుల్లో పుష్కలంగా ఉండే ఆల్కలాయిడ్స్ ఈ కీటకాన్ని నశింపజేస్తాయి. అలాగే నాలుగు వెల్లుల్లి రేకలను చిన్న ముక్కలుగా కట్‌చేసి గురుకుగా ఉండేలా చితక్కొట్టాలి. వీటికి ఒక టేబుల్‌స్పూన్ మినరల్ ఆయిల్ కలిపి రోజంతా నాననిచ్చి వడకట్టాలి. ఈ మిశ్రమంలోని సల్ఫర్ పురుగులు దూరం చేస్తుంది.

**పోషకాలను...** టొమాటో, వంకాయ మొక్క ఆకులు పసుపుగా కావడం లేదా వడలినట్లు చుట్టుకుపోవడం జరుగుతుంటుంది. పోషకాలు అందనప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. రెండు కప్పుల క్యారెట్ ముక్కలు లేదా అరటి పండు తొక్కలను లీటన్నర నీళ్లలో 24 గంటలు నాన నిచ్చి వడకట్టాలి. ఇలా ఈ నీటిని రెండు వారాల కొకసారి మొక్కలకు అందించాలి. దీంతో ఐరన్ నైట్రోజన్, పొటాషియం సహ విటమిన్లు సేంద్రియ ఎరువు కూడా మంచి ఫలితాన్నిస్తుంది. అలాగే రెండు కప్పుల కాఫీ పొడిని కలిపిన నీటిని మొక్కలకు చెంచా చొప్పున పోయడం మంచిది. ఎరువులా పనిచేసి పిందెలు ఆరోగ్యంగా వస్తాయి. ❑

# వ్యాపారాభివృద్ధికి సలహాలు కావాలా..



'ఓటమి గెలుపుకి నాంది' అన్నారు పెద్దలు. కొచ్చికి చెందిన **అనూజా బషీర్** కూడా అదే సూత్రాన్ని నమ్మింది. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని.. వ్యాపారం లోకి అడుగుపెట్టిన ఆమె వరుసగా రెండు సార్లు విఫలమైంది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని.. ముచ్చటగా మూడోసారి విజయం చవిచూసింది. ప్రస్తుతం వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించానుకునే వారికి.. వారి వ్యాపారాభివృద్ధికి సంబంధించి అన్ని కోణాల్లో సలహా లిస్తోందామె. 'అసలు వ్యాపారంలోకి రావాలన్న ఆశ, ఆశయం.. రెండూ లేకపోయినా.. అనుకోకుండా ఇదే నా పూర్తి స్థాయి కెరీర్‌గా మారిపోయిందం' టోన్న బషీర్ వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

బషీర్ కుటుంబంలో అందరూ ప్రభుత్వాధికారులే. దీంతో ఒక రకమైన క్రమశిక్షణతో కూడిన కుటుంబ వాతావరణం లో పెరిగిన ఆమె కూడా ప్రభుత్వ అధికారి కావాలనుకుంది. ఈ ఆశయంతోనే సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. అయితే పెళ్లయ్యాక దుబాయ్ వెళ్లిపోయిన ఆమె.. దశాబ్దం పాటు అక్కడే సివిల్ ఇంజినీర్‌గా పనిచేసింది. ఆపై భారత్‌కు తిరిగొచ్చిన ఆమె.. కొచ్చిలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరింది.

**వరుస వైఫల్యాలు....** టీచింగ్ నా ప్రవృత్తి. అందుకే దుబాయ్ నుంచి తిరిగి రాగానే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరాను. ఓవైపు ఉద్యోగాన్ని ఆస్వాది స్తూనే.. మరోవైపు బోలెడన్ని విషయాలు నేర్చుకున్నా. విద్యార్థులకు పాఠాలు బోధించడంతోనే సరిపెట్టుకోకుండా. కెరీర్ పరంగానూ వారికి మార్గనిర్దేశనం చేయాలన్న ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే విద్యార్థుల్లో కెరీర్ నైపుణ్యాల్ని పెంచే ఓ వేదికను ప్రారంభించాలను కున్నా. ఈ ఆసక్తే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభిం చేందుకు దోహదం చేసింది. ఉద్యోగం వదులుకొని, రూ.10 లక్షల పెట్టుబడితో ప్రారంభించిన ఈ వ్యాపారం లో సక్సెస్ కాలేకపోయా. దాంతో కొన్నాళ్ల పాటు కెరీర్‌కు విరామమిచ్చి ఇంటి బాధ్యతలు నిర్వర్తించా. ఇక 2017లో ఓ మార్కెటింగ్ కంపెనీని ప్రారంభించా.

ఈ వేదికగా పలు సంస్థలకు మార్కెటింగ్ వ్యూహాలకు సంబంధించిన సలహాలిచ్చాను. అయితే దురదృష్టవశాత్తూ ఇందులోనూ విఫలమయ్యా. అయినా నిరాశపడ లేదు.ఎలాగైనా వ్యాపారంలో నిలదొక్కుకోవాలని సంకల్పించుకున్నా. అంటూ తన వరుస వైఫల్యాల గురించి చెప్పుకొచ్చింది బషీర్.

**వ్యాపారాభివృద్ధి పాఠాలు......** వరుసగా తన ప్రణాళికలు విఫలమవుతున్నా నిరాశ చెందని బషీర్.. 2019లో మరో సంస్థను ప్రారంభించింది. ఇన్నాల్లూ తాను ఏ వ్యాపారాభివృద్ధికి సంబంధించిన నైపుణ్యాలపై పట్టు లేక విఫలమవుతూ వచ్చిందో. ఆ మెలకువలనే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు/స్టార్టప్‌లు ప్రారంభించే వారికి, కార్పొరేట్ సంస్థలకు అందించాలనుకుంది. 300 డిగ్రీల బిజినెస్ మోడల్‌గా ప్రారంభించిన తన కంపెనీని మరింత అభివృద్ధి చేయడానికి ఏటికేడు కొత్త లక్ష్యాల్ని నిర్దేశించుకొని దాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తోందామె.

ourea ఎలాగైతే సవాళ్లను దాటుంతూ పర్వతారోహణ చేస్తామో. అదే విధంగా వైఫల్యాలను ఎదుర్కొని, దృఢ సంకల్పంతో వ్యాపారంలో సక్సెస్ కావాలన్న ఆకాంక్షతోనే నా సంస్థకు ఈ పేరు పెట్టుకున్నా. కొత్తగా వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులకు, కార్పొరేట్ సంస్థలకు.. వారి వ్యాపారాభివృద్ధికి కావాల్సిన నైపుణ్యాలు నేర్పించడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ప్రస్తుతం ఆయా సంస్థల అవసరాల్ని బట్టి.. బ్రాండింగ్, డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, స్ట్రాటజిక్ మార్కెటింగ్, ఎస్ఇఓ సేవలు, వెబ్ డిజైన్ డెవలప్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్, వెబ్ మెయింటెనెన్స్, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్.. వంటి సేవలంది స్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది బషీర్.

ఆ పట్టుదల కావాలి! .ఇలా మూడేళ్లలో వెయ్యికి పైగా స్టార్టప్‌లు/కార్పొరేట్ సంస్థలకు తమ వ్యాపారభివృద్ధిలో మార్గనిర్దేశనం చేసిన బషీర్.. 'ఫ్లెక్సీ క్లౌడ్' అనే మరో సంస్థకు సిఎంవోగా కొనసాగుతోంది. ఒకప్పుడు వ్యాపారంలో వరుస వైఫల్యాలు చవి చూసిన ఆమె.. ఇప్పుడు అదే వ్యాపారంలో నలుగురికీ సలహాలిస్తూ.. వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోన్న బషీర్..'40 అండర్ 40 ఇండియన్ అఛీవర్స్ క్లబ్‌లో చోటు దక్కించుకుంది. మరోవైపు ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా! ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా ! టెడెక్స్ వంటి వేదికలపై స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయడంతో పాటు.. వ్యాపార మెలకువలకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ ఎంతోమంది మహిళల్లో ప్రేరణ కలిగిస్తుంటారామె. ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలు తమ ఆశయాల్ని విడిచిపెట్టకూడ దం'టూ స్వీయానుభవంతోనే తనను తాను నిరూ పించుకున్నా రామె. ❑

## చెలి చిట్కా



నల్లగా ఉన్న వెండి వస్తువులని కొద్ది శానిటైజర్ వేసి తుడవండి. కొత్తవాటిలా మెరుస్తాయి.

# మామిడి పిందెల పచ్చడి



**తెలుగువాళ్లు అవకాయ అంటే ప్రాణం పెడతారు. మరి తమిళ ప్రజలు? వాళ్లకి మామిడి పిందెలతో పెట్టే వడు మాంగాయ్ అంటే మహా ఇష్టం.**

కాయలతో కాకుండా లేత పిందెలతో పెట్టే వడుమాంగాయ్‌కి లేదా పిందెల ఊరగాయకి అక్కడ చాలా డిమాండ్ ఉంది. అందుకే వేసవి రాగానే మైలాపూర్, మాదవరం కూరగాయల మార్కెట్లు ఈ మామిడి పిందెలతో నిండిపోతాయి. ఈ పిందెల్లో కూడా రెండు రకాలుంటాయి. 'కాంబు వడు' ఇది మొదటిరకం. కాడలతో జాగ్రత్తగా కోసి దెబ్బ తగలకుండా సేకరించిన కాయలు. రెండో రకం ఏదైనా గాలివాన వస్తే రాలిపోతాయి. వాటిని ఏరుకొచ్చిన కాయలన్నమాట. వడుమాగాయ్ రుచి తెలిసిన వాల్లు మొదటిరకాన్నే తింటారు. చాలా ఇళ్లలో ఈ ఊరగాయ పెట్టడం ఓ పెద్ద యజ్ఞంలా చేస్తారు. ఆడపిల్లకు సారెలో ఇవ్వడం. కొత్త అల్లుడికి వడ్డించడం చేస్తారు కాబట్టి మనం ఆవకాయ పెట్టినంత నిష్టగా పెడతారు. ఈ కాయల్ని మళ్లీ కొయ్యరు. అలానే కాయపళంగా పెట్టేస్తారు. రుచి చాలా బాగుంటుంది. పెట్టుకోవడం కష్టం అనుకొనేవారికి మార్కెట్లో ఈ పచ్చడి రెడీమేడ్‌గా దొరుకు తోంది. పెరగన్నంలోకి చాలా బాగుం టుందట. ❑



# చిన్నారికి వేసవిలో అందమైన టోపీ









ఎండలకు బయట అడుగు పెట్టాలంటే భయమేస్తుంది. కానీ సెలవులు కదా.. ఇంట్లోనే ఉండటం పిల్లలకు నచ్చదు. అలాంటప్పుడు తప్పనిసరిగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే.. తల, కళ్లు, ముఖంలో చాలా భాగాన్ని కప్పి ఉంచే టోపీలను పెడితే సరి. రకరకాల రంగుల్లో.. వివిధ ఆకారాల్లో చూడచక్కగా ఉన్న ఈ నయాతరం టోపీలు.. చిన్నారులకు ఎండ నుంచి రక్షణతోపాటు చక్కటి లుక్‌నూ ఇస్తాయి.













# జుట్టు ఒత్తుగా పెరిగేందుకు..

**పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేక మైన పూతలను ప్రయత్నించండి.**



**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకు పొడి (హెన్నా) లో కొద్దిగా ఆలవ్‌నూనె కలిపి రాత్రంతా నానబె ట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్లు పోసి ఏడెనిమిది గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్లు పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గోరింటాకు కడిగేయాల. దీన్ని క్రమం తప్పకుండా వేసు కోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గు తుంది. ❑

# గౌతమ బుద్ధుడు

**భారతదేశాన అలుముకొన్న** అజ్ఞానాంధకార పొరలను తొలగించుటకు అవతరించిన దివ్య పురుషుడు గౌతమబుద్ధుడు. గొప్ప హేతువాదియైన కపిలుని పేర వెలసిన కపిలవస్తులో క్రీ.పూ 563వ ఏట వైశాఖ పౌర్ణమి రోజున శుద్ధోధన, మహామాయల పుత్రరత్నంగా జన్మించాడు గౌతముడు. ఇరవై తొమ్మిదేండ్ల వయస్సులో పరివ్రాజం స్వీకరించి సత్యాన్ని అన్వేషించాడు. నాలుగు వారాల ధ్యానానంతరం గౌతమునికి జ్ఞానోదయమైంది. ఎన్నో కష్టాల నెదొర్కొని, కుల, మత, ప్రాంత, లింగ భేదాలను ఏ మాత్రం పాటించక అందరికీ ప్రేమనుపంచి, జ్ఞాన బోధ చేసి, 40 సంవత్సరాలు శ్రమించి తన 80వ ఏట కుసీనగర ప్రాంతంలో తనువుచాలించాడు. నాలుగు పరమసత్యాలు, అష్టాంగమార్గం ఆయన బోధనలో అత్యంత ముఖ్యమనవి. వాటిని అవగతం చేసుకొని, ఆచరించిన వారికి నిర్వాణం సిద్ధిస్తుంది. ఖడ్గాన్ని చూపి బెదిరింపక, ప్రలోభాతో లొంగదీసుకోక ప్రపంచ ప్రజలను ఆకర్షించిన వ్యక్తి గౌతమబుద్ధుడు, ఆయన బోధ, ఆయన ప్రేమ. భరద్వాజుడు ఒక పండితుడు. ధనంజాని అతని భార్య. ఆమెకు గౌతముడంటే ఎనలేని గౌరవం భక్తి ఉండేవి. ఒకరోజు భరద్వాజుని ఆహ్వానంపై వారి ఇంటికి ఎందరో బంధు, మిత్రులు వచ్చారు. భోజన సమయంలో ధనంజాని బుద్ధునిగూర్చి పొగడుతూ నాలుగు మాటలు చెప్పింది. అందరికీ కోపంచ్చి భోజనాన్ని ఉమ్మేసి, పీటలపై నుంచి లేచి వెళ్లిపోయారు. భరద్వాజునికి ఆమెపై కోపం వచ్చింది. అంతకు మించిన కోపం బుద్ధునిపై కలిగింది. అతని అంతుతేలుస్తానని సరాసరి ఆయన వద్దకు వెళ్ళి తిట్ల వర్షం, ప్రశ్నల వర్షం కురిపించాడు. గౌతమ బుద్ధుడు ప్రేమ దృక్కులతో, కరుణాపూరిత సమాధానాలతో అతన్ని ఎదుర్కొని అతని హృదయాన్ని గెలుచుకున్నాడు. భరద్వాజుడు, ధనంజాని పరోపకారమే పరమార్థమై వారి శేషజీవితాన్ని జీవించి తరించారు, ప్రేమసుంధాన్ని వ్యాపింపచేశారు. దుర్మార్గులను సహృదయులుగా, రాతిని రత్నంగా మార్చగల్గినది,మూఢులను జ్ఞానులుగా చేయగల్గినది గౌతమబుద్ధునిబోధ, దాన్ని మించిన ప్రేమ. ఆయన ప్రేమామృతాన్ని, జ్ఞానామృతాన్ని సేవించిన మహాకస్యపుడు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, అసంగుడు, వసుబంధుడు, బుద్ధఘోషుడు, ధర్మకీర్తి ఈ జాతికి చేసిన మహోపకారం మరువలేనిది మరువరానిది. శ్రీ రామకృష్ణపరమహంస,న వివికానందస్వామి, గాంధీమహాత్ముడు, జిడ్డు కృష్ణమూర్తి, ఓషో, సద్గురు జగ్గీవాసుదేవ్ లాంటి మహానీయులందరూ గౌతమ బుద్ధుని గొప్ప తనాన్ని గూర్చి చెప్పేవారే. ఆది శంకరును ప్రచ్ఛన్న బౌద్ధుడు అని అన్నారంటే బుద్ధుని ప్రభావం ఆయనపై ఎంత ఉందో ఊహించవచ్చు. గౌతమబుద్ధుడు దశావతారాల్లో ఒకరై ప్రజల స్మృతి పథంలో శాశ్వతంగానిలచిపోయాడు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# వంట గట్టు మెరిసేలా..

ఇంట్లో అన్ని ప్రాంతాల్లాగే వంటగట్టు కూడా అతి ముఖ్యమైన ప్రదేశంమే. అది శుభ్రంగా లేకపోతే పని కూడా చేయాలనిపించదు. దానికి తోడు చీమలు, ఈగలు వచ్చి చేరతాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శుభ్రం చేసుకోవాలి కదా.. దాని కోసం కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

- వంట పూర్తవగానే పొయ్యి గట్టుని శుభ్రం చేస్తే చూడటానికి చక్కగా ఉంటుంది. చిందుర్లు, నూనె మరకలు పడితే వంట అవ్వగానే తుడిచేయాలి. దానికోసం వెనిగర్ కలిపిన నీళ్లతే మంచిది వెంటనే అయితే పనీ తేలిక అవుతుంది. దాంట్లో న్యాప్‌కిన్ ముంచి తుడిస్తే చీమలు దోమలను కూడా దరి చేరనివ్వదు.
- కూరగాయలు తరిగిన తర్వాత వాటి చెత్త అంతా గట్టుపైన పేరుకుంటుంది. ఇప్పుడు కాదు వంట అంతా అయ్యాక పడేద్దామని అలాగే పెట్టఊడదు. వాటి తేమ, మరకలు క్యాబినెట్‌ని పాడుచేస్తాయి. తరిగేటప్పుడే వాటికోసం పక్కన ఓ డబ్బా పెట్టుకొని దాంట్లో వేసి తర్వాత చెత్తడబ్బాలో పడేస్తే పని సులువవుతుంది.

2. బాగా మరకలు పేరుకుపోయిన గట్టు పైన బేకింగ్ సోడా చేసిన నీళ్లతో తుడిస్తే ఫలితం ఉంటుంది. దుర్వాసనా ఉండదు. దీన్ని శుభ్రం



చేసేందుకు బ్లీచింగ్ అమోనియా లాంటివి అస్సలు వాడకూడదు. ఇవి ఉపయోగిస్తే క్యాబినెట్‌కున్న రంగులు, టైల్స్ దెబ్బతింటాయి.

- కిచెన్ గట్టుని తేమగా ఉంచకూడదు. వీలైతే చిమ్నీ లేదా వేడి బయటకు వెళ్లేందుకు తడి ఆరిపోయేందుకు కిటికీకి ఎగ్జాస్ట్‌ఫ్యాన్‌ను బిగిస్తే మంచిది. ❑

# ముందు మనమే మారాలి..

దేశంలో ప్రతి 100 మంది వ్యాపారవేత్తల్లో ఏడుగురే మహిళలు. యూనికార్న్ క్లబ్‌కి చేరిన 136 మందిలో అయిదుగురే ఆడవాళ్లు ఎంత వ్యత్యాసం? ఉద్యోగినులుగా ఎంతోమంది రాణిస్తున్నా.. వ్యాపార



రంగంలోకి రావడానికి భయపడే వారే ఎక్కువ ఓడిపోతే అన్న భయంతోనే సగం ఆలోచన చేయం. మహిళలు.. ఏం చేయగలుగుతారు అన్న సందేహంతో పెట్టుబడిదారులూ ముందురారు. ఏదైనా సాధిద్దామని ఎవరైనా కాస్త ఉత్సాహంగా ఉన్నా అమ్మాయివి. అంత దూకుడొద్దు అంటూ సలహాలు, అలాగని ఆగిపోదామా? ప్రోత్సాహం ఇంటి నుంచి మొదలై తర్వాత టీచర్లు, మెంటార్లు, సమాజం ఇలా కొనసాగాలన్నది నిజమే. అఇతే మన వంతు ప్రయత్నమూ కావాలి. డిజిటల్ కంటెంట్.. ఇప్పుడీ మాట సాధారణమే! దాదాపు దశాబ్దం క్రితం దీన్నే వ్యాపార సూత్రంగా మార్చుకొని రైట్ నాలెడ్జ్ ల్యాబ్స్ ప్రారంభించాం. కొత్త, ఎవరూ ప్రారంభించని దారిలో పయనమంటే ఒడుదొడుకులు సాధారణమే. అయినానిలదొక్కుకున్నానంటే ఆత్మవిశ్వాసమే కారణం. ముందు మనపై మనకి, ఎంచుకున్న మార్గంపై నమ్మకం ఉండాలి. దానికి కష్టపడేతత్వం, అంకితభావం తోడైతే ఎవరైనా సాధించగలరు. ముందు చేయగలనా అంటూ కూర్చోనక మీరు మారండి. నెట్‌వర్క్‌ని పెంచు కోండి. నేరుగానే కలవాలనేముంది? ఆన్‌లైన్ సాయం తీసుకోండి. అవకాశాలు తెలుస్తాయి. వాటిని ఉపయోగించుకోవడమిక మీ వంతు. ❑

# కంటి నిండా నిద్ర పట్టాలంటే..

**నిద్ర లేకపోతే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చిపడతాయి. అందుకే కంటినిండా నిద్రపోవాలని నిపుణులు సూచిస్తుంటారు.**

- ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోవాలి.
- పగటిపూట నిద్రపోకూడదు. ఒకవేళ ఆ అలవాటు ఉంటే మానుకోవడం మంచింది. ఎందుకంటే మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల రాత్రినిద్ర ఆలస్యంగా పడుతుంది. దాంతో రోజువారీ టైమ్ టేబుల్ తప్పినిద్రలేమితో రకరకాల ఇబ్బందులు తలెత్తు తాయి.
- రాత్రి సమయంలో కాఫీ, టీలు మానే యాలి. ఇవి తాగితే తొందరగా నిద్ర పట్టదు. పడుకోబో యేముందు గోరు వెచ్చటి పాలు తాగితే త్వరగా నిద్రవస్తుంది.
- పడుకునేముందు ఇతర పనులు గురించి ఆలోచించకూడదు. దానవ్ల నిద్ర పట్టక ఉదయాన సమయానికి లేవలేరు. పనులు కూడా ఓపిగ్గా, హుషారుగా చేసుకో లేరు.
- పడుకునే ముందు మనసుకు నచ్చిన విషయాలు ఆలోచించుకుంటే పీడకలలు రావు. నిద్రాభంగం కాదు. నిచ్చన పాటలు వినడం, నచ్చిన పుస్తకాలు చదవడం వల్ల రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుంది. ❑




మొగల్తూరు రోడ్ లో గల ప్రభుత్వ మహిళా మార్ట్ను సందర్శించి నాణ్యమైన సరుకులను అమ్మాలని రేట్లు సరసంగా ఉండాలని ముదునూరు ప్రసాదరాజు సూచించారు. నరసాపురం ప్రభాతవార్త

## దండలు బొకేలు కేకులు వద్దు - నేడు ప్రసాద్ రాజు పుట్టినరోజు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పుట్టినరోజు సోమవారం జరుగుతుంది . ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానులు సందడి చేసేందుకు సంకల్పించారు . అయితే ఎలాంటి దండలు కేకులు తీసుకురావద్దని ఆయన ఆఫీసు నుండి ప్రకటన విడుదల చేశారు. అయినా అభిమానులు ఆగుతారా....

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



## తణుకు నియోజకవర్గంలో నందమూరి శతజయంతి వేడుకలు.

తణుకు– అత్తిలి : ప్రభాత వార్త:స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా తణుకు పట్టణంలోని వీరనారాయణ థియేటర్, వేల్పూరు, పైడిపర్రు గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆరిమిల్లి మాట్లాడుతూ సినీరంగం, రాజకీయ రంగం , సామాజిక రంగం ఏ రంగం ఐనా అన్ని రంగాల్లో కూడా తనదైన ముద్ర వేసుకున్న టువంటి వ్యక్తి తారక రామారావు అని అన్నారు. ప్రపంచంలో ఎటువంటి సర్వే చేసినా, దశాబ్దాలు దాటినా పెద్దవారి నుంచి యువకుల వరకు అత్యంత ప్రభావితం చేసినటువంటి వ్యక్తి నందమూరి తారక రామారావు పేరు అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి పేదలకు అందేలా చేసినటువంట వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41 సంవత్సరాలు పూర్తి చేసుకుని. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పోరాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్నటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ ముందుకు తీసుకు వెళ్తూ 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు, తెలుగుదేశం పార్టీ నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, తణుకు రేవతి, దూలం చిట్టి పాప, కుప్పాల ఇందిరాదేవి, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# గాలి దుమారం అంతటా అంధకారం


## ఈదురు గాలులు మబ్బులు - తుఫాను లాంటి బీభత్సం



డెల్టాలో పలుచోట్ల ఆదివారం సాయంత్రం కారు మబ్బులు కమ్మి తీవ్రమైన గాలులతో గంటసేపు జనాన్ని భయభ్రాంతులకు గురిచేసింది. కొన్నిచోట్ల వర్షం కూడా పడింది గాలులు మాత్రం అతి తీవ్రంగా వేయడంతో కరెంటు స్తంభాలు టవర్లు భారీ వృక్షాలు పలుచోట్ల విరిగి నేలను కులాయి దీంతో ప్రజలు కూడా భయభ్రాంతులకు గురయ్యారు. రవాణా స్తంభించిపోయింది. సాయంత్రం సమయంలో రావడంతో విద్యుత్ అంతరాయం కలిగింది . కొన్ని ప్రాంతాలకు రెండు మూడు గంటల్లో కరెంట్ వెంటనే పునరుద్ధరించారు . కానీ కొన్ని చోట్ల మాత్రం పొద్దుపోయిన రాలేదు కొబ్బరి చెట్లు విరిగిపడ్డాయి. రహదారుల్లో వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడగా కొమ్మలు కొన్నిచోట్ల అంతరాయం సృష్టిం చాయి నరసాపురం మెయిన్ రోడ్ లో కోదండ రామాలయం వద్ద మేడ మీద ఉన్న టవర్ కూలి పక్కనే ఉన్న మరో బిల్డింగ్ పైకి చేరింది. దీనివల్ల పెను ప్రమాదం ప్రాణ నష్టం జరగకుండా త్రుటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు రాత్రి 9 సమయంలో టవర్ ను తొలగించారు విద్యుత్ పునరుద్ధరించారు గ్రామీణ ప్రాంతాల్లో అంధకారం ఇంకా నడుస్తోంది అనుకోకుండా వచ్చిన గాలి దుమారం మామిడికి తీవ్ర చేటును కలిగించింది మామిడి పళ్ళు తయారై చెట్టును ఉన్న పక్కవానికి వచ్చిన కాయలు రాలిపోవడంతో రైతులు నష్టపోయారు ఈ ప్రాంతంలో ఇంకా 10 శాతం మేర వరి కోతలు కోయ్యాల్సి ఉండగా మరో 10 శాతం ఒబ్బిడి చేయాల్సి ఉంది. తణుకు పాలకొల్లు మార్టేరు నరసాపురం వీరవాసరం మొగల్తూరు ప్రాంతాల్లో గాలి దుమారం హడావుడి చేసింది. ప్రభాతవార్త బృందం.... నరసాపురం







## వారణాసిలో నాట్యప్రదర్శన ఇచ్చిన చిన్నారి సహస్ర





.అత్తిలి – ప్రభాత వార్త : పిట్ట కొంచమైనా నృత్య ప్రదర్శన ఘనంగా ఇచ్చి ప్రశంసలు అందుకుంది చిన్నారి సహస్ర .కాశీ



విశ్వనాధునికి స్వర నృత్యాభిషేకం కార్యక్రమాన్ని వారణాసి బనారస్ హిందూ విశ్వ విద్యాలయం కళా వేదిక పై నిర్వహించారు . అత్తిలి వేణుగోపాలస్వామి అర్చకులు వాడపల్లి సింగరాచార్యులు మనుమరాలు చిన్నారి సహస్ర నృత్య ప్రదర్శన ఇచ్చి పలువురి ప్రశంసలు పొందింది . ప్రధానార్చకులు చేతులు మీదుగా బహుమతిని అందుకుంది . నాలుగేళ్ళ సహస్రకు నాట్యాచారిణి శారద శిక్షణ ఇచ్చినట్లు బాలిక తల్లి తండ్రులు కమలనాథ్ జయశ్రీ తెలిపారు. . సహస్ర రాజమహేంద్రవరం కళా క్షేత్రంలో నిర్వహించిన ప్రదర్శనలో నంది అవార్డును కూడా పొందినట్లు తాతయ్య సింగరాచార్యులు తెలిపారు .

## పాలకొల్లులో శతపురుషుని జయంతి

పాలకొల్లు ప్రభాతవార్త : నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా పాలకొల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జిల్లా బిసి అధ్యక్షులు కర్నేని గౌరు నాయుడు, మల్లంపల్లి పకీర్ బాబు ధనాని సూర్యప్రకాష్ మరియు సమన్వయ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మహానాడుకు తరలిన తమ్ముళ్ళు

ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగే మహానాడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు కు నరసాపురం నుండి సుమారుగా వేలాది మంది బస్సులు మినీ బస్సులు కార్లు మోటార్ వెహికల్స్ నుండి బయలుదేరారు పొత్తూరి రామరాజు జండా ఊపి బయలుదేరారు ఈ కార్యక్రమంలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## తాగునీటి వనరులను కలుషితం చేస్తే చర్యలు జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఉండి: ప్రభాతవార్త : తాగునీటి వనరులను కలుషితం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి హెచ్చరించారు. పాములపర్రు మంచి నీటి చెరువును అధికారులతో కలసి జిల్లా కలెక్టరు శనివారం పరిశీలించి దిశా నిర్దేశం చేశారు. చెరువుకు నీరు వచ్చే మార్గంలో ఉన్న ఆక్వా చెరువులను తనిఖీ చేసి వ్యర్థాలు కాలువలో విడిచిపెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంచి నీటి చెరువులు శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. రక్షిత మంచినీటిని రెండు పూటల అందించాలన్నారు. మంచినీటి చెరువు అపరిశుభ్రంగా ఉండటంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. చెరువులో నీరు పరిశుభ్రంతో పాటు చెరువు చుట్టూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. పటిక, బ్లీచింగ్ పౌడరు వేసి మంచినీటి చెరువును తక్షణం తేటగా చేసి, ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. రక్షిత మంచినీరు నియోగంపై ప్రజల్లో అవగాహన కలిగెలా గ్రామంలో టా%శీ%.. టా%శీ% .. ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి అధికారులకు తెలిపారు. నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి గృహా ప్రవేశాలకు సిద్ధం చెయ్యాలి ... జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి శనివారం ఉండి మండలం చెరుకువాడ లే అవుట్ రహదారి పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల చివరి నాటికి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యంపిడివో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, మండల అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ల నిర్మా ణాలను వేగవంతం చేసి, లే అవుట్ లలో మౌలిక వసతులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరగాలని బిబిఎల్ నుండి బి ఎల్ కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు , ఆర్ ఎల్ నుండి ఆర్ సిలకు ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకు





రావాలన్నారు. ప్రత్యేక అధికారి, తహశీల్దారు, యం పి డి వో, గృహనిర్మాణ శాఖ అధికారులు గృహనిర్మాణ పనులు ఎక్కడ మందకోడిగా సాగుతున్నాయో వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగు సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే ఉండి ఇండ్ల నిర్మాణాలు పై దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదార్లను కలసి వారి కున్న సమస్యలు తెలుసుకుని వారి మనో భావాలకు అనుగుణంగా త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చెయ్యాలన్నారు. ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టని లబ్ధిదార్లను కలుసుకుని అవగాహన కల్పించి వారిని ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించెలా చూడాలని జిల్లా కలెక్టరు తెలిపారు. స్వంత స్థలం కలిగి ఇళ్ళు మంజూరుకు పెట్టుకున్న 15 మంది లబ్ధిదారులకు త్వరగా మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికార్లను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి యం.రవి కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. వెంకట రమణ, డిప్యూటీ తహశీల్దారు యస్ వి యస్ నాయుడు , యం పి డి వో ఏ.వి అప్పారావు, గృహా నిర్మాణ శాఖ డిఇఇ పి. శివ రామ రాజు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుంది -మంత్రి కారుమూరి

తణుకు, అత్తిలి మే 28,ప్రభాతవార్త: అన్ని రకాలుగా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతు బాధలు, కష్టాలు నాకు తెలుసునని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రబి సీజన్ ధాన్యం కొనుగోళు ప్రారంభం బాగుందని, కొనుగోళ్ల ముమ్మరంగా జరుగుతున్న సమయంలో అనుకోని విధంగా వర్షాలు పడడం జరిగిందన్నారు. అయినా కూడా రైతులు నష్టపోకూడదు, వారికి మేలు జరగాలి, ఏ ఇబ్బంది పడకూడదు అని మన ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేసి కొనుగోళ్లలో ఇబ్బంది లేకుండా చూసారన్నారు. అధికారులు కూడా రైతులుకు అండగా పనిచేసి రైతుకు నష్టం జరగకుండా చూడడం జరిగిందన్నారు. అంతా మిషన్ కటింగ్ వలన ధాన్యం గట్ల మీద ఉండటం ఉండడం, తర్వాత వర్షాలు రావడం దాన్ని కాపాడుకోవడం జరిగిందన్నారు. తడిసి రంగు మారిన ధాన్యం కన్నా ఈ సీజన్లో నూక శాతం సుమారు 80 శాతం నుండి 90% వరకు రావడం జరిగింది అన్నారు. దీనివలన రైతుకు నష్టం జరగకూడదని మన ముఖ్యమంత్రి ఆలోచన చేయడంతో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మిల్లర్ల సహకారం, అధికారులు బాధ్యతతో చాకచక్యంగా ఇప్పటివరకు సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 20 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అనుకున్నామని, వాస్తవంగా 30 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. బయట వాళ్ళు మద్దతు ధర కన్నా ఎక్కువ చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఆంధ్ర బోండాల వెరైటీని కేరళ వాళ్ళు ఎక్కువగా ఇష్టపడడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలు నుండి ఆ వెరైటీని మనం పండించడం ఆపివేసినట్లు తెలిపారు. కేరళ గవర్నమెంట్ మన ప్రభుత్వంతో సంప్రదించిన సమయంలో వేము కర్ణాటక నుండి బోండాలు తీసుకుంటున్నామని అవి ఆంధ్ర బోండా వెరైటీ ఇగా లేవని తెలియజేయడంతో పాటు, ఆంధ్ర బోండా వెరైటీని మేము తీసుకుంటామని వాటిని బాయిల్డ్ చేసి ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి లేఖను కూడా రాయడం జరిగిందన్నారు. మన ప్రభుత్వ సెక్రటరీలు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడిన సందర్భంలో ఈ విషయం తెలియజేయడం జరిగిందన్నారు. గత 15 సంవత్సరాల నుండి బాయిల్డ్ రైస్ తీసుకోవడం జరగడంలేదని, నేను, మన కార్యదర్శి లు వెళ్లి కేంద్రమంత్రి తో మాట్లాడటంతో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ తీసుకోవడానికి అనుమతులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వర్షాలు తర్వాత కోసిన ధాన్యం ముక్క శాతం బాగా వస్తుందని, దీనికోసం తూర్పుగోదావరి జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు ఆ ధాన్యాన్ని పంపించే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవకతవకలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటికే 45 మిల్లులను సీజ్ చేయడం కూడా జరిగిందన్నారు. అన్ని రకాలుగా రైతును ఆదుకునేందుకు కష్టపడుతున్నామని తెలిపారు. రైతు బాధలు, కష్టాలు నాకు తెలుసు అన్నారు. ఆరుగాలం పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వస్తేనే ఆ కుటుంబం ఆనందంగా ఉంటుందన్నారు.



ఆ విషయం తెలుసు కాబట్టి మా అధికారులు, నేను సమిష్టి కృషితో పనిచేస్తున్నామన్నారు. మిల్లర్లు అందరూ చక్కగా సహకరిస్తున్నారు అని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి మేలు జరిగే విధంగా మన ముఖ్యమంత్రి అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు ఈ సీజన్ అతలాకుతలం అయిన అధికారులు చక్కగా సమన్వయంతో పనిచేసి పరిస్థితులను చక్కదిద్దినందుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పది రోజుల్లో ధాన్యం మొత్తాన్ని తీసుకోనున్నట్లు తెలిపారు. పూర్తి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం వెనుకాడేది లేదన్నారు. రైతులు అపోహ పడవద్దని, చెప్పుడు మాటలు నమ్మవద్దని దాన్యం ప్రతి గంజి కొనుగోలు చేస్తామన్నారు. రైతాంగానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రి తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, తాడేపల్లిగూడెం డివిజన్ ఇంచార్జ్ ఆర్డీఓ ఎం సూర్య తేజ పాల్గొన్నారు.

## వాతావరణం మార్పుతో ఉపసమానంపొందుతున్న జనం



ఉండి. మే28. ప్రభాతవార్త : భానుడి ప్రచండ వేడి ప్రతాపం , పెరిగిన ఉష్ణోగ్రతలతోఉక్కిరి బిక్కిరి తో అల్లాడిన జనానికి ఆదివారం వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు కారణంగా జనం ఉపశమానం పొందారు .దట్టమైన మబ్బు ,చల్లని ఈదురు గాలులు, చినుకు వానతో చల్లటి వాతావరణాన్ని ప్రజల ఆస్వాదించారు .ఇప్పటివరకు బానుడు భగబాగలతో అల్లాడిన జనానికి ఒక్కసారిగా ఉపసమానం కలిగింది .వాతావరణం ఇంకా చల్లబడినట్లేనని ప్రజలు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు .

## నిలువెత్తు విగ్రహంఉన్న...జయంతిని చేసే నాధుడే కరువయ్యాడు



ఉండి. మే28. ప్రభాతవార్త : మండల పరిధిలోని పాములపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి, జయంతి నిచేసే నాధుడే కరువయ్యాడు .ఎన్టీఆర్ నిలివెత్తు విగ్రహం ఉన్న తెలుగు తమ్ముళ్లు పట్టించుకున్న పాపాన పోలేదు .జయంతిని పురస్కరించి కొన్ని కనీసం విగ్రహాన్ని నీళ్లతో కడిగి తుడిసి శుభ్రం చేసే తెలుగు తమ్ముడు లేడంటే అతిశక్తి కాదు.మామూలు రోజుల్లో తెలుగుదేశం పార్టీ విరా అభిమానులు మని, కార్యకర్తలమని ,ప్రజాప్రతినిధులు మని గంభీరాలు పలికే తెలుగు తమ్ముళ్లు జయంతిని చేసే విషయంలో ఎందుకు ముందుకు రావటం లేదో అంతు చిక్కని వెయ్యి డాలర్ల శేష ప్రశ్నగా మిగిలిపోతుంది.నిధులు ,పదవులు పంచుకుంటారే తప్ప జయంతి ని నిర్వహించే బాధ్యతను పంచుకోరా అని విగ్రహాన్ని చూసిన ప్రతి ఒక్కరు ముక్కునవేలు వేసుకుంటున్నారు. ఒక్కరు కాకపోతే మరొకరు కనీసం ఒక పూలదండ కూడా విగ్రహానికి వెయ్యలేదంటే ఎన్టీఆర్ పట్ల తెలుగు తమ్ముళ్లు కున్న చిత్తశుద్ధి అర్థమయిపోతుందని పలువురు వాపోతున్నారు .

## ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి



పెనుమంట్ర, మే-28, ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకం ద్వారా ఫోటో సిస్టం మస్టర్ వలన అనేక ఇబ్బందులు కలుగుచున్నాయని, పని ప్రదేశాలలో టెంట్లు , మంచినీళ్లు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు లేకపోవడం చాలా ఇబ్బందులు ఉన్నాయని బ్రాహ్మణ చెరువు ఉపాధి కూలీలు కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు వద్ద వాపోయారు. శుక్రవారం ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షణ పర్యటనలో భాగంగా బ్రాహ్మణ చెరువు లో కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు కె సుబ్బరాజు పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి చేసిన అనేక కుట్రలో భాగంగా కూలీలకు వేతనాలు, సమ్మర్ ,ఆలవెన్సు, మేట్ల పారితోషకం , ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రాజకీయ వేధింపులు మోడీ బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీలను అనేక ఇబ్బందులకు గురిజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఏదైతే చెప్తుందో అదే వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీలు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ రద్దు చేయాలని , రెండు పూటలా పని విధానం ఫోటో ద్వారా మస్టర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు .ప్రతి జాబ్ కార్డు కి 200 రోజులు రూ 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని , పాత పద్ధతిలోనే పనులను కొనసాగించాలని , కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పని ప్రదేశాలలో కూలీలకు అనేక గాయాలు అవుతున్నాయని , గాయాలు బారిన పడిన వారికి గాయాల తీవ్రతను బట్టి వారి మస్టర్ గాయాలు తగ్గేవరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. పని ప్రాంతాలలో మొబైల్ ఫోన్స్ సిగ్నల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . రానిపక్షంలో వారు పని చేయలేదని చెప్పే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి దీనిని పాత పద్ధతిలో పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు .ఇందులో భాగంగానే ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షణ కమిటీ ఏర్పడింది. కమిటీ సభ్యులు బొంతు శ్రీరామచెట్టి , చదలవాడ చిన్నబులు , కొప్పిశెట్టి సత్యనారాయణ , కదలి బేబీ , గుడాల గంగాభవాని , రొక్కాల మంజుల , బివి రమణ , జోగి నళిని , జోగి నాగలక్ష్మి ,కదలి చిన్నారి, కొప్పిశెట్టి వెంకట భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో స్వర్గీయ శత జయంతి వేడుకలు



లింగపాలెం ప్రభాతవార్త మే 28..... స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు ఆదివారం రాజమండ్రి బయలుదేరి వెళ్లిన లింగపాలె మండలం నుండి టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు బోల్లిన పుల్లారావు పాతూరి మురళి పాతూరు శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు అసిలేటిఅజయ్ నాయకులు అభిమానులు కార్యకర్తలు చేరుకుని కేకును కట్ చేశారు

## పుంతలో ముసలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన

.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం మంచిలి గ్రామ శివారు పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అన్న సమారాధన జరిపారు .అత్తిలి , మంచిలి తదితర గ్రామాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# వృద్ధురాలిని తప్పించబోయి - రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

పెనుమంట్ర, మే-28, ప్రభాతవార్త: మండలంలోని నరసాపురం నిడదవోలు ప్రధాన రహదారి నెగ్గిపూడి గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని తప్పించబోయి ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిల్ బుల్లెట్ ను ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే పెనుగొండ మండలం మునుమర్రు గ్రామం నుండి మార్టేరు హెయిర్ కటింగ్ నిమిత్తం మోటార్ సైకిల్ వేగంగా వస్తున్న మైనర్లు అకస్మాత్తుగా రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని తప్పించబోయి



రామరాజులంక నుండి పెనుగొండ వైపు వెళ్తున్న బుల్లెట్ ను, వృద్ధురాలని ఢీకొట్టడంతో మైనర్లకు స్వల్ప గాయాలు

కాగా, బుల్లెట్ పై ఉన్న ఇద్దరికీ, వృద్ధురాలికి బలమైన గాయాలు అయ్యాయి. ప్రమాద విషయం స్థానికుల నుండి సమాచారం అందుకున్న వెంటనే పెనుమంట్ర ఎస్సై సురేంద్రకుమార్ సకాలంలో స్పందించి అత్యవసర వాహనానికి సమాచారం అందించగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు 108 వాహనంలో క్షతగాత్రులను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో స్థానికులతో కలిసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి..



లింగపాలెం (చింతలపూడి )ప్రభాతవార్త మే 28 : చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు వేడుకలు అంగరంగ వైభవంగా గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి అమ్ము జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు మరియు ప్రగడవరం సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహానాడుకు బొమ్మాజీ అనిల్ రూ.10లక్షలు విరాళం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి, మహానాడు వేడుకలు సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు మహానాడులో టీడీపీ యువ నాయకుడు బొమ్మాజీ అనిల్ మహానాడు నిర్వహణకు రూ. 10లక్షలు విరాళంగా అందజేశారు. అనిల్ చింతలపూడి ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆశావహుల్లో ఒకరుగా ఉన్నారు. ఈ సందర్భంగా అనిల్‌ను పలువురు అభినందించారు.

## జగనన్న శాశ్వత భూహక్కు పథకం డ్రోన్ తోప్రారంభం




లింగపాలెం ప్రభాతవార్త మే 27 : జగనన్న శాశ్వత భూ హక్కు పథకం లో భాగంగా సింగగూడెం గ్రామంలో జరిగిన డ్రోన్ ఫ్లై కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ పెద్దలు కోటగిరి వెంకట గోపాల రంగారావు , కోటగిరి వెంకట కుమార్ ధీరజ్ కృష్ణ , కలకొండ పురుషోత్తం గారు, కొప్పుల వెంకటేశ్వరరావు పంచాయితీ సెక్రటరీ పాపయ్య గారు,గ్రామ రెవెన్యూ అధికారి సత్యనారాయణ గారు మరియు సచివాలయం సిబ్బంది

## నేడు జంగారెడ్డిగూడెంలో వైసీపీ బైక్ ర్యాలీ

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 29వ తేదిన ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి మార్కండేయపురంలోని జగనన్న కాలనీలోని ఎల్.3 ఇళ్లస్థలాల వరకు బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం అక్కడ చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా చేతుల మీదుగా కేక్ కటింగ్ జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధ/లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గోల్డెన్ జిమ్ అభిషేక్‌కు ఐదవ స్థానం




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ముంబైలో జరిగిన ఐసీఎన్జేపీటీ శరీరాకృతి జాతీయ పోటీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంకు చెందిన గోల్డెన్ జిమ్ స్టూడెంట్ పాటిబండ్ల అభిషేక్ టాప్ ఐదవలో నిలిచారు. లక్కవరం పీహెచ్‌సీలో అభిషేక్ తల్లి స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నారు. తండ్రి సుదర్శన్ ఆర్టిస్ట్‌గా అందరికీ సుపరిచితులు. విజేత అభిషేక్ పదవ తరగతి వరకు జంగారెడ్డిగూడెంలోనే విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విజయవాడ, మెకానికల్ ఇంజనీరింగ్ జీఎన్‌టీలో చదివారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. గోల్డెన్ జిమ్ విజేత అభిషేక్‌ను, అతని తల్లిదండ్రులను ఆదివారం పలువురు అభినందించారు. అభిషేక్ సౌత్ కొరియాలో జరగబోయే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు.


## శాఖా గ్రంధాలయాలలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలు

లింగపాలెం ప్రభాతవార్త మే 28 : వేసవి శిక్షణ శిబిరాలు 22వ తేదీ నుండి ఈరోజు 28 తేదీ వరకు జరిగిన కార్యక్రమాలు శాఖ గ్రంథాలయం లింగపాలెం లో. శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ , శ్రీ భగత్ సింగ్, శ్రీ అల్లూరి సీతారామరాజు, శ్రీ సుభాష్ చంద్రబోస్, శ్రీ పొట్టి శ్రీరాములు, శ్రీ అబ్దుల్ కలామ్, శ్రీ వీరేశలింగంపంతులు వీరి జీవిత చరిత్రలు పిల్లలతో చదివించి వివరంగా చెప్పడం జరిగినది.వ్యాసరచన పోటీలలో పిల్లలు చాలామంది పాల్గొన్నారు. పిల్లలకు భారత రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్స్ చదివించడం జరిగినది అలాగే బైబిల్ లోని కొన్ని విషయాలు ఖురాన్ లోని కొన్ని విషయాలు భగవద్గీత శ్లోకాలు అన్నీ పిల్లలకు వివరించి చదివించడం విపులంగా చెప్పడం జరిగినది. మొక్కలు నాటడం వల్ల ప్రయోజనాలు పర్యావరణ కాలుష్యం గురించి పిల్లలకు వివరించడం జరిగినది మొక్కలను నాటడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వక్తలు చెప్పినారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులలో భాగముగా పర్యావరణ విద్య అనే అంశముపై వ్యాస రచన పోటీని గ్రంధాలయాధికారి మన చుట్టూ ఉన్న పరిసరాలతో పాటు గాలి, నీరు వాతావరణం మొదలగు వాటిని ఏ విధముగా సంరక్షించుకోవాలో, ప్రకృతి విపత్తులు సంభవించకుండా పర్యావరణ విధ్వసం కాకుండా పరిరక్షణ,లివిధానాలు నియమ నిబంధనలు, ఈ పర్యావరణ విద్య ద్వారా విద్యార్థులకు తెలుసుకొని, పరిరక్షణ లో, భాగం అవుతారని,వృక్షో రక్షిత, రక్షితః అనే స్లోగన్ విద్యార్థులతో చెప్పించి ముగించారు. విభిన్న మతాలు,కులాలు,భాషలు,జీవన విధానాలు ,కట్టు,బొట్టు,ఆహార వ్యావహారాలతో కూడిన బిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శిస్తున్న భారతీయ సంస్కృతి మహొన్నతమైంది. ఉగ్రవాదం అశాంతికి మూలం అని బాల్యం నుండి శాంతి పదంతో ఉంటే భవిష్యత్తు సుభిక్షంగా ఉంటుంది అని కోపం,కక్ష,క్రోధం అనునవి పగలను పెంచుతాయని దానితో మన శాంతి పోయి జీవితాలు అస్త



వ్యస్తం అవుతాయి. విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్ష,నీతి కథలు ,యోగ, డ్రాయింగ్, డాన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగినది. విద్యార్థులతో క్యారమ్స్ చెస్ ఆడించడంజరిగింది. కందుకూరి వీరేశలింగం గారు చెప్పినట్టు "చినిగిన చొక్కా అయిన తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో" మంచి పుస్తకాలను చదవడం మంచి అలవాటుగా చేసుకోవాలని , పంచతంత్ర కథలు ,తెనాలి రామకృష్ణ కథలు మొదలైనవి చదవాలి అని అన్నారు మరియు పిల్లలను ఉద్దేశించి కోడి బికోడి గుడ్లు కథను వారికి చక్కగా వివరించారు . శిబిరము నిర్వహణలో భాగముగా తెలుగు కవులు కలం నుండి జాలువారిన కొన్ని పద్యాలు విద్యార్థులతో కంఠస్థం చేయించి,వారితో చెప్పించడం జరిగింది. ప్రతిరోజు కార్యక్రమం అనంతరం పిల్లలకు లస్సి బట్టర్ మిల్క్ స్నాక్స్ వంటివి ఇవ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎం.తరుణ్ ,శ్రీమతి శిరీష, శ్రీమతి దీపిక,సురేష్,జె నరేష్ ఎం.రమేష్, ఎం.ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు

## చింతలపూడి గ్రామంలో భారీ గాలి వానకు కూలిన స్తంభాలు చెట్లు





లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త మే 28.... చింతలపూడి మండలంలోని చింతలపూడి పలు గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి గాలి రావడంతో కరెంటు స్తంభాలు చెట్లు ఇంటి పైకప్పు సిమెంట్ రేకులు ఎగిరిపోయి కూలిపోవడంతో పెద్ద భారీ గాలి రవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు చుట్టు పక్కల చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయిఎక్కడ ఇండ్ల మీద పడతాయో అనీ ప్రజలు బిక్కు బిక్కున ఇండ్లలోనే ప్రజలుఉండిపోయారు ఒక విధంగా చెప్పాలంటే భారీ నష్టం వాటిని చెప్పుకోవచ్చు

## ట్యాంకర్‌తో మంచినీటి సరఫరా

నిడమర్రు , మే 28, ప్రభాతవార్త : మే 28, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కాగుపాడు, పొట్టుపాడు గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆదివారం వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారి వెన్నంటి ఉండి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ధర్మరాజుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు వంక సాయి, శేఖర్, వీరబాబు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల దాహార్తిని తీరుస్తున్న ధర్మరాజు

నిడమర్రు , మే 28, ప్రభాతవార్త : మే 28, ప్రభాతవార్త : వేసవి ఎండలు ఉధృతంగా ఉండటంతో ప్రయాణీకులు, పాదచారుల దాహార్తిని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు తీరుస్తున్నారు. నియోజకవర్గంలోని ఉంగుటూరు మండలం నారాయణపురం, కైకరం, పూళ్ళ, కురెళ్లగూడెం, భీమడోలు జంక్షన్, పాతూరు, గుండుగొలను గ్రామాల్లో మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ చేశారు. జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నారాయణపురంలో ఎన్టీఆర్ జయంతి

నిడమర్రు , మే 28, ప్రభాతవార్త : మే 28, ప్రభాతవార్త : ఉంగుటూరు మడలం నారాయణపురం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకను ఆదివారం నిర్వహించారు. అనంతరం రాజమహేంద్రవరం మహానాడుకు బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జంగారెడ్డిగూడెంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను ఆదివారం జంగారెడ్డిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా రాజమహేంద్రవరం మహానాడుకు తరలివెళ్లారు. టీడీపీ సీనియర్ నాయకుడు మండవల లక్ష్మణరావు, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నాయకులు కరుటూరి రమాదేవి, అల్లూరి రామకృష్ణ, రాజ్‌పాల్, రామచంద్రరాజు, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.



## తృతిలో తప్పిన పెను ప్రమాదం



పెనుమంట్ర, మే-28, ప్రభాతవార్త: ఆకస్మికంగా ఆదివారం సాయంత్రం వాతావరణ మార్పులతో వీచిన ఈదురుగాలలో తృతిలో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోనికి వెళితే మండలంలోని నెగ్గిపూడి గ్రామ శివారు వనంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున వీచిన ఈదురుగాలులతో కడలి సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద కొబ్బరి చెట్టు విరిగిపడి విద్యుత్ వైర్లను తెంచుకుంటూ రోడ్డు అవతల ఉన్న కుక్కల రాజేంద్ర కుమార్ ఇంటి ఆవరణలో నిలిపిన షిఫ్ట్ కారు పైన పెద్ద శబ్దం చేసుకుంటూ పడడంతో స్థానికులు భయాందోళన గురయ్యారు. ఈ ప్రమాదంలో కారు ధ్వంసం అయింది. ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులతో సమీపంలోని వారు ఇళ్లల్లోకి వెళ్లిపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని సమాచారం.

## పాముకాటుతో మహిళ మృతి




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వివాహిత తల్లాడి దుర్గ (40) ఆదివారం ఉదయం పాముకాటుతో మృతి చెందిన సంఘటన జరిగింది. ఈమె బుట్టాయగూడెం మండలం మర్లగూడెంకు చింత జిగురు కోయడానికి వెళ్ళగా, అక్కడనే చెట్టు కింద ఉన్న పాము ఈమెను కాటు వేసింది. దీంతో ఆమె ప్రాణాలు విడిచింది. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈమెకు భర్త సత్యనారాయణ, ఇద్దరు కుమారులు కలరు. దుర్గ మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. పలువురు ఆమె మృతికి సంతాపం తెలిపారు.

## రుతస్రావ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మహిళలు రుతుస్రావ సమయంలో శుభ్రత పాటించాలని, ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య వివరించారు. పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య పలు విషయాలను వివరించారు. అనంతరం ర్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కౌమార బాలికలకు శానిటరీ నాప్కిన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సీవోలు, టీఎంసీ మోహన్, రాధ, బుంగా సునీత, ఎల్.మణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు మే 28 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తమ్మ అమ్మ ఫోటోవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు నిడదవోలులోని విజయదుర్గ గ్యాస్ ఏజెన్సీస్ వారిచే 150 మీటర్ల పెరుగుతో మజ్జిగ చలివేంద్రం నిర్వహించి భక్తులకు సేవ ఎందుకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు ఐనీడి వెంకటకృష్ణ మారుతి శివ భాస్కర్ రావు ప్రధానార్చకులు ఎస్వీ శర్మ ఆలయ పూజారి అప్పారావు శర్మ తేజలు పాల్గొన్నారు

## నిడదవోలులో ఎన్టీఆర్ కు ఘన నివాళి



నిడదవోలు మే 28 ప్రభాతవార్త : తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలదిసుల వ్యాపింపజేసిన అన్న నందమూరి తారకరామారావు చరస్మరణీయుడని తెలుగుదేశం పార్టీ నిడదవోలు నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిడదవోలు సబ్‌స్టేషన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీఅన్న నందమూరి తారక రామారావు నాయకత్వంలో సంక్షేమ పథకాలకు చిరునామాగా మారిందని ఆయన అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రజల వద్దకే పాలన ఇలాంటి అపురూపమైన పథకాలను అన్న ఎన్టీఆర్ ప్రారంభించి జన రంజకంగా పరిపాలించారని ఆయన అన్నారు. నేడు జగన్ ప్రభుత్వం రోజురోజుకు ధరలు పెంచుతూ ప్రజలపై అధిక బారాలు మోపుతోందని సంక్షేమం పేరుతో అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కార్యకర్తలు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు .పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు అన్న ప్రసాదాలను అందజేశారు. రాజమండ్రిలో జరుగుతున్న మహానాడుకు తరలి వెళుతున్న కార్యకర్తలకు బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత నెలవారీ సమావేశం



నిడమర్రు, మే 28, ప్రభాతవార్త : మండలంలోని పెదనింద్రకొలను గాంధీ భవనం వద్ద ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారీ సమావేశం కాన్వెంట్ శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మానవత సంస్థ జిల్లా అధ్యక్షుడు సాగిరాజు జానకీరామరాజు మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి కావలసిన నూతన కార్యవర్గం, సంస్థ బలోపేతానికి కావలసిన సూచనలు, సభ్యత్వాలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా డైరెక్టరీని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లాలయ్య, చినమిల్లి శ్రీనివాస్, బంగార్రాజు, ఇంటి చంటి, బాబూరావు, ఎంసీహెచ్.అప్పారావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కమ్యాచ్‌లోనూ ఆడని ఆటగాళ్లు

## కోట్లుపెట్టి కొన్నా బెంచ్‌కే పరిమితం




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు బెంచ్‌కేపరిమితం అయ్యారు. ఫ్రాంచైజీలు జూనియర్ ప్లేయర్లను బేస్‌ధరకే కొనుగోలుచేసి బెంచ్‌కేపరిమితంచేయడం సహజం. కానీ కోట్లాది రూపాయలు కొనుగోలుచేసి ఫ్రాంచైజీలు ఈసీజన్‌లో కొందరిని ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్ ఇవ్వలేదు. టీమ్ కాంబినేషన్లతో పాటు నలుగురికంటే ఎక్కువమంది విదేశీ ప్లేయర్లను ఆడించలేక పోవడం లాంటి నిబంధనలవల్ల కొందరు ఆటగాళ్లు ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌లోనూ ఆడలేకపోయారు. తోటి ఆటగాళ్ల మైదానంలో సత్తా చాటుతుంటే వీళ్ల వెనుకనుంచి ఉత్తేజపరచడానికే పరిమితం అయ్యారు. ఒక్క మ్యాచ్ ఆడకపోయినా ఫ్రాంచైజీలు వీరికి వేలం ధరలప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. కానీ వచ్చే సీజన్‌లో వీరిని రిటైన్‌చేసుకోవడం మిగతా ఫ్రాంచైజీలు కొనుగోలుచేయడం కష్టం అవుతుంది. ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఆడని ముఖ్య ఆటగాళ్లలో శివమ్‌మావి ఒకడు. గుజరాత్ టైటాన్స్ ఆరుకోట్లతోకొనుగోలుచేసింది ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడించలేదు. ఆస్ట్రేలియా క్రికెటర్ మాథ్యేవేడ్‌ను కూడా టైటాన్స్ 2.40 కోట్లకు కొనుగోలుచేసింది. గతసీజన్‌లో పది మ్యాచ్‌లు ఆడిన వేడ్ ఈసీజన్‌లో కేవలం బెంచ్‌కేపరిమితంచేసింది. డేవిడ్ మిల్లర్‌కే పాండ్యా ఛాన్స్ఇచ్చాడు. ఇక గుజరాత్‌ఖ జట్టు సాయికిషోర్‌ను మూడుకోట్లకు కొనుగోలుచేసినా ఒక్కమ్యాచ్‌లోనూ ఆడించలేదు. గత ఏడాది ఐదు మ్యాచ్‌లు ఆడి ఆరువికెట్లు తీసాడు. తుదిజట్టులో సాయికిశోర్‌కు చోటు ఇవ్వలేదు. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఆడిస్తారని భావించినా పాండ్యా ఛాన్స్ ఇవ్వలేదు. డెవాల్డ్‌బ్రెవిస్‌ను ముంబయి ఇండియన్స్ గత ఏడాది మూడు కోట్లకు కొనుగోలుచేసింది. గత ఏడాది ఏడుమ్యాచ్‌లు ఆడినబ్రెవిస్ 161 పరుగులుమాత్రమేచేసాడు. ముంబయి ఇండియన్స్ ఈసారి ఆతడిని రిటైన్‌చేసుకుంది. కానీ తిలక్‌వర్మ వధేరా రాణించడం కామెరాన్‌గ్రీన్ టిమ్‌డేవిడ్‌రూపంలో హిట్టర్లు జట్టులో ఉండటంతో బ్రెవిస్‌కు ముంబయి ఒక్కమ్యాచ్ ఛాన్స్‌కూడా ఇవ్వలేదు. అలాగే 1.2 కోట్లకు వేలంలో కెఎస్‌భరత్‌ను కొనుగోలుచేసిన గుజరాత్ ఫ్రాంచైజీ భరత్‌ను ఆడించలేదు. గతసీజన్‌లో ఆర్సీబీ తరపున 8 మ్యాచ్‌లు ఆడినభరత్ తర్వాత ఢిల్లీకేపిటల్స్‌లో ఆడాడు. కానీ ఆసీజన్‌లో రెండుమ్యాచ్‌లుమాత్రమే ఆడాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం జట్టులో భరత్ వికెట్‌కీపర్‌గా ఉన్నాడు. అలాగే న్యూజిలాండ్ పవర్ హిట్టర్ ఫిన్ అలెన్ ఐపిఎల్ 2021నుంచి ఆర్సీబీలోనే ఉన్నాడు. కానీ ఆతడికి ఒక్కమ్యాచ్‌లో కూడా ఛాన్స్‌రాలేదు. జట్టులో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌రూపంలో ఇద్దరు విదేశీ బ్యాటర్లు ఉండటంతో అలెన్‌కు తుదిజట్టులో చోటుదక్కలేదు. మిగిలిన రెండుస్థానాల్లో బౌలర్లకే ఆర్సీబీ మొగ్గ చూపించింది. దీనితో న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేకపోయాడు.



# గైక్వాడ్‌స్థానంలో యశస్విజైస్వాల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ ముగిసిన కొద్దిరోజులకే డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతోంది. వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌చేరిన భారత్ ఈసారి ఎలాగైనా గెలిచే పట్టుదలతో ఉంది. ఇప్పటికే కోహ్లీసహా ఐపిఎల్ ప్లేఆఫ్స్ చేరని జట్లకు చెందిన ఆటగాళ్లకు లండన్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించారు. ఐపిఎల్‌ముగిసాక మిగిలినవారు కూడా లండన్ బయలుదేరి వెళుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కోసం చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను స్టాండ్‌బై ఓపెనర్‌గాప్రకటించిన సెలక్టర్లు ఇపుడు ఆతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు. 26 ఏళ్ల గైక్వాడ్ వచ్చేనెల మూడునాలుగు తేదీల్లో వివాహంచేసుకుంటున్నాడు. అందుకే ఫైనల్‌కు ఐదో తేదీలోగా హాజరుకాలేడు. జూన్ ఏడోతేదీనే ఆసీస్‌తో ఫైనల్‌మ్యాచ్‌మొదలవుతుంది. ఆతడిస్థానంలో రాయల్స్ బ్యాటర్ జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికచేసారు. పెళ్లికారణంగా రాలేకపోవచ్చన అంశాన్ని బిసిసిఐకి గైక్వాడ్ తెలిపాడు. దీనితో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ ప్రత్యామ్నాయం కోరాడు. జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఐపిఎల్ 2023లో జైస్వాల్ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఐదు అర్ధసెంచరీలు, ఒక సెంచరీ చేసాడు. రంజీట్రోఫీలో ఐదు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 45 సగటుతో 404 పరుగులుచేసాడు. వీటిలో ఒక అర్ధసెంచరీకూడా ఉంది. జైస్వాల్‌కు ఇప్పటికే యుకే వీసా ఉంది. లండన్‌కు ముందే రెడ్‌బాల్‌తో ప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం ముంబైలోని జింఖానామైదానంలో రాయల్స్ డైరెక్టర్ జుబిన్ బరూచాతో కలిసి జైస్వాల్ రెండ్‌బాల్‌తోప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం రాత్రికే లండన్ వెళతాడని సమాచారం.

# మలేసియా మాస్టర్స్ టోర్నీ విజేత ప్రణయ్!

**కౌలాలంపూర్:** మలేసియా మాస్టర్స్ 2023 టోర్నీలో భారతస్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ విజేతగా నిలిచాడు. ఆదివారం జరిగినపురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ప్రణయ్ 21:19, 13:21, 21:18తేడాతో చైనా షట్లర్ వెంగ్‌హాంగ్ యాంగ్‌ను ఓడించాడు. గంటా 31 నిమిషాలపాటు హోరాహోరీగాసాగిన ఈమ్యా చ్‌లో విజయం కోసం ప్రణయ్ తీవ్రంగా శ్రమించాడు. డ్రాప్‌షాట్లు, సుదీర్ఘర్యాలీలు, స్మాష్‌లతో తొలిగేమ్‌నుంచే ప్రతి పాయింట్‌కోసం ఇద్దరూ షట్లర్లు పోటాపోటీగా ఆడారు. ప్రణయ్ అసాధారణ ఆటతో ఆధిపత్యంచెలాయించి తొలతి గేమ్‌లో గెలుపొందాడు. రెండోగేమ్‌లో చైనా షట్లర్ ధీటుగా బదులివ్వడమేకాకుండాప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యంచెలాయించాడు. భారత్ షట్లర్ తప్పిదాలను యాంగ్ తనకు అనుకూలంగా మలుచుకుని గేమ్‌సొంతంచేసుకున్నాడు. ఇపుడు డిసైడర్ మ్యాచ్‌పై ఆధారపడింది. ప్రణయ్ తప్పులు సరిచేసుకుంటూ చెలరేగిపోయాడు. ప్రత్యర్థిజోరు చూపించినా చాకచక్యంగా ఆడిగేమ్ సొంతంచేసుకున్నాడు.



# చెన్నైటీమ్‌ను కలిసిన సురేష్‌రైనా

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ఫైనల్‌మ్యాచ్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌మధ్య జరుగుతోంది. మరికొద్దిసేపట్లోనే ఈమ్యాచ్‌ముగిసి సీజన్‌కు ముగింపు పలకనున్నారు. ఈఫైనల్‌మ్యాచ్‌కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సురేష్‌రైనా చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాళ్లను కలిసికాసేపు మాట్లాడాడు. ఐపిఎల్ తొలిసీజన్‌నుంచి రిటైర్మెంట్ వరకూ చెన్నై టీమ్‌కే రైనా ఆడినసంగతి తెలిసిందే. మధ్యలో రెండేళ్లపాటు చెన్నై టీమ్‌పై నిషేధం పడటంతో గుజరాత్ లయన్స్‌జట్టుకి రైనా ఆడాడు. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం మైదానంలో చెన్నైటీమ్‌లోని పాతమిత్రలతో కాసేపు ముచ్చటించినరైనా ఫైనలిస్టు గుజరాత్‌టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రాతోనూ జోక్‌లు వేస్తూ కనిపించాడు. ఈ మేరకు చెన్నై సూపర్‌కింగ్స్ ఓ విడియోను సోషల్‌మీడియాలోషేర్‌చేసింది. సురేష్‌రైనా రాకని నమ్మలేనట్లు కళ్లుతుడుచుకని మరీచూస్తూ దీపక్‌చాహర్ ఆటపట్టించాడు. కానీ ఆటైమ్‌లో ధోనీ ప్రాక్టీస్‌సెషన్‌లో లేడు. దాంతో ఇద్దరూ కలవలేకపోయారు.

# ఐపిఎల్‌కు అంబటిరాయుడు గుడ్‌బై



**చెన్నై:** చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాడు అంబటిరాయుడు ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగే ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని వివరించాడు. ఈమేరకు ట్వీట్‌చేసాడు. 2010లో ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన రాయుడు ముంబయి ఇండియన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 203 మ్యాచ్‌లు ఆడి 28.29 సగటుతో 4329 పరుగులుచేసాడు. ఆతడి ఖాతాలో ఒక సెంచరీకూడా ఉంది. 2010:2017వరకూ ముంబయి ఇండియనన్స్‌కుప్రాతినిధ్యం వహించిన రాయుడు నిలకడగా ఆడుతూ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో ముంబయిని ఇంటిచేత్తో గెలిపించాడు. ఇప్పటివరకూ ఐదు టైటిల్స్ గెలిచిన అంబటిరాయుడు గుజరాత్‌పై చెన్నై గెలిస్తే ఆరోటైటిల్ గెలిచిన జట్టులో కూడా గెలిచిన ఆటగాడిగా నిలుస్తాడు. ముంబయి ఇండియన్స్ తరపున 2013, 2015, 2017, చెన్నై సూపర్‌కింగ్స్ తరపున 2018, 2021లో టైటిల్‌ను అందుకున్నాడు. 2018లతో సిఎస్కె ఛాంపియన్‌గా రావడంలో రాయుడితే కీలకపాత్ర. ఆసీజన్లఓ 16 మ్యాచ్లఉ ఆడి 43 సగటుతో 602 పరుగులుచేసాడు. అదేసీజన్‌లో ఐపిఎల్‌లో శతకం కూడా నమోదుచేసాడు.

# పృథ్వీషా ఒక సూపర్‌స్టార్ అనుకుంటాడు!

## గిల్ చిన్ననాటికోచ్ కార్సాన్ గర్వి



**ముంబయి:** ఫామ్‌కోల్పోయి తిరిగి ఫామ్‌కోసం తాపత్రయ పడుతున్న పృథ్వీషాపై శుభ్‌మన్‌గిల్ చిననాటికోచ్ కార్సాన్‌గర్వి సంచలన వ్యాఖ్యలుచేసాడు. పృథ్వీషా వైఖరి సక్రమంగా ఉండదని, తానొక సూపర్‌స్టార్ అని ఊహించుకుంటూ ఉంటాడని అన్నాడు. ఎవరూ తనను టచ్‌చేయలేరని భావించేవాడని ఆయన అన్నాడు. ఐసిసి అండర్19 జట్టులో ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన జట్టులో శుభ్‌మన్‌గిల్‌తోపాటు పృథ్వీషా ఇద్దరూ ఆడాడు. ఇద్దరు ఆటగాళ్లు ఒకరు ఢిల్లీకేపిటల్స్ మరొకరు గుజరాత్ టైటాన్స్‌లోను ఉన్నారు. ఓపెనర్‌గా గిల్‌మూడు పార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. పృథ్వీషా మాత్రం జట్టులోస్థానంకోసం తీవ్రప్రయత్నాలుచేస్తున్నాడు. ఈక్రమంలో గిల్‌చిన్ననాటికోచ్ షాపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 2018 అండర్19 ప్రపంచకప్‌ను గెలిచిన జట్టులో ఇద్దరూ ఉన్నారు. ఇపుడు పృథ్వీషాపరిస్థితి ఏమిటి? శుభ్‌మన్‌గిల్ ఎక్కడ ఉన్నాడు. ఇద్దరు వేర్వేరు కేటగిరీ ప్లేయర్లుగా మారిపోయారు. పృథ్వీషా ఎప్పుడూ స్టార్‌గా ఫీలవుతూ ఉంటాడు. ఎవరూ తనని అందుకోలేరని భావిస్తాడు. అయితే ఆతడు అర్థంచేసుకోవాల్సిన కీలక విషయం ఒకటుంది. అంతర్జాతీయ క్రికెట్‌లోకానీ రంజీట్రోఫీలోనైనా సరే బ్యాటర్ ఔట్‌కావడానికి ఒకే ఒక్కబంతి చాలు. దూకుడుగా ఆడితే సరిపోదు. క్రమశిక్షణ చాలాముఖ్యం. బ్యాటింగ్‌పై నిరంతరసాధనచేస్తూ ఉండాలి. క్రీజులో పాతుకుపోతే పరుగులు ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. పృథ్వీషా కష్టపడితే మళ్లీఫామ్ అందుకోవచ్చు గిల్, పృథ్వీషా ఒకే వయసు కలిగినవాళ్లు. గిల్‌కష్టపడ్డాడు. ఇపుడు ఫలితం ఆస్వాదిస్తున్నాడు. షా మాత్రం చేయలేకపోయాడు. ఇప్పటికీ జట్టులోస్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితిలో ఉన్నాడని గర్వి అన్నాడు.

# ఎస్‌బిఐ కార్డ్స్‌కు రూ.2లక్షల పెనాల్టీ

**ముంబై, మే 28:** ఎస్‌బిఐకి షాకిచ్చిన వినియోగదారుల ఫోరమ్. తప్పుడు క్రెడిట్‌కార్డు బిల్లు పంపినందుకు కస్టమర్‌కు రూ.2 లక్షల పెనాల్టీ చెల్లించాలని ఆదేశం మీరు క్రెడిట్‌కార్డును ఉపయోగిస్తే, మీరు కొన్ని ముఖ్యమైన విషయాలను




జాగ్రత్తగా చూసుకోవాలి. లేదంటే ఇబ్బందుల్లో పడవచ్చు. మీ అవగాహనలో కొంత భాగం మిమ్మల్ని ఈ ఇబ్బందుల నుంచి బయట పడేయగలదు. ఎందుకంటే క్రెడిట్ కార్డు చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత బిల్లును కస్టమర్‌కు పంపినందుకు ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్ రూ.2 లక్షల జరిమానా విధించినటువంటి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్, విచారణ తర్వాత సేవలో లోపం కారణంగా కస్టమర్‌కు రూ.2 లక్షలు చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వ్యతిరేకంగా కస్టమర్ తన క్రెడిట్ కార్డు గడువు ముగిసిందని, నా వద్ద ఎలాంటి బిల్లు బకాయి లేదని వినియోగదారు ఫోరమ్‌కు ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ కంపెనీ నాకు బిల్లును పంపింది. బిల్లు డిపాజిట్ చేయాలని పదే పదే వేధించారు. ఆ తర్వాత బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అయితే ఉద్దేశపూర్వక ఎగవేతదారుల కోసం సిబిల్ సిస్టమ్‌లోని కస్టమర్‌ను కంపెనీ బ్లాక్‌లిస్ట్ చేసిందని ఫోరమ్ తన దర్యాప్తులో గుర్తించింది. దీని కారణంగా క్రెడిట్ కార్డు కోసం అతని దరఖాస్తు తిరస్కరించబడింది. అక్కడ అతను దాదాపు రెండు దశాబ్దాలుగా ఉన్నారు. రెగ్యులర్ ఖాతా నిర్వహించాడు. ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదు దారుకు సేవలను అందించడంలో విఫలమైందని, క్రెడిట్ రేటింగ్ పరంగా ఫిర్యాదు దారుకు జరిగిన నష్టాన్ని ఇంకా ద్రవ్యపరంగా కొలవలేదని కమిషన్ అభిప్రాయపడింది. కంపెనీకి వ్యతిరేకంగా శిక్షార్హమైన నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించాలని, అందువల్ల రెండు నెలల్లోగా కంపెనీకి 2 లక్షల రూపాయల మొత్తాన్ని పరిహారంగా చెల్లించడం ద్వారా ఫిర్యాదుదారుడికి పరిహారం ఇవ్వాలని, లేని పక్షంలో 3 లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని పేర్కొంది. ఏప్రిల్ 2016లో గడువు ముగిసేలోపు తన కార్డును రద్దుచేయమని, పునరుద్ధరించవద్దని కంపెనీని అభ్యర్థించామని, పరిహారం కోరుతూ ఒక కస్టమర్ చేసిన ఫిర్యాదుపై ఫోరమ్ మే 20న ఆర్డర్ ఇచ్చింది.

# గడువు ముగుస్తున్న పాన్-ఆధార్ లింక్!

**న్యూఢిల్లీ, మే 28:** కొన్ని ఆర్థిక సాధనాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించి ఇచ్చిన గడువు జూన్ 30తో ముగిసిపోనుంది. ఇందులో పాన్ ఆధార్ లింక్ కూడా ఒకటి. ఇలాంటి ముఖ్యమైన వాటిని వెంటనే పూర్తి చేసుకోవడం వల్ల తర్వాత కంగారు పడాల్సిన అవసరం ఏర్పడదు. పాన్‌ను ఆధార్‌తో అనుసంధానించుకోవడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. పాన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆదాయ పన్ను శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి ఆధార్ నంబర్‌తో అనుసంధానించుకోవాలి. ఇప్పటికే పలు విడతలుగా ఈ గడువును పొడిగిస్తూ వచ్చారు. మరో విడత గడువు ఇస్తారన్నది ఇప్పుడే చెప్పలేం. గడువు కోసం చూడకుండా లింక్ చేసుకోవడమే బెటర్. ఒకవేళ లింక్ చేసుకోకపోతే, గడువు పొడిగించకపోతే, జూన్30 తర్వాత పాన్ పనిచేయదు. పాన్ పని చేయకపోతే పెట్టుబడి సాధనాలతో లింక్ తెగిపోతుందని అనుకోవాలి. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ల పరంగా కూడా సమస్య ఎదురుకావచ్చు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థలో సభ్యులైన వారు తమకు అధిక పింఛను కోరుకుంటే జూన్ 26వరకు ఆప్షన్



నమోదు చేసుకోవచ్చు. మే 3 వరకు ఉన్న గడువును పొడిగించారు. ఆధార్‌కార్డు దారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకునే అవకాశాన్నియుఐడిఎఐ ఆఫర్ చేస్తోంది. మార్చి 15 నుంచి జూన్ 14 వరకు ఈ అవకాశం కల్పించింది. ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలంటే ఉచితంగా చేసుకోవచ్చు. మైఆధార్ పోర్టల్ నుంచి ఉచితంగా చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఆధార్ కేంద్రానికి వెళ్లి చేసుకుంటే రూ.50 ఫీజు చెల్లించాల్సిందే. గుర్తింపు ధృవీకరణ, చిరునామా ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారాతమ డెమోగ్రాఫిక్ సమాచారాన్ని తిరిగి చెల్లుబాటు అయ్యేలా చేసుకోవచ్చని యుఐడిఎఐ సూచించింది. లాకర్ ఒప్పందాల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. కనుక లాకర్ కలిగిన ఖాతాదారులతో తిరిగి తాజా ఒప్పందాలు చేసుకోవాలని బ్యాంకులకు ఆదేశాలు వెళ్లాయి. 2023 డిసెంబరు 31నాటికి దశలవారీగా దీన్ని పూర్తి చేయాలని కోరింది. ముఖ్యంగా 50శాతం లాకర్ల ఒప్పందాలను జూన్ 30 నాటికి తాజాగా కుదుర్చుకోవాలని ఆదేశించింది. కనుక లాకర్ ఉన్న వారు కొత్త ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లకు భారీ రిటర్నులు

**ముంబై, మే 28:** పెన్నీ స్టాక్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే కొన్ని సార్లు ఇవి లక్షలను లక్షలు, కోట్లుగా మార్చి ఇన్వెస్టర్ల తలరాతను మార్చేస్తుంటాయి. అదేవిధంగా ప్రజ్ ఇండస్ట్రీస్ షేరు కూడా ఒకప్పుడు కేవలం 20 పైసల ధర కలిగిన ఈ కంపెనీ స్టాక్ ప్రస్తుతం తన ఇన్వెస్టర్ల తలరాతలు మార్చి మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. దాదాపు 22యేళ్ల కిందట ఈ కంపెనీ స్టాక్ ధర 20 పైసలు మాత్రమే ఉన్నప్పటికీ ప్రస్తుతం దాని ధర రూ.386కి చేరుకుంది. జులై 14, 1995లో ఈ స్టాక్ ధర రూ.10.10 వద్ద ఉండగా, ఆ తర్వాత 2001 సెప్టెంబరు 17 నాటికి 20 పైసలకు తగ్గింది. తాజాగా మార్చి త్రైమాసికంలో బలమైన రాబడులను అందించడంతో స్టాక్ ధర 4.90 శాతానికిపైగా పెరిగింది. దీంతో స్టాక్ శుక్రవారం మార్కెట్లో తన ప్రయాణాన్ని రూ.374.40 వద్ద కొనసాగించింది. అక్టోబరు 11, 2022న స్టాక్ తన యేడాది గరిష్ట ధర రూ.461.60కి చేరింది. నాలుగోత్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.88.12 కోట్లుగా ఉంది. అలాగే కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.1003.98 కోట్లుగా నమోదైంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2023 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.4.50 తుది డివిడెండ్ ప్రకటించింది. తాము స్థిరంగా ముందుకు సాగుతున్నామని, వాటాదారుల అంచనాలను అందుకోగలమని విశ్వసిస్తున్నట్లు ప్రజ్ ఇండస్ట్రీస్ సిఇఒ అండ్ ఎండి శిశిర్ జోషిపురా అన్నారు. వివిధ రకాల జీవ ఇంధనాల ఉత్పత్తి కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో కంపెనీ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నారు.




# కొత్త బిజినెస్‌లోకి రిలయన్స్

**న్యూఢిల్లీ, మే 28:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ గత కొన్ని త్రైమాసికాలుగా విస్తరణపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా అనేక కంపెనీల్లో వాటాల కొనుగోళ్లు, కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, సొంత బ్రాండ్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌కు చెందిన ఎఫ్‌ఎంసిజి విభాగం, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ దేశంలోకి ప్రసిద్ధ కార్న్ చిప్స్ స్నాక్స్ అలన్స్ బగ్ల్స్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ స్నాక్స్ ఇప్పటికే యుకే, మిడిల్ ఈస్ట్ దేశాల్లో మంచి ఆదరణ కలిగి ఉంది. తాజా నిర్ణయంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ విదేశీ స్నాక్స్ విభాగంలోకి ప్రవేశిస్తోంది. అలన్స్ బగ్ల్స్ బ్రాండ్ మార్కెట్లో 50యేళ్లకుపైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. జనరల్ మిల్స్ యాజమాన్యంలో పోర్ట్‌ఫోలియోలో ఈ కంపెనీతో పాటు పిల్స్‌బరీ, బెట్టీ క్రోకర్, నేచర్ వ్యాలీ, హాగెన్-డాజ్, చీరియోస్, ఓల్డ్ పాల్ పాసో, అన్నీస్, వాంచై ఫెర్రీ వంటి మరిన్ని ప్రముఖ బ్రాండ్లు ఉన్నాయి. ఆకాంక్షగల భారతీయులు ప్రీమియం ఆఫర్లను రుచి చూడాలని, ఆస్వాదించాలని కోరుకుంటున్నట్లు రిలయన్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. తమ ఎఫ్‌ఎమ్‌సిజి పాదముద్రను విస్తరించాలని అంబానీ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. భారత వినియోగదారుల కోసం ఈ చిప్స్ కేవలం రూ.10 ప్యాకేజీ నుంచి అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఒరిజినల్, టొమాటో అండ్ చీజ్ వంటి ఫ్లేవర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపింది. జనరల్ మిల్స్ భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్లలో ఒకటైన బగ్ల్స్‌ను కలిగి ఉన్నందుకు థ్రిల్‌గా ఉందని ఫైనాన్స్ డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ చిప్‌ల విడుదల ముందుగా కేరళ నుంచి మొదలై క్రమంగా దేశమంతటా విస్తరించనుంది.





# ఇకపై అన్ని అవసరాలకూ ఒకే బీమా!

**ముంబై, మే 28:** దేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారం ఇప్పుడిప్పుడే వేగంగా ముందుకెళుతోంది. అయితే ఒక్కో అవసరానికి ప్రత్యేకంగా పాలసీలను తీసుకోవాల్సి ఉంది. కానీ త్వరలో వీటికి చెక్‌పడే అవకాశం కనిపిస్తోంది. ఆల్ ఇన్ వన్ పాలసీని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఇన్సూరెన్స్ వ్యాప్తి చాలా పేలవంగా ఉంది. అయితే దీన్ని విస్తృతం చేసేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలపర్‌మెంట్ ఆథారిటీ పౌరులకు బహుళ ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి కొత్త సరసమైన ఉత్పత్తిని రూపొందిస్తోంది. ఈ ప్రణాళికలు ఫలవంతమైన దేశవ్యాప్తంగా ఉన్న కుటుంబాలు హెల్త్, లైఫ్, ప్రాపర్టీ, యాక్సిడెంట్స్ కవరేజ్ వంటి అవసరాలను కవర్ చేసే సరసమైన ఒకే పాలసీని పొందుతారు. పైగా పాలసీ క్లెయిమ్‌లను గంటల వ్యవధిలోనే పరిష్కరించవచ్చు. గ్రామ స్థాయికి బీమాను అందుబాటులోకి తీసుకెళ్లాలని దృష్టిపెట్టింది. ఈ రంగం ద్వారా రానున్న కాలంలో ఉద్యోగాల సంఖ్య 1.2 కోట్లకు చేరవచ్చుని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం కొత్త బీమా సుగమ్ ప్లాట్‌ఫారమ్ బీమా సంస్థలు, పంపిణీదారులను ఒక ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేస్తుంది. ఇది కస్టమర్‌ల కోసం ఒక స్టాప్ షాప్‌గా చేస్తుంది. రెగ్యులేటర్ ఏకకాలంలో సాధ్యమయ్యే లించ్‌పిన్ ఉత్పత్తి బీమా విస్టార్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది ప్రాణం, ఆరోగ్యం, ఆస్తి, ప్రాణనష్టం లేదా ప్రమాదాల కోసం ఒక బండిల్ రిస్క్ కవర్ అందిస్తోంది. నష్టాన్ని అంచనా వేయడానికి సర్వేయర్ అవసరం లేని పారామెట్రిక్ ట్రిగ్గర్‌లు ఉండేలా మేము దీన్ని ఒక పద్ధతిలో రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2047 నాటికి అందరికీ బీమా సదుపాయం కల్పించే లక్ష్యాన్ని చేరుకోవడానికి, రాష్ట్రస్థాయి బీమా కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకోవాలని ఐఆర్‌డిఎ చూస్తోంది.

# బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్ల పెంపు

**న్యూఢిల్లీ, మే 28:** ప్రభుత్వరంగ బ్యాంకు ఆఫ్ ఇండియా యేడాది కాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేట్లను పెంచింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లు చేసే రిటైల్ ఇన్వెస్టర్లకు యేడాది కాల డిపాజిట్‌పై 7శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇది ఇంతకుముందు 6శాతం ఉండేది. అంటే 100 బేసిస్ పాయింట్లను బ్యాంకు ఆఫ్ ఇండియా పెంచింది. అదే 60 యేళ్లు నిండిన వృద్ధులకు యేడాది కల ఎఫ్‌డిపై 7.50శాతం, 80యేళ్లు నిండిన వారికి 7.65శాతం ఇస్తున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజా రేట్ల సవరణ తర్వాత ఏడు రోజుల నుంచి పదేళ్ల కాలం వరకు డిపాజిట్లపై రేట్లు 3-7శాతం మధ్య ఉన్నాయి. కొత్త వడ్డీరేట్లు దేశీయ, ఎన్ఆర్ఒ, ఎన్ఆర్ఇ డిపాజిట్లకు వర్తిస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.